
నల్లగొండ
# వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
బుధవారం 12, నవంబర్ 2025 | 16 పేజీలు







# పంజా విసురుతున్న.. చలి

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) :** ఈ సంవత్సరం రాష్ట్రంలో అధిక వర్షపాతం నమోదయింది. అక్టోబర్ మాసంలో భారీ వర్షాలు కురిసాయి. నవంబర్ మొదటి వారంలో కూడా వర్షాలు కురవడంతో అధిక వర్షపాతం నమోదు అయ్యింది. దీంతో చలి తీవ్రత గత నాలుగు రోజులుగా పెరగడంతో జనం బెంబేలెత్తుతున్నారు. చలి పంజా విసురుతుంది. పగలు, రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు తగ్గాయి. పగటిపూట రెండు డిగ్రీల సెల్సియస్, రాత్రి వేళల్లో మూడు డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు పడిపోయాయి. ఉష్ణోగ్రతలు పడిపోవడంతో చలి తీవ్రత అధికమైంది.

౮ లో..

ఉదయం, రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనాలు సైతం చలికి నడపలేని పరిస్థితి నెలకొంది. షట్టర్లు, మంకీ క్యాప్ లు వేసుకొని వాహనాలను నడపాల్సి వస్తుంది. అయినప్పటికీ చలి తీవ్రతను తట్టుకోలేకపోతున్నారు. చెరువులు, బావులు, కుంటలు నీటితో నిండి జలకలను సంతరించుకున్నాయి. భూగర్భ నీటిమట్టం కూడా పెరిగింది. దీంతో చలి

**తగ్గిన పగలు, రాత్రి ఉష్ణోగ్రతలు**
**తగ్గిన విద్యుత్ వినియోగం**
**మూలనపడ్డ కూలర్లు, ఏసీలు**
**షట్టర్లు, మంకీ క్యాపులకు పెరిగిన గిరాకీ**
**అధిక వర్షాలతో పెరిగిన చలి**



# ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

**కలెక్టర్ హనుమంతరావు**

**బీబీనగర్, నవంబర్ 11 ప్రభాతవార్త:** తేమ శాతం చూసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ మరింత వేగంగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం రుద్రవెల్లి ఐ.కే.పి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ.. కేంద్రానికి ఇప్పటివరకు ఎంత ధాన్యం వచ్చిందని అడిగి, ఇంకా రావాల్సింది ఎంత ఉందన్నారు. ఈరోజు ఎంత ధాన్యం కొనుగోలు చేశారని అడిగి

2 లో..

# ఏది సాయం..!

**పరిహారమా? లేక పరిహాసమా?**
**నేతల పర్యటనల, ఓదార్పుల కే పరిమితం**
**పంట నష్టం ప్రకటనకే పరిమితం**
**సాయం కోసం ఏడాదిగా**
**ఎదురుచూస్తున్న కర్షకులు**
**ప్రతిపాదలకే పరిమితమైన నివేదికలు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :** నెలలు గడుస్తున్నాయి... కాలం మారుతోంది... కానీ రైతుల దుస్థితి మాత్రం మారట్లేదు. తీవ్ర వర్షాలు, గాలివానలతో పంటలు నాశనం అయినా, కర్షకుల కష్టాలకు ఓదార్పు మాత్రం రాజకీయ నేతల పర్యటనల వరకే పరిమితం అవుతోంది. ఫొటోలు తీసి వెళ్లిపోయే పర్యటనలకే ప్రాధాన్యం, కానీ పరిహారం మాత్రం కాగితాలకే పరిమితమైంది. విపత్తు తర్వాత అధికారులు, నేతలు సమీక్షలు చేసి తక్షణ సాయం అందిస్తామని హామీ ఇస్తారు. అయితే, వాస్తవానికి ఆ సాయం చేరే దారి కాగితాల గుట్టల్లోనే చిక్కుకుపోతోంది.

**ప్రకటనలు... నివేదికలు... అంతే!..**

జిల్లాల వారీగా పంట నష్టం అంచనాలు పూర్తి చేసినట్లు ప్రభుత్వ



2వ పేజీలో..



# జాతీయ రహదారిపై.. బస్ దగ్ధం

**తృటిలో తప్పిన పెను ప్రమాదం!**
**డ్రైవర్ అప్రమత్తతతో ప్రయాణికులు సురక్షితం**

**చిట్యాల రూరల్, నవంబర్ 11, ప్రభాతవార్త** షాట్ సర్క్యూట్ కారణంగా ప్రైవేటు ట్రావెల్స్ బస్సు పూర్తిగా దగ్ధమైన ఘటన హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి 65పై వెలిమినేడు సమీపంలో చోటుచేసుకుంది. మంగళవారం వేకువజామున జరిగిన ఈఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. విహారి ప్రైవేటు ట్రావెల్స్ కు చెందిన ఎన్ఎల్01 బి3250 నెంబరు గల బస్సు 29మంది ప్రయాణికులతో హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెల్లూరు జిల్లా కందుకూరుకు బయలు దేరింది. నల్గొండ జిల్లా చిట్యాల మండలంలోని వెలిమినేడు శివారుకు రాగానే షాట్ సర్క్యూట్ కు గురై ఇంజన్లో మంటలు రావడాన్ని గమనించిన డ్రైవర్ వెంటనే బస్సును రోడ్డుకు పక్కకు నిలిపివేశారు. అంతలోనే మంటలు వ్యాపిస్తుండటంతో బస్సులోని రెండు ద్వారాల నుంచి ప్రయాణికులు సురక్షితంగా బయటకు దిగారు.



2వ పేజీలో..

## పంజా విసురుతున్న చలి

**(మొదటి పేజీ తరువాయి..)**

అధికమైంది. మరో మూడు నాలుగు రోజులు చలి తీవ్రత ఇదేవిధంగా ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. నైరుతి రుతుపవనాలు పూర్తిగా ఉపసంహరణ కావడంతో వాతావరణంలో నెలకొనే మార్పులు శీతాకాలానికి సూచికగా కనిపిస్తున్నాయి. ఉష్ణోగ్రతలు రోజురోజుకు సాధారణం కంటే రెండు డిగ్రీల సెల్సియస్ తక్కువగా నమోదు అవుతుంది. కాగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణ కంటే నాలుగు డిగ్రీల సెల్సియస్ వరకు తగ్గుతున్నాయి. ఉష్ణోగ్రతలు తగ్గడాన్ని చూస్తే రోజులు గడుస్తున్నా కొద్దీ మరింత ఉష్ణోగ్రతలు తగ్గి చలి తీవ్రత పెరగనుంది. చలిని తట్టుకునేందుకు షట్టర్లు, మంకీ క్యాప్ లను కొనుగోలు చేసుకుంటున్నారు. దీంతో వాటికి గిరాకీ పెరిగింది. వృద్ధులు చలిని తట్టుకునేందుకు మరింత జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పూరి గుడిసెల్లో, రేకుల గృహాలలో, పెంకు గృహాలలో నివసిస్తున్న వారు చలిని తట్టుకోలేకపోతున్నారు. తప్పని పరిస్థితుల్లో వేకువ జామున చలి మంటలను కాపుకుంటున్నారు. ఏసీలు, కూలర్లను పెట్టారు. రాత్రి వేళల్లో ఫ్యాన్లు కూడా అంతగా ఉపయోగించటం లేదు. దీంతో విద్యుత్ వినియోగం తగ్గింది. విద్యుత్ బిల్లులు కూడా తక్కువగా వచ్చే అవకాశం ఉంది. 200 యూనిట్లు లోపు విద్యుత్తు వచ్చే గృహ వినియోగదారులకు చలి తీవ్రతతో మరింత బిల్లులు తగ్గను న్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా చలి తీవ్రత పెరిగింది. సూర్యాపేట జిల్లాలో ఈనెల తొమ్మిదిన గరిష్టం 29 డిగ్రీల సెల్సియస్ కనిష్టం 17 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. ఈనెల 10న గరిష్టంగా 28 డిగ్రీల సెల్సియస్ కనిష్టంగా 16 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉదయం 9 గంటల తరవాతే ఎండ తీవ్రత పెరుగుతుంది. సాయంత్రం ఐదున్నర గంటలు అవగానే వాతావరణం చల్లబడి చలి మొదల వుతుంది. ఉదయం వేళల్లో మంచు కూడా పడుతుంది. మంచు ప్రభావంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. అంతేకాకుండా వరి కోతలు పోయడానికి, కుప్పలు కొట్టడానికి ఇబ్బందిగానే మారింది. ఉదయం 6 తర్వాత తెల్లవారుతుంది. రాత్రి సమయం ఎక్కువగా ఉండి పగటి సమయం తక్కువగా ఉంటుంది.

ఈ సంవత్సరం నవంబర్ లోనే చలి తీవ్రత పెరగడంతో డిసెంబర్, జనవరి మాసాల్లో మరింత పెరగ నుంది. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేవారు సాయంత్రం 6 అవగానే ఇంటికి చేరుకుం టున్నారు.

ఉదయం 9 తర్వాతే ప్రయాణి స్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో రాత్రి 9 అవ్వగానే వీధులన్నీ నిర్మానుష్యంగా మారుతు న్నాయి. గృహాలకు పరిమితమవుతున్నారు. పట్టణ ప్రాంతాలలో కొంత మేరకు రాత్రి 9 గంటల తర్వాత రద్దీ ఉన్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం చలి తీవ్రత కారణంగా అందుకు భిన్నంగా ఉంది.

జ్యూస్ సెంటర్లో మూసివేశారు. శీతల పానీయాలను సేవించే వారి సంఖ్య తగ్గింది. చల్లని నీరు తాగేందుకు ఎవరు ఆసక్తి చూపటం లేదు. ఒక్కసారిగా చలి పెరగడంతో పరిస్థితులన్నీ తారుమారయ్యాయి. ఏది ఏమైనాప్పటికీ ఈ శీతాకాలంలో చలి ప్రజలను అతలాకుతలం చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## జాతీయ రహదారిపై ట్రావెల్స్ బస్సు దగ్ధం..

**(మొదటి పేజీ తరువాయి..)**

ఐదు నిముషాల వ్యవధిలోనే బస్సులో మంటలు వ్యాపించి పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరుగక పోవడంతో ప్రయాణికులంతా ఊపిరిపీల్చుకు న్నారు. ప్రయాణికులకు చెందిన సామన్లు, బ్యాగులు బస్సులోనే కాలి బూడిదయ్యాయి. అగ్నిమాపక శకటానికి సమాచారం ఇచ్చినా కూడా వచ్చేసరికి బస్సు మంటల్లో పూర్తిగా దగ్ధమైంది. ప్రమాదం జరిగిన పది నిమిషాల ముందే చౌటుప్పల్ శివారులోని ఓ హోటల్ వద్ద టీ తాగేందుకు బస్సు ఆపి వెంటనే బయలుదేరారు. దీంతో ప్రయాణికులంతా మెలుకువతో ఉండటంతో అప్రమత్తమై వెంటనే బస్సు నుండి బయటకు దిగారు. ప్రమాద సమయంలో జాతీయ రహదారిపై ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు, ఎన్ హెచ్ఏఐ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్ ను నియంత్రించారు. ప్రయాణికులందరినీ మరో బస్సులో అక్కడి నుంచి గమ్యస్థానాలకు చేరవేశారు.హైవేపై రెండు రోజులు.. రెండు ఘటనలుజాతీయ రహదారులపై ఇటీవల కాలంలో వాహనాలు దగ్ధమవుతున్న ఘటనలు తరచుగా చోటుచేసుకుంటున్నాయి. ప్రస్తుతం ప్రమాదం చోటుచేసుకున్న స్థలానికి మూడు కిలోమీటర్ల దూరంలోనే ఈనెల 8న హైదరాబాద్ నుంచి చెన్నై వెళ్తున్న ఇన్నోవా కారు ప్రమాదవశాత్తు డివైడర్ ను ఢీకొట్టి పల్టీ కొట్టడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఇన్నోవా కారు పూర్తిగా దగ్ధమైంది. ప్రమాద ఘటనలో కారులో ఎనిమిది మంది ప్రయాణికులున్నారు. అటుగా వెళ్తున్న స్థానికులు గమనించి కారులో ఉన్నవారిని కాపాడటంతో పెను ప్రమాదం తప్పింది. ఇది జరిగిన రెండు రోజుల్లోనే బస్సు దగ్ధమవడంతో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, కార్లలో వెళ్లాలంటే ప్రయాణికులు భయపడుతున్నారు. ప్రైవేటు వాహనాల్లో మంటలను ఆర్పడానికి ఎలాంటి పరికరాలు లేకపోవడం, ఫిట్నెస్ లేని వాహనాలను రోడ్లపై తిప్పడంతోనే తరచు ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనలు నడుపు తున్న ట్రావెల్స్ యాజమాన్యాలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

## ఏది సాయం..!

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రకటనలు వస్తున్నాయి. కానీ నష్టపోయిన రైతులకు రూపాయి కూడా చేరకపోవడం రైతాంగంలో తీవ్ర ఆవేదన రేపుతోంది.ప్రతిపాదనలు పంపించాం అనే మాటే అధికార భాషగా మారింది. పై స్థాయి ఆమోదం కోసం ఎదురుచూస్తున్నామంటూ ప్రతి విభాగం బాధ్యత మినహాయించుకుంటోంది.

**ఏడాదైనా సాయం అందని రైతులు..**

గత ఏడాది వరదల వల్ల నష్టపోయిన రైతులు ఇంకా పరిహారం కోసం ఎదురు చూస్తున్నారు. అప్పుల బారిన పడి, విత్తనాలు కొనలేక, పునర్నిర్మాణానికి సైతం నిధులు లేక రైతులు ఆత్మవిశ్వాసాన్ని కోల్పోతున్నారు.మాకు ఓదార్పు కాదు, జీవనాధారం కావాలని,సాయం మాటల్లో కాదు, చేతిలో పడాలని పలువురు బాధిత రైతుల కుటుంబాలు తమ గోడు గోస వెళ్ళ బోసుకుంటున్న కనికరం చూపే నాథుడే కరవయ్యార ని క్షేత్రస్థాయిలో కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది.పరిహారం అనే పదం రైతులకు ఇప్పుడు పరిహాసంగా మారిందన్న విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. నేతల పర్యటనలు ముగిశాయి...రైతుల బాధలు మాత్రం కొనసాగుతూనే ఉన్నాయి.వర్షాలు, ఎండలు, ప్రకృతి వైపరీత్యాలు అన్నీ మానవ నియంత్రణలో లేనివే. కానీ వాటి ప్రభావం వల్ల నష్టపోయిన రైతులకు సహాయం చేయడం మాత్రం ప్రభుత్వ బాధ్యత. కానీ ఆ బాధ్యతను నెరవేర్చడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతుందన్న విమర్శలు ఉధృతంగా



వినిపిస్తున్నాయి.

**గత ఏడాదికాలంగా వరుస దెబ్బలే..**

గత ఏడాదికాలంగా అకాల వర్షాలు వ్యవసాయ రైతాంగాన్ని కోలుకొని విధంగా దెబ్బతీస్తూనే ఉన్నాయి. గత సంవత్సరం ఏప్రిల్ 19, ఈ సంవత్సరం మే 2, ఆగస్టు 11 ,28 తేదీలతోపాటు అక్టోబర్ చివరి వారంలో కురిసిన భారీ వర్షాలు వ్యవసాయ రైతులను తీవ్రంగా వెన్ను విరిసింది. సూర్యాపేట జిల్లాలో మే 7న కురిసిన అకాల వర్షాలతో 10 మండలాల పరిధిలో 1429 ఎకరాల్లో మామిడి, 17 ఎకరాల్లో అరటి ,యాదాద్రి జిల్లాలో 139 ఎకరాలు మామిడి, 47 ఎకరాల్లో వరి పంటలునష్టపోయినట్లు అధికారులు నివేదికలు పంపించారు. ఫలితంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని యాదాద్రి భువనగిరి, సూర్యాపేట, నల్లగొండ జిల్లాల్లో పంటలు పూర్తిగా నాశనం అయ్యాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆగస్టు చివరి వారం వరకు కురిసిన అకాల వర్షాలతో సుమారుగా 300 ఎకరాల్లో వివిధ రకాల పంట నష్టం వాటిల్లినట్లు సంబంధిత అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. ఇదే పరిస్థితి సూర్యాపేట ,నల్గొండ జిల్లాలో అకాల వర్షాలతో నష్టపోయిన వందల ఎకరాల్లో నష్టం పోయిన పంటల వివరాలను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసి పంట నష్టం పరిహారాన్ని నిమిత్తం ప్రతిపాదనలు ప్రభుత్వాన్ని పంపి ఏడాది గడిచిపోతున్న నయా పైసా బాధిత రైతుల ఖాతాల్లో జమకు నోచుకోలేదు. అక్టోబర్ 30,31 తేదీల్లో కురిసిన భారీ వర్షాలతో యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని భువనగిరి, గుండాల ,ఆత్మకూరు, అడ్డగూడూరు ,రామన్నపేట ,మోత్కూరు, మోటకొండూరు ,బొమ్మలరామారం, భూదాన్ పోచంపల్లి, చౌటుప్పల్, తుర్కపల్లి, రాజాపేట,ఆలేరు తదితర మండలాల్లో పంటలు తీవ్రంగా దెబ్బతి న్నాయి. పిడుగుపాటుకు గుర్తి మూగజీవాలు చనిపోయిన నయా పైసా పరిహార అందిన దాఖలాలు మచ్చుకైన కనిపించడం లేదు.

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరి పొలాల్లో నీరు నిలిచిపోయి మొక్కలు కుళ్లిపోయాయి.పత్తి పంటలో తెల్లదోమ దాడి, తడిబారిన వాతావరణం కారణంగా గింజలు చెడిపోయాయి. ఇప్పటికే కాలం కలిసి రాక రైతులు అప్పుల భారంతో సతమతమవుతున్నారు. వడ్డీ భారం పెరిగి, భవిష్యత్ సాగుపై భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇది ఇలా ఉంటే 2023లో కురిసిన అకాల వర్షాలతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పంటలు నష్టపోయిన 4331 మంది రైతులకు గాని సుమారుగా 5699 ఎకరాల్లో పంటలు నష్టపోయినట్లు అధికారులు నివేదికలు పంపించగా అందుగాను అప్పటి ప్రభుత్వం పంట నష్టం పరిహారం కింద 5.69 కోట్ల నిధులను రైతుల ఖాతాలో జమ చేసినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

తెలుసుకున్నారు.రోజు తేమశాతం చెక్ చేసి ధాన్యం కాంటా వేయాలని తెలిపారు. ఏ రోజుకి ఆ రోజు ధాన్యం లారీ లోడ్ చేసి మిల్లులకు తరలించాలని తెలిపారు.వాతావరణం బాగా అనుకూలిస్తుంది కాబట్టి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు టాబ్ ఎంట్రీ లు పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు.కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రైతులు తెచ్చిన ధాన్యాన్ని జాప్యం లేకుండా కొనుగోలు చేయాలి

**జిల్లా కలెక్టర్**

తిరుమలగిరి నవంబర్ 11 ప్రభాతవార్త





సరైన తేమశాతం తో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని జాప్యం చేయకుండా వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. మంగళవారం ఆయన సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి మండలం తొండ, కోక్యా నాయక్ తండా,ఫణిగిరి లలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు ముందుగా తొండ లో ఎఫ్ పి వో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ఆ కొనుగోలు కేంద్రానికి ట్యాగింగ్ చేసిన మిల్లు వివరాలు ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టిన తర్వాత ముందు పంపించాలని ఇదివరకే చెప్పడం జరిగిందని, ధాన్యం తడిచినప్పటికి ఇబ్బంది లేకుంటే మిల్లులకు పంపించాలని , పౌరసరఫరాల అధికారులు మిల్లర్లతో మాట్లాడి ధాన్యం తీసుకునే విధంగా చర్చించాలన్నారు. అనంతరం ఇదే మండలం కోక్యానాయక్ తాండ లో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ధాన్యం డ్రైయర్ ను పరిశీలించారు. అంతేకాక రైతులతో మాట్లాడుతూ ఎంత దాన్యం తీసుకువచ్చారని? తేమశాతం ఎంత ఉందని? అడిగారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో నిర్వహిస్తున్న వివిధ రకాల రిజిస్టర్ లను పరిశీలించారు. ఇప్పటివరకు ఎన్ని కుప్పలు వచ్చాయని సీరియల్ నెంబర్ ప్రకారం ధాన్యం కొనుగోలు చేస్తున్నది లేనిది తనిఖీ చేశారు. 57 మంది రైతులు దాన్యం తీసుకు వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. కొనుగోలు కేంద్రానికి నియమించిన ఏఓ ,ఏఈఓ వివరాలను అడగడమే కాకుండా వారితో మాట్లాడారు. ధాన్యం తేమశాతాన్ని పరిశీలించి లారీలు, ఇతర సమస్యలు ఏమైనా ఉన్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. అంతేకాక ట్రక్ సీట్ వివరాలను అడిగారు. కేంద్రం ద్వారా ఇప్పటివరకు చేసిన చెల్లింపులు, తదితర వివరాలన్నింటిని కనుక్కున్నారు. ఫణిగిరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యానికి చెల్లింపులు చేయాలని, సరైన తేమశాతంతో కొనుగోలుకు ఎన్ని కుప్పలు సిద్ధంగా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. హమాలీ ఎంత తీసుకుంటున్నారని ప్రశ్నించారు. టాబ్ ఎంట్రీ ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ,తూకం సరైన విధంగా ఉండేలా చూసుకోవాలని చెప్పారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రానికి సరైన తేమ శాతం తో ధాన్యం వచ్చినట్లయితే జాప్యం చేయకుండా వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి మోహ న్‌బాబు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాము,తిరుమలగిరి తహ సిల్దార్ హరిప్రసాద్, ఏపిఎం సుజాత మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు ఏఈఓ వెంకటరెడ్డి ఐకెపి నిర్వాహకులు రైతులు పాల్గొన్నారు.

# ఆన్ లైన్ పేకాట...అమాయకులే ఎర..

## ఇద్దరు నిందితులపై కేసు.......

**నల్లగొండ ప్రతినిధి( నకిరేకల్) ॥ , ప్రభాతవార్త :** ఆల్ లైన్ లో పేకాట ఆడుతూ అమాయకులను బెదిరిస్తున్న ఘటనలో నల్గొండ పోలీసులు ఇద్దర్ని అదుపులోకి తీసుకున్నారు. నల్గొండ డీఎస్పీ శివరాంరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ...నకిరేకల్ పట్టణానికి చెందిన ముద్దం బాలరాజు కార్లను కిరాయికి ఇస్తూ , కారు డ్రైవర్ గా పని చేస్తూ వచ్చిన డబ్బులతో జల్సాలకు అలవాటు పడ్డాడు. ఇటీవల కిరాయిలు రాక డబ్బులకు ఇబ్బంది రావడం మొదలైంది. తనకు పరిచయస్తుడైన నోముల గ్రామానికి చెందిన సామ విక్రమ్ రెడ్డికు అదే గ్రామానికి చెందిన సామ సురేందర్ రెడ్డికి భూ తగాదాలు ఉన్నాయి. ఈ తగాదాలో నిందితుడు బాలరాజు పెద్దమనిషిగా వ్యవహరించాడు. ఈ క్రమంలో అమాయకులైన విక్రమ్ రెడ్డి తల్లిదండ్రులకు మరింత దగ్గరయ్యాడు. వారి ఆర్థిక వ్యవహారాలన్నీ తెలుసుకున్న బాలరాజు వారి వద్ద నుండి డబ్బులు గుంజాలని ప్లాన్ వేశాడు. అందుకు గానూ తనకు లిటిగేషన్ లో ఉన్న ఓ ప్లాట్ ఉన్నదని, దాని ద్వారా 23 లక్షలు అప్పు కావాలని విక్రమ్ రెడ్డి తండ్రి లింగారెడ్డిని అడగగా లింగారెడ్డి నిరాకరించాడు. దీంతో భూ పంచాయితీలో సామ



సురేందర్ రెడ్డి కి చెప్పి భూమి రాకుండా చేస్తానని బాలరాజు బెదిరింపులకు దిగాడు. దీంతో భయపడి 23 లక్షలు ఇచ్చారు. తిరిగి ఆ డబ్బులు ఇవ్వమని కోరగా బాలరాజు చేస్తూ కాలయాపన వచ్చాడు. ఇక ఇది తప్పేలా లేదని ఓ ప్లాన్ వేశాడు. ఇందుకోసం నిడమనూర్ మండలం ముకుందాపూర్ కి చెందిన దుంప సాయితో కలిసి పథకం వేశాడు. విక్రమ్ రెడ్డి, అతని తండ్రి లింగారెడ్డిని పిలిచి భూ తగాదాలో అవతలి పార్టీ వాళ్లు మిమ్మల్ని చంపడానికి చూస్తున్నారని, అందుకు సుపారీ కూడా ఇచ్చారని వీళ్లను నమ్మించాడు. భయపడ్డ లింగారెడ్డి అతని కుమారుడు దీన్ని ఎలాగైనా ఆపాలని, నీకెంత కావాలంటే అంత ఇస్తామని తండ్రీ కొడుకులు బాలరాజును ప్రాధేయ పడ్డారు. 60 లక్షలు ఇస్తే హత్యను ఆపుతానని నమ్మించడంతో 3 ఎకరాల నిమ్మతోట ని అమ్మి బాలరాజుకు రూ 63 లక్షలు ఇచ్చారు. కొన్నాళ్ళకు ఇదంతా అబద్ధమని మెంటల్ రాజేశ్ అనే వ్యక్తి జైలు లో ఉన్నాడని తెల్సుకున్న తండ్రీ కొడుకులు తమ డబ్బులు ఇవ్వాలని బాలరాజుపై ఒత్తిడి తెచ్చారు . దీంతో తనకు తెలిసిన కొందరు రౌడీ పీటర్ లు చాలా మంది ఉన్నారు. అవసరం అయితే నేన మిమ్మల్ని చంపేస్తా అని బెదిరించాడు. దీంతో లింగారెడ్డి పోలీసులను ఆశ్రయించాడు. తన పై కేసు పెట్టారని విషయం తెలుసుకుని హైద్రాబాద్ పారిపోతుండగా బాలరాజును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుంచి మూడు కార్లు, రెండు సెల్ ఫోన్లు స్వాదీనము చేసుకున్నారు . ఈ కేసును చేదించిన నకిరేకల్ సిఐ వెంకటేష్, యస్ ఐ లు వీరబాబు, క్రిష్ణా దారి సిబ్బంది సురేష్, శ్రీనివాస్, శ్రీకాంత్, జనార్ధన్, వెంకటేశ్వర్లు, నాగార్జున్ లను ఎస్పీ అభినందించినట్లు డి ఎస్పీ కె శివరాంరెడ్డి చెప్పారు .

# చోరీ కేసులో నిందితుడు అరెస్టు

తులాల బంగారు ఆభరణాలురు.2,85,000 నగదు ,

స్కూటీ వాహనం స్వాదీనం





**హుజూర్ నగర్ క్రైమ్, నవంబర్॥, ప్రభాతవార్త :** జల్సాలకు, ఆన్ లైన్ బెట్టింగ్ లకు అలవాటుపడి డబ్బుల కోసం చోరీలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగను హుజూర్ నగర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సి ఐ చరమంద రాజు తెలిపారు . మంగళ వారం హుజూర్ నగర్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో విలేకరుల సమావేశం లో కేసు కు సంబందించిన వివరాలు వెల్లడించారు. నిందితుడు నుంచి 5 తులాల బంగారు ఆభరణాలు రు. 2,85,000 నగదు, స్కూటీ వాహనం స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ నెల 5 న మండలంలోని వేపలసింగారం లో తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగతనం జరిగింది. బాదితుడు ముడెం గోపిరెడ్డి ఫిర్యాదు తో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన ఎస్ఐ మోహన్ బాబు క్లూస్ టీం రప్పించి ఆదారాలు సేకరించారు . సిసి కెమెరాల పుటేజీ పరిశీలించి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి దర్యాప్తు చేపట్టారు. సిసి కెమెరాల పుటేజీ ఆదారంగా స్కూటీ వాహనంపై వచ్చి చోరీకి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలో ఎస్ఐ మోహన్ బాబు తన సిబ్బందితో మిర్యాల గూడ రోడ్ లో వాహనాలు తనిఖీలు చేపట్టారు . స్కూటీ వాహనం పై ఓ వ్యక్తి వస్తుండగా ఆపి వివరాలు అడగగా సరైన సమాదానం చెప్పక పోవడంతో అనుమానం తో పోలీసు స్టేషన్ తరలించి విచారించినట్లు చెప్పారు. పోలీసుల విచారణలో ఏపీ లోని ఎన్ టీఆర్ జిల్లా వత్సవాయి మండలం భీమవరం గ్రామానికి చెందిన మల్లికార్జున రెడ్డి అలియాస్ మల్లి వేపల సింగారం గ్రామంలో ఓ తాళం వేసి ఉన్న ఇంట్లో నుంచి రూ 90 వేలు నగదు, బంగారు వస్తులను దొంగిలించినట్లు అంగీకరించాడని సి ఐ తెలిపారు . అంతే కాకుండా ఖమ్మం జిల్లా చింతకాని మండలంలోని ప్రొద్దుటూరు లో, అనంతగిరి మండలం లోని అమీనాబాద్ గ్రామాల లో తాళాలు వేసిన ఇండ్ల లో చొరబడి బీరువాల్లో ఉన్న బంగారు ఆభరణాలు, నగదును దొంగిలించినట్లు విచారణలో అంగీకరించినట్లు సి ఐ పేర్కొన్నారు .ఇటీవల దొంగిలించిన సొత్తును విక్రయించడానికి మిర్యాల గూడ వెలుతుండగా వాహనాల తనిఖీలలో పోలీసులకు పట్టుబడ్డాడు. బీటెక్ మెకానిక్ ఇంజనీరింగ్ చదివి ఉద్యోగంరాకపోవడంతో జులాయి గా తిరుగుతు జల్సాలకు అలవాటు పడి ,బెట్టింగ్ అన్లైన్ గేములలో డబ్బులు పోగొట్టుకుని చోరీలకు పాల్పడతునట్లు చోరీ చేసిన సొత్తును విక్రయించి ఆ డబ్బును కూడా పోగొట్టుకున్నట్లు సి ఐ చెప్పారు. చోరీ కేసు ను చేదించటం లో ప్రతిభ కనపరిచిన హుజూర్ నగర్ ఎస్ఐ, సిబ్బంది నాగరాజు, శంబయ్య, వీర ప్రసాదు, వెంకటేశ్వర్ల ను ఎస్పీ అభినందిచినట్లు సి ఐ తెలిపారు .

# విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తి రిమాండ్

## గుర్రంపోడు ఎస్సై మదు

***గురంపాడు ( పెద్ద అడిశర్లపల్లి) 11***

నవంబర్ ప్రభాత వార్త:పోలీసులతో దురుసుగా ప్రవర్తించి వారి విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదుచేసి రిమాండుకు తరలించిన సంఘటన మంగళవారం నాడు మండలంలో చోటుచేసుకుంది, గుర్రంపోడు పోలీసులు ఒక ప్రకటనలో తెలిపిన వివరాల ప్రకారం గుర్రంపోడు పోలీసులు రాత్రి పార్లపల్లి గ్రామంలో పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో పార్లపల్లి గ్రామానికి చెందిన మంటిపల్లి శేఖర్ తండ్రి లింగయ్య అనే వ్యక్తి మద్యం సేవించి పబ్లిక్ న్యూసెన్స్ చేస్తుండగా ఎందుకు అలా చేస్తున్నావు అని పోలీసులు అడగగా వారితో దురుసుగా ప్రవర్తించి పోలీస్ విధులకు ఆటంకం కలిగించినందుకు మట్టిపల్లి శేఖర్ పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించనైనది. ఈ సందర్భంగా గుర్రంపోడు ఎస్ఐ మధు మాట్లాడుతూ ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగించిన వారితో దురుసుగా ప్రవర్తించిన చట్టరీత్యా వారి పైన కఠిన చర్యలు తీసుకొనబడతాయి.



# నేరాలు-దారుణాలు

# అంతర్ రాష్ట్ర గంజాయి ముఠా అరెస్ట్

## తొమ్మిది మంది నిందితులు సహా

## 1.1 కేజీ ల ఎండు గంజాయి స్వాధీనం

## డి.ఎస్.పి రాజశేఖర్ రాజు

**మిర్యాలగూడ. నవంబర్ ॥ ప్రభాతవార్త** ఏపీ లోని విశాఖ జిల్లా ధారకొండ నుంచి ఎండు గంజాయి తెచ్చి చిన్న చిన్న పాకెట్లుగా చేసి విక్రయిస్తున్న అంతర్ రాష్ట్ర గంజాయి సరఫరా ముఠాను మంగళవారం మిర్యాలగూడ టూ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మిర్యాలగూడ డీ ఎస్పీ రాజశేఖర్ రాజు వెల్లడించిన వివరాల ప్రకారం.... ఏపీ లోని పల్నాడు జిల్లా మాచర్ల కి చెందిన ఉప్పుటోళ్ళ అమరలింగం ఆర్థిక ఇబ్బందుల తో ఉన్నాడు. సులభంగా డబ్బు సంపాదించాలని విశాఖపట్నం జిల్లా ధారకొండ నుంచి కొంత కాలంగా ఎండు గంజాయి తెచ్చి మిర్యాలగూడలో కొందరు యువకుల సాయంతో చిన్న చిన్న పాకెట్లుగా చేసి విక్రయిస్తున్నాడు. మంగళవారం మాచర్ల బస్సు లో మిర్యాలగూడ చేరుకొని ఎన్నెస్పీ క్యాంపు కాలనీలో ఖాళీ ప్రదేశం లో సమావేశం అయ్యారు. అటుగా పెట్రోలింగ్ చేస్తున్న టూ టౌన్ ఎస్సై రాంబాబు ఇంత మంది గుంపులుగా ఇక్కడ ఏమి చేస్తున్నారని ప్రశ్నించి అతని వద్ద ఉన్న సంచిలో తనిఖీ చేయగా ఒక కిలో వంద గ్రాముల ఎండు గంజాయి దొరికింది. విచారణలో అతనితో పాటు అక్కడే ఉన్న మిర్యాలగూడ పట్టణానికి చెందిన మహమ్మద్ జునేద్ అలీ, మహమ్మద్ గౌస్, షేక్ జావీద్, బొడ్డు శ్యామ్, పులిజల లక్ష్మి నారాయణ, నాశన బోయిన గణేష్, బొమ్మాజీ గౌతమ్ నందా, మహమ్మద్ తాజుద్దీన్ లు గంజాయి కొనుగోలు చేసి తాము సేవించడంతో పాటు ఇతరులకు విక్రయిస్తున్నట్లు విచారణలో ఒప్పుకున్నారు. వీరందరిని అరెస్ట్ చేసి కోర్టు కు రిమాండ్ కి తరలించినట్లు తెలిపిన డీ ఎస్పీ గంజాయి,మాదకద్రవ్యాల అక్రమ రవాణా పై నిరంతర నిఘా ఉంటుందన్నారు. కేసు చేదించి మిర్యాలగూడ టూ టౌన్ సిఐ జే. సోమనర్సయ్య, యస్.ఐ రాంబాబు ఏ ఎస్సై ఎస్కే. గఫార్, హెడ్ కానిస్టేబుల్స్ స్వర్ణ నాయక్, డి. భీక్కు, ఎస్. యాదగిరి రెడ్డి తదితరులకు అభినందనలు తెలిపారు.

# సెల్‌ఫోన్ పోయిన వెంటనే సిమ్ బ్లాక్ చేయించాలి

పోగొట్టుకున్న సెల్ ఫోన్ లు సి ఈ ఐ అర్ పోర్టల్ ద్వారా రికవరీ.

సెల్‌ఫోన్ పోగొట్టుకున్న **31**మంది బాధితులకు తిరిగి అందజేత .

డిఎస్పీ కె.శివరాం రెడ్డి



**నకిరేకల్ ప్రభాతవార్త ,నవంబర్ ॥ ,** సెల్‌ఫోన్ పోయిన వెంటనే సి ఈ ఐ అర్ పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయాలని నల్లగొండ డిఎస్పీ కె.శివరాం రెడ్డి చెప్పారు . మంగళవారం నకిరేకల్ పోలీసు స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు . స్టేషన్ పరిధి లో ఇటీవల సెల్ ఫోన్ పోగొట్టుకున్న 31 మంది బాదితులకు తిరిగి వారి ఫోన్లను అందజేశారు. వాటి విలువ నాలుగు లక్షల రూపాయల ఉంటుందని చెప్పారు . ఈ సంధర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఇటీవల కాలంలో స్మార్ట్ ఫోన్ పైనే ఎక్కువ మంది ఆధారపడి ఉండడం వలన ఫోన్ వినియోగం కూడా ఎక్కువ అయిందన్నారు . వివిధ కారణాలతో సెల్ ఫోన్ పోగొట్టుకున్న బాదితులు సిమ్ నెంబరు బ్లాక్ చేసి , బ్యాంక్ ఖాతాలను రక్షించుకోవాల ని సూచించారు . వెంటనే సి ఈ ఐ అర్ పోర్టల్ లో పిర్యాదు చేయాలని చెప్పారు . స్మార్ట్ ఫోన్ ల వినియోగం ఎక్కువ అయ్యాక సైబర్ నేరాలు పెరిగి పోయాయని ఫోన్ లకి గుర్తు తెలియని వ్యక్తుల నుంచి లింక్ లు, ఎ పి కె ఫైల్స్ వచ్చినప్పుడు వాటిని ఓపెన్ చేయకూడదన్నారు . తెలియని నంబర్ల నుండి ఫోన్లు చేసి ఓటిపి, బ్యాంక్ ఖాతా ల వివరాలు అడిగితే స్పందించకుండా వెంటనే స్థానిక పోలిస్ స్టేషన్ లో కాని, 1930 సైబర్ క్రైం టోల్ ఫ్రీ నంబరు కి పిర్యాదు చేయాలని సూచించారు . సెల్ ఫోన్ ల రికవరీలో కీలక పాత్ర పోషించిన కానిస్టేబుల్ వై వెంకటేశ్వర్లు ను డిఎస్పీ కె.శివరాం రెడ్డి అభినందించారు . సమావేశంలో ఇన్స్పెక్టర్ వెంకటేష్, ఎస్ ఐ లు వీరబాబు, కృష్ణా చారి .సిబ్బంది ,బాదితులు పాల్గొన్నారు .

# సైన్స్ ఫెయిర్ నిర్వహణకు సన్నాహాలు ప్రదర్శించనున్న 300 ప్రాజెక్టులు

*నడిగూడెం, నవంబర్ 11, ప్రభాతవార్త:*
విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు ప్రతి సంవత్సరం కేంద్ర శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ, రాష్ట్ర విద్యాశాఖ సంయుక్తంగా వైజ్ఞానిక ప్రదర్శన ఇన్స్పైర్ మనక్ పోటీలను నిర్వహిస్తుంది. ఈనెల మూడో వారంలో జిల్లాలో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించేందుకు జిల్లా విద్యాశాఖ సన్నాహాలు చేస్తుంది. గణిత, పర్యావరణ అంశాలపై రూపొందించిన నమూనాలను విద్యార్థులు ఈ ప్రదర్శనలో ప్రదర్శించనున్నారు. ప్రతి స్కూలు నుంచి ఒకటి నుంచి ఏడు ప్రాజెక్టుల వరకు తెచ్చుకునేలా అవకాశం కల్పిస్తున్నారు. ఇప్పటినుంచి ప్రాజెక్టులను చేయటం ప్రారంభిస్తేనే వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభం నాటికి పూర్తవుతాయి. పాఠశాలల్లో ఉపాధ్యాయులు ప్రాజెక్టులు చేసే పనిలో నిమగ్నమయ్యారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు 180, ప్రైవేటు పాఠశాలలు 250, ప్రాథమికోన్నత పాఠశాలలు 70, కేజీబీవీలు 18, మోడల్ స్కూల్స్ 9, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు 12 ఉన్నాయి. ఒక్కొక్క స్కూల్ నుంచి ఒకటి నుంచి ఏడు వరకు సైన్స్ ఫెయిర్ కు ప్రాజెక్టులు తెచ్చేలా కసరత్తు చేస్తున్నారు. మొత్తంగా 300 ప్రాజెక్టులు వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రదర్శించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి ఏడు అంశాలతో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించనున్నారు. సుస్థిర వ్యవసాయం, వ్యర్థ పదార్థాల నిర్వహణ, ప్రత్యామ్నాయ మొక్కలు, హరిత శక్తి, అభివృద్ధి చెందుతున్న సాంకేతికత, వినోద భరిత గణిత నమూనాలు, ఆరోగ్యం పరిశుభ్రత, నేటి సంరక్షణ నిర్వహణ అంశాలు ఉన్నాయి. గత విద్యా సంవత్సరానికి సంబంధించి ఇన్స్పైర్ మనక్ పోటీల్లో ఎంపికైన 64 ప్రదర్శనలకు సంబంధించి పదివేల చొప్పున సమంత విద్యార్థుల ఖాతాల్లో జమ చేశారు. సదరు నగదుతో ప్రాజెక్టులు రూపొందించి ప్రదర్శించాల్సి ఉంది. జిల్లాస్థాయిలో ఎంపికైన ఉత్తమ నమూనాలను రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తారు. ఆరో తరగతి నుంచి 8వ తరగతి వరకు జూనియర్ విభాగంలో 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు సీనియర్ విభాగంలో ఉత్తమమైన 20 ప్రాజెక్టులను ఎంపిక చేసి రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నారు. అన్ని పాఠశాలల విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యాశాఖ అధికారులు కోరారు.

# విద్యావ్యవస్థకు పునాది వేసిన అబుల్ కలాం..

*కోదాడ, నవంబర్ 11, ప్రభాతవార్త:*
దేశంలో సముచిత విద్యకు పునాదివేసిన మహనీయుడు అబ్దుల్ కలాం అని స్థానిక కె ఆర్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పిచ్చిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కలాం జయంతిని పురస్కరించుకొని నిర్వహించే జాతీయ విద్యా దినోత్సవాన్ని కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్య ఉద్యమ కార్యకర్తగా, దేశ మొదటి విద్యా శాఖ మంత్రిగా, రాజనీతిజ్ఞుడిగా సేవలందించి, భారతదేశంలో సముచిత విద్యకు పునాది వేశారని కొనియాడారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారివేముల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కవిగా అనేక రచనలు చేసి సమాజాన్ని చైతన్య పరుస్తూ, జర్నలిస్టుగా నిక్కచ్చిత వార్తలు రాస్తూ, లౌకిక వాదిగా



అందరివాడయ్యారన్నారు. ఆనాడు చేసిన సత్యాగ్రహ ఉద్యమంలో కీలక భూమిక పోషించారని, హిందూ ముస్లిం ఐక్యత కోసం పరితపించి అందరినీ ఏకత్రాటిపై నడిపించారని, అతి చిన్న వయసులో భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అనేక చైతన్యవంతమైన కార్యక్రమాలు చేసి, దేశ స్వాతంత్ర్య సముపార్జనలో ప్రధాన భూమిక పోషించారన్నారు. దేశానికి, సమా జానికి సేవలందించి భారతరత్న అయ్యారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది వి.బల భీమరావు, ఆర్. రమేష్, పి.రాజేష్ ,యం. రత్నకుమారి, బి.రమేష్ బాబు , జి.వెంకన్న, కె. రామరాజు, జి.రవి కిరణ్, కె.సతీష్, జి.నాగరాజు, పి.తిరుమల, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్స్ ,విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా కె ఆర్ ఆర్ డిగ్రీ కళాశాలలో జరిగిన కలాం జయంతి వేడుకల కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ హర్ష రాణి కలాం చిత్రపటానికి నివాళులర్పించి అనంతరం మాట్లాడుతూస్వతంత్ర భారతదేశంలో విద్యారంగ అభివృద్ధి కోసం కృషిచేసిన గొప్ప వ్యక్తి భారత రత్న అబుల్ కలాం ఆజాద్ అన్నారు. స్వాతంత్రో ద్యమం తో పాటు దేశంలో విద్యారంగం బలోపేతానికి ఆయన చేసిన కృషి గొప్పదన్నారు. ఆజాద్ పేరు మీద ప్రభుత్వం సెంట్రల్ యూనివర్సిటీ ఐన మోలానా ఆజాద్ యూనివర్సిటీని హైదరాబాదు లో నెలకొల్పడం జరిగిందన్నారు. ఆయన ఆశయ సాధనకు విద్యార్థులు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చా రు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ చంద అప్పారావు, అధ్యాపకులు జి. సైదులు, ఎస్ ఎం రఫీ, సైదమ్మ, కే. సైదులు, టి రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నాడు జాతీయ స్థాయి పురస్కారం- నేడు అధికారుల తీరుతో నిరుపయోగం

## మొబైల్ షీ టాయిలెట్ దుస్థితి

*కోదాడ టౌన్, నవంబర్ 11, ప్రభాతవార్త*
:పట్టణంలోని మహిళలు వివిధ పనుల నిమిత్తం ఇల్లు వీడి రహదారి వచ్చిన సమయంలో పకృతి అవసరాలు తీసుకోవడంలో పడుతున్న అవస్థలను చూసి ఒక దాత కోదాడ మున్సిపల్ కార్యాలయానికి మొబైల్ టాయిలెట్స్ వాహనాన్ని విరాళంగా అందించారు. ప్రస్తుతం అధికారుల నిరక్ష్యంతో సదరు వాహనం నిరుపయోగంగా మారి మహిళలకు ఉపయోగపడని పరిస్థితి కోదాడ మున్సిపాలిటీ లో చోటుచేసుకుంది. 2020లో ఎన్నారై జలగం సుధీర్ వివిధ పనులపై పట్టణానికి వచ్చిన మహిళల పకృతి అవసరాలు తీర్చుకునేందుకు మొబైల్ షీ టాయిలెట్ ఎలక్ట్రికల్ వాహనాన్ని అందించారు. ఇట్టి వాహనం పట్టణంలో ఉదయం ఏడు గంటల నుండి పట్టణంలో లద్దీగా ఉండే వివిధ ప్రాంతాలలో సంచరిస్తూ మహిళల అవసరాలను తీరుస్తూ వచ్చింది. దీంతో వీధిలో చిరు వ్యాపారం చేసుకుంటున్నా పలువులు



మహిళలకు ఆర్థిక భాగం తగ్గడంతో పాటు సౌకర్యవంతంగా ఉండేది. పట్టణంలో మహిళలకు అందుతున్న సేవలను గుర్తించి జిల్లా అధికారులు కేంద్ర ప్రభుత్వానికి వివరాలు పంపడంతో 2024లో జాతీయస్థాయిలో గుర్తింపు రావడంతో పాటు గణతంత్ర వేడుకల్లో పాల్గొనేందుకు అవకాశం సైతం వచ్చింది. నాడు రాష్ట్రవ్యాప్తంగా 16 మంది ఎంపిక కా గా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఏకైక మహిళగా కోదాడ మున్సిపాలిటీ నుండి నాగలక్ష్మి అనే కార్మికురాలు ఆ గౌరవాన్ని పొందడం జరిగింది. దీనికి తోడు ఉమ్మడి జిల్లాలో మొదటి మహిళ ఆటో డ్రైవర్ గా నాగలక్ష్మి విధులు నిర్వహించింది. వాహనం మరమ్మతులకు గురవుతుందని సాగు చూపిస్తూ మున్సిపల్ అధికారులు మొబైల్ షీట్ టాయిలెట్ వాహనాన్ని నిరుపయోగంగా డంపు యార్డులో ఉంచటంతో మహిళలు ఇబ్బంది పడుతున్నారు. కార్యాలయం ఉన్నతాధికారిగా మహిళ ఉన్నప్పటికీ 2024లో నిలిచిపోయిన వాహనానికి మరమ్మ తులు నిర్వహించి ఉపయోగంలోకి తీసుకొని వచ్చి మహిళలకు అందుబాటులో తీసుకురావడంలో నిరక్ష్యం వహిస్తున్నారు. ప్రస్తుత మున్సిపల్ అధికారుల వద్ద సదరు వాహనానికి మరమ్మత్తుకయ్యే మొత్తం ఎంతో కూడా నేటి వరకు తెలవకపోవడం మున్సిపల్ అధికారుల తీరుకు నిదర్శనం అని పలువులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మొబైల్ షి టాయిలెట్ ఆటో డ్రైవర్ గా విధులు నిర్వహించిన నాగలక్ష్మి ఉన్నత విద్యావంతురాలు కావడం ఇక్కడ విశేషం. నేటికీ ఔట్సోర్సింగ్ కార్మికురాలుగా నాగలక్ష్మి కొనసాగు తుంది. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి తక్షణమే మొబైల్ షీ టీం టాయిలెట్ వాహనాన్ని మరమ్మతులు చేయించి మహిళలకు అందుబాటులో తేవాలని పలువులు మహిళలు కోరుతున్నారు.

## వివాదాస్పద స్థలాన్ని పరిశీలించిన ఆర్డీవో

*నడిగూడెం, నవంబర్ 11, ప్రభాతవార్త:*
మండల పరిధిలోని బృందావనపురం గ్రామంలో అంగన్వాడి భవన నిర్మాణాన్ని తొందరగా ప్రారంభించిపూర్తి చేయాలని ఆర్డీవో సూర్యనారాయణ అధికారులను కోరారు. మంగళవారం బృందావనపురం గ్రామంలో వివాద స్పందంగామారిన అంగన్వాడిభవననిర్మాణస్థలాన్ని పరిశీలించారు. అనంతరం అధికారుల సమావేశంలో మాట్లాడుతూ నూతనంగా మంజూరైన భవనాలను రాజకీయాలకతీతంగా గ్రామాల్లో నిర్మించుకోవాలని కోరారు. ప్రాథమిక పాఠశాలలో ఉన్న స్థలంలో అంగన్వాడీ కేంద్ర నూతన భవనాన్ని నిర్మించే విధంగా చర్యలు చేపట్టాలని తాసిల్దార్ రామకృష్ణారెడ్డి ఆదేశించారు. పంచాయతీరాజ్ అధికారులు వెంటనే నూతన భవనాన్ని ప్రారంభించి తొందరలో పూర్తి చేయాలని కోరారు. సమావేశంలో ఎంపీడీవో మన్సూర్ నాయక్, ఏఈ లావణ్య, ఆర్ఐలు గోపాలకృష్ణ, మన్సూర్అలి, పంచాయతీ కార్యదర్శి ఎలక ఉమారెడ్డి రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ




## ప్రత్యేక లోక్ అదాలత్

*నడిగూడెం, నవంబర్ 11, ప్రభాతవార్త*
:ఈనెల 15న నిర్వహించే ప్రత్యేక లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై అజయ్ కుమార్ కోరారు. రాజీ పడదగిన కేసులు, క్రిమినల్ కాంపౌండ బుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్, రోడ్డు నిబంధనల ఉల్లంఘన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించినవి, బ్యాంకు రికవరీ, విద్యుత్ చోరీ, చెక్ బౌన్స్ తదితర కేసులకు సంబంధించి ఇరుపక్షాలు ప్రత్యేక లోక్ అదాలత్ లో రాజీపడవచ్చు అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ కోరారు.

## విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించాలి



*కోదాడ, నవంబర్ 11 ప్రభాతవార్త:*
విద్యార్థులు తాము ఎంచుకున్న క్రీడలలో జాతీయ స్థాయిలో రాణించాలని మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్ అన్నారు. మంగళవారం కోదాడ బాలికల ఉన్నత పాఠశాలలో ది కోదాడ వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివిధ క్రీడల్లో రాణించిన క్రీడాకారుల సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం శాలువలు, మెమెంటోల తో సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బి సుశీల భాయ్, పీఇటి నీరజ, అధ్యాపకులు మందా శ్రీనివాస్, మాతంగి సైదులు, ఎం కళ్యాణ్ బాబు, జాతీయ వాలీబాల్ క్రీడాకారులు పంది కళ్యాణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాజీ మార్గమే రాజమార్గం

*మునగాల, నవంబర్ 11, ప్రభాతవార్త*
:రాజీ మార్గమే రాజ మార్గమని, సమన్యాయం సత్వర పరిష్కారం అవుతుందని మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఈ నెల 15 న కోదాడ కోర్టు నందు నిర్వహించే స్పెషల్ లోక్ అదాలత్ ను కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమయాన్ని, డబ్బులను ఆదా చేసుకోవాలని, కక్ష కారుణ్యాలతో ఏమీ సాధించలేమన్నారు. రాజీ పడితే ఇద్దరూ గెలిచినట్లేనని తెలిపారు. కొట్టుకుంటే ఒకరే గెలుస్తారని, రాజీ పడితే ఇద్దరు గెలుస్తారన్నారు. జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబ పరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, చెక్ బౌన్స్ కేసులలో కక్షి దారులు రాజీ పడాలని సూచించారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పట్టణంలో విస్తృత పోలీసు తనిఖీలు

*కోదాడ, నవంబర్ 11, ప్రభాతవార్త :*
డిల్లీలో జరిగిన బాంబు పేలుళ్ల నేపథ్యంలో జిల్లాలో పోలీసు శాఖ భద్రత చర్యల్లో భాగంగా కోదాడ పట్టణంలో జిల్లా పోలీస్ భద్రతా విభాగం పోలీసులు మంగళవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా పౌరుల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తూ తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసు లు . బస్టాండ్, కూరగాయల మార్కెట్, షాపింగ్ మాల్స్ వద్ద విస్తృత తనిఖీలు నిర్వహించారు. బస్సులు నిలుపు ప్రాంగణాలను, దుకాణాలు, బస్సులు, ప్రయాణికుల లగేజీ అనుమానిత వ్యక్తులను తనిఖీ చేశారు. పట్టణంలో మెరుగైన భద్రత కల్పించడం, డ్రగ్స్, గంజాయి లాంటి మాదకద్రవ్యాలు, నిషేధిత పదార్థాల అక్రమ రవాణా నిరోధించడం, కొత్త వ్యక్తుల కదలికలు నివారణ కోసం విస్తృతమైన తనిఖీలు నిర్వహించారు. గుర్తింపు నిర్ధారణ లేని వ్యక్తులకు, అనుమానితులకు లాడ్జ్ ల నందు వసతి ఇవ్వవద్దని కోరారు.

# ప్రతి విద్యార్థి గుణాత్మక విద్యను అందించాలి

త్రిపురారం, నవంబర్ 11. ప్రభాతవార్త:.

ప్రత్యేకమైన ప్రణాళికతో చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతి విద్యార్థికి గుణాత్మక విద్యను అందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి అన్నారు. మంగళవారం మండలంలోని పలు పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పెద్దదేవులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, కంప సాగర్ ఆదర్శ పాఠశాల, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల సబ్జెక్టు వారీగా పరిశీలించి ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అన్ని సబ్జెక్టులలో అన్ని నైపుణ్యాల సాధించే విధంగా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని పదవ తరగతి విద్యార్థులకు ఉదయం సాయంత్రం జరిగే ప్రత్యేక తరగతులలో అందరూ



సకాలంలో హాజరయ్యే విధంగా చూడాలన్నారు. పదవ తరగతి వార్షిక పరీక్ష ఫలితాల్లో మంచి ఫలితాలు సాధించేందుకు ప్రతి విద్యార్థి తల్లిదండ్రులతో మాట్లాడి వారు విధిగా ప్రతిరోజు పాఠశాలకు హాజరయ్యేలా చూడాలన్నారు. చదువులు వెనుకబడిన వారిని ప్రోత్సహించి మంచి పురోగతిని సాధించాలన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష ఫలితాలలో శాతం తగ్గుతలపై సమీక్ష నిర్వహించి మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు మంచి ఉత్తీర్ణత శాతం సాధించే విధంగా పలు సూచనలు చేశారు. పాఠ్యప్రణాళిక, కాల్ అకాడమీ క్లాసెస్ తదితరములను సమీక్షి ంచారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన పథకంలో ప్రభుత్వ నిర్దిష్ట మెనూ ప్రకారం విద్యార్థులకు సరిపడా పోషక విలువలతో కూడిన బలవర్ధ క మైన ఆహారాన్ని అందించాలన్నారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో పదవ తరగతి విద్యార్థినిలతో ముఖాముఖి నిర్వహించి ప్రతి విద్యార్థిని కూడా మంచి మార్కులు సాధించేలా ఉపాధ్యాయులు అవసరమైన శిక్షణ ఇవ్వాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేలా తల్లిదండ్రులతో మాట్లాడాలన్నారు. ప్రతి విద్యార్థి ఇష్టంగా చదివేల కృషి చేయడంతో పాటు అన్ని సబ్జెక్టులలో మంచి మార్కులు సాధించేలా కృషి చేయాలన్నారు. ఆయన వెంట మండల విద్యాధికారి రమావత్ రవి నాయక్, ప్రిన్సిపల్ మలికంటి వెంకటేశ్వర్లు, ప్రత్యేక అధికారి విజయలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, మల్లారెడ్డి, సైదులు

# గురుకులంలో ప్రారంభమైన జిల్లా స్థాయి క్రీడలు..

**పాఠశాలలో మరిన్ని మౌళిక వసతులు కల్పిస్తాం.. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

హాలియా (నాగార్జునసాగర్) ప్రభాతవార్త నవంబర్ 11

విద్యార్థులు జిల్లా స్థాయితో పాటు రాష్ట్రస్థాయిలో కూడా విజయం సాధించి బహుమతులు సాధించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.నందికొండ మున్సిపాలిటీలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో పాఠశాల మంగళవారం ప్రారంభమైన అండర్ 14, 19!!!జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ క్రీడాజ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు ˇవిద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించి శాంతికపోతాన్ని ఎగురవేశారు. ఆమె!! మాట్లాడుతూ విద్యార్థులు జిల్లా స్థాయితో పాటు రాష్ట్రస్థాయిలో కూడా బహుమతులు సాధించాలని అన్నారు. పాఠశాలలో మరిన్ని మౌలిక వసతులు కల్పిస్తానని



తను ఇప్పటివరకు బాలికల పాఠశాలలను మాత్రమే సందర్శించానని ఇక్కడి వాతావరణం చూసిన తర్వాత ఇకనుంచి బాలుర పాఠశాలలను కూడా సందర్శిస్తానని అన్నారు విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో బహుమతులు సాధిస్తే తమ క్యాంప్ ఆఫీసులో విందును ఏర్పాటు చేస్తానని క్రీడల్లో రాణించిన వారు భవిష్యత్‌లో అన్ని రంగాల్లో రాణిస్తారని, ఉదాహరణగా తెలుగు రాష్ట్రాల్లోని క్రీడాకా రులు వీవీఎస్ లక్ష్మణ్, మహమ్మద్ అజారుద్దీన్, తిలక్ వర్మలను చెపుతూ విద్యార్థులను



ప్రోత్సహించారు.అందుకు ప్రతి ఒక్క విద్యార్థి క్రీడలపై మక్కువ పెంచుకుని ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో!!!హౌసింగ్ పీడీ రాజశేఖర్!!!ప్రాంతీయ సమన్వయ అధికారి స్వప్న, ఎంఈఓ తరి రాము, డిప్యూటీ తహసిల్దార్ శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ వేణు,!!! ప్రిన్సిపల్ రాజశేఖర్,!!!తుమ్మడం బీసీ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపల్ భవాని!!!సాగర్ ఎస్ఐ ముత్తయ్య ఆర్ ఐ దండ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి : కలెక్టర్

పెద్దవూర నవంబర్ 11 ప్రభాతవార్త

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని కలెక్టరు ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం పీఏసీఎస్ దాన్యం కొనుగోలు కేంద్రం ను పరిశీలించి మాట్లాడారు. రైతుల పొలం వద్ద నుంచే ధాన్యం కొనుగోలు చేసి నేరుగా మిల్లులకు తరలించిన ఘటనపై మిర్యాలగూడ మండలం ఆలగడప, అవంతిపురంలో ఇద్దరి వ్యవసాయ విస్తరణ అధికారులను సస్పెండ్ చేశామని గుర్తు చేశారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల్లో



రైతులు ఇబ్బందులు పడకుండా అన్ని వసతులు కల్పించాలన్నారు. ఎన్ని క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశారని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. వాతావరణం అనుకూలిస్తున్న నేపథ్యం లో తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని ˉవ్యవసాయ శాఖ అధికారి సందీప్ రెడ్డిని ఆదేశించారు. .రైతులను ఇబ్బందు లకు గురి చేస్తే చర్యలు తప్పవని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమం లో మండల ప్రత్యేక అధికారి రాజ్ కుమార్,ఇంచార్జి తహసీల్దార్ శ్రీదేవి,మండల వ్యవసాయాధికారి సందీప్ రెడ్డి,ఆర్ ఐ దండ శ్రీనివాస్ రెడ్డి, పీఏసీఎస్ ఛైర్మెన్ గుంటుక వెంకట్ రెడ్డి,ఏఈఓ మధుకర్,కోట అంజి, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్ల పంపిణీ

హుజూర్ నగర్ రూరల్, ప్రభాతవార్త :

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలం శ్రీనివాసపురం గ్రామంలోని కబడ్డి క్రీడాకారులకు గ్రామానికి చెందిన ఎన్ ఆర్ ఐ యలమంచిలి శ్రీనివాస చౌదరి రూ 20 వేల విలువైన క్రీడా దుస్తులు ,కిట్లు పంపిణీ చేశారు. మంగళవారం గ్రామంలోని కబడ్డీ మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్రీడాకారులతో కబడ్డీ ఆడి ఉత్సాహపరిచారు . వారితో మాట్లాడుతూ మండల , జిల్లా, రాష్ట్ర స్థాయి కబడ్డీ



చాంపియన్‌షిప్ టోర్నీల లో పాల్గొని విజేతలయి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. వ్యాపార రీత్యా విదేశాల్లో ఉన్నా పుట్టి పెరిగిన గడ్డ పై అభిమానంతో గ్రామం తో పాటు చుట్టూ ఉన్న గ్రామాల్లో అనేక అభివృద్ధి



కార్యక్రమాలకు సహకరిస్తున్న ఎన్ ఆర్ ఐ శ్రీనివాస చౌదరి ని పలువురు ప్రశంసించారు . కార్యక్రమంలో కబడ్డీ సీనియర్ కోచ్ తురక రమేష్ ,కట్టా సతీషు, కట్టా శ్రీను ,శాఖమూరి పాపారావు , జింకల వీరాంజి,జింకల వీరబాబు ,రచ్చా వెంకటేశ్ ,కాసాని నరేష్ ,జింకల గంగరాజు, కబడ్డీ క్రీడాకారులు , పాల్గొన్నారు .




# వ్యాధుల బారిన పడకుండా పశు సంపదను కాపాడుకోవాలి.

త్రిపురారం, నవంబర్ 11. ప్రభాతవార్త:.



వ్యవసాయ అనుబంధ రంగాల్లో ప్రధానమైన పశుసంపద వ్యాధుల బారిన పడకుండా ముందస్తుగా టీకాలు వేయించుకొని వాటిని సంరక్షి ంచుకోవాలని జిల్లా పశు వైద్య !! పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జి వి రమేష్ అన్నారు. గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని అంజన పల్లి, కామారెడ్డి గూడెం లో వేసిన టీకా కరణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశుసంపదకు సోకే సీజనల్ వ్యాధుల నివారణకు పశు వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏ శిబిరాలలో 18 ఆవులకు 321 గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు పశువైద్యాధికారులు డాక్టర్ చందూరి నాగేంద్ర, సంకల మద్ది శశికళ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సయ్యద్ అసిమ్, రామకోటి, కృష్ణ, గోపాలమిత్రలు సైదులు, అశోక్ తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు

పెద్దవూర నవంబర్ 11 ప్రభాత వార్త



రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్ర మా దా ల ను ని నివారించవచ్చు అని ఎస్ ఐ వై. ప్రసాద్ అ న్నారు. నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు, మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజ్ పరిధిలో సాగర్ సిఐ శీను నాయక్ పర్యవేక్షణలో మంగళవారం పెద్దవూర మండలం గర్నెకుంట గ్రామంలో రోడ్డు ప్రమాదాలపై అవగాహన సదస్సు డీటీఆర్బి జాగృతి పోలీస్ కళాబృందం నల్లగొండ జిల్లా వారి సమక్షంలో నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు మిషన్ త్రిబుల్ ఆర్ ద్వారా రోడ్డు భద్రతా నియమాలు జాగ్రత్తలు, రూల్స్ రోడ్డు ప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి గ్రామ ప్రజలకు తెలియజేశారు. సైబర్ నేరాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సోషల్ మీడియా పై జాగ్రత్తలు, మిషన్ పరివర్తన లో భాగంగా గంజాయి డ్రగ్స్ పై అవగాహన, భ్రూణ హత్యల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు 100 కాల్ ప్రాముఖ్యత, సిపిఆర్ యొక్క ప్రాముఖ్యత గురించి ప్రముఖ డాక్టర్, వారి సిబ్బంది సిపిఆర్ చేసి ప్రజలకు వివరించారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో తేజస్విని ప్రతిభ

నిడమనూరు ప్రభాతవార్త నవంబర్11




భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్వహించిన 69వ ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో నిడమనూరు మండలంలోని ఎర్రబెల్లి జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన విద్యార్థిని కొండ తేజస్విని చక్కటి ప్రతిభ కనబరిచినట్లు ప్రధానోపాధ్యాయురాలు వాసంతి తెలిపారు. తేజస్విని దేశీయ స్థాయిలో స్థాయిలో ఆడాలని కొనియాడారు. ఈనెల భద్రాద్రి కొత్తగూడెం లో నిర్వహించిన రాష్ట్రస్థాయి 69వ ఎస్ జి ఎఫ్ 17 సంవత్సరాల బాలికలవిభాగంలో విద్యార్థిని రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ ఆమెకనబరిచినందుకు ఆమెకు షీల్డ్ మెమెంటో బహుకరించారు. ఆమె సాధించడం పట్ల మంగళవారం ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామ ప్రజలు, సంతోషం వ్యక్తం చేస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలోవట్టే రాములు, ఎండీ. షరీఫ్, మల్లారెడ్డి, శోభారాణి, సత్యనారాయణ, గణేష్, యాదగిరి, వజ్జ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పౌరుల భద్రత కోసం పోలీసుల విస్తృత తనిఖీ



హుజూర్ నగర్ క్రైమ్, నవంబర్11, ప్రభాతవార్త :

దేశ రాజధాని ఢిల్లీలో బాంబు పేలుళ్ల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు భద్రత చర్యలు తీసుకుంటున్నట్లు సి ఐ చరమంద రాజు అన్నారు . జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు మంగళవారం హుజూర్ నగర్ లో ని పాత బస్ స్టాండ్ లో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా పౌరుల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తూ ఈ తనిఖీలు చేపట్టారు . డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు తనిఖీలు చేపట్టింది. పాత బస్టాండ్ కార్గో సెంటర్ లోని పార్సెల్ లు , బస్సులు, ప్రయాణికుల లగేజీ, అనుమానిత వ్యక్తులను తనిఖీ చేశారు. తనికీల్లో అర్ ఎస్ ఐ అన్వర్ , ఏ అర్ సిబ్బంది పాల్గొన్నారు

## ఎస్ఐ రవీందర్ కు సన్మానం

నేరేడుచర్ల నవంబర్ 11 ప్రభాతవార్త



వృత్తిపట్ల నిబద్ధతను పాటిస్తూ ధైర్య సాహసాలతో ఇటీవల నేరేడుచర్ల మండలం సోమప్ప దేవాలయం సమీపంలో ముసి నదిలో గల్లంతైన బాలిక మృతదేహాన్ని స్వయంగా నదిలోకి దిగి వెలికి తీసి ఎస్ఐ రవీందర్ ను సోమవారం పట్టణానికి చెందిన రమావత్ పాండు నాయక్, దేవులపల్లి శంకరాచారి, చింతమల్ల సైదులు, నాగార్జున స్వామి లు మంగళవారం శాలువాలతో జ్ఞాపకతో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదవశాత్తు మూసీ నదిలో పడి మృతి చెందిన సోమవరం గ్రామానికి చెందిన బాలిక సుస్మిత మృతదేహాన్ని అత్యంత ధైర్య సాహసాలు ప్రదర్శిస్తూ ఏటికి ఎదురీదుతూ శవాన్ని ఒడ్డుకు చేర్చడంలో ఎస్సై రవీందర్ చూపిన చొరవ ప్రశంసనీయమని కొనియాడారు.

## ఘనంగా కార్తీక దీపోత్సవం



నడిగూడెం, నవంబర్ 11, ప్రభాతవార్త :

స్థానిక శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో కార్తీక దీపోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం రాత్రి ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున దీపాలను వెలిగించారు. కార్తీక మాసంలో దీపానికి అత్యంత ప్రాధాన్యత సంతరించుకోవడంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులు భగవంతుడు కృపకు పాత్రులయ్యారు. ఆలయ అర్చకులు రాజశేఖర్ శర్మ ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆలయ ప్రాంగణం అంతా దీపాలంకరణలో నిండిపోయింది. పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. దీపోత్సవంలో పాల్గొన్నారు

## ఆజాద్ దేశానికి చేసిన సేవ గొప్పది

హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 11, ప్రభాతవార్త:




భారతదేశ స్వాతంత్రానికి విద్యాభివృద్ధికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలు గొప్పవని టిజె ఏ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ఎస్కె సైదా అన్నారు. మంగళవారం టి జేఏ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతి ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమా లలు వేసి జర్నలిస్టులు ఘనంగా నివాళుల ర్పించారు. విద్యాపరంగా ఎన్నో సంస్కరణ లు తీసుకొచ్చి దేశాన్ని అభివృద్ధి లో నడిపించిన గొప్ప జాతీయ నాయకుడు, కవి, రచయిత అభ్యుదయ వాది, విద్యావంత డు అబుల్ కలాం ఆజాద్ అన్నా రు. ఆయన జయంతిని కేంద్ర ప్రభుత్వం జాతీయ విద్యా దినో త్సవంగా నిర్వహించటం ఎంతో గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో టీజేఏ కమిటీ సభ్యులు కొత్తపల్లి మధుసూదన్ కొల్లోజు నాగేంద్రచారి, బయ్యార పు రవీంద్ర, భీమ పంగు వెంకటే శ్వర్లు తదితర జర్నలిస్టులు పా ల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



చండూరు రూరల్ 11 నవంబర్, ప్రభాతవార్త :

మండలంలో గల చామ ల పల్లి గ్రామంలో కలకొండ పెద్ద యాలాద్రి తండ్రి రామయ్య సోమవారం మరణించారు . వారి కుటుంబాన్ని మంగళవారం చామలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ముడిగే ఎర్రన్న యాదవ్ పరామర్శించి తక్షణమే 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వడ్డె శేఖర్ రెడ్డి , మాజీ ఉపసర్పంచ్ కాటం శ్రీను , గ్రామ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుండెల ప్రతాప్, వై సెల్ గుండెల శ్రవణ్, మజీ గ్రామ శాఖ అధ్యక్షులు కలకొండ వెంకటయ్య ,అలిచేటి యాదయ్య, కాలకొండ చంద్రయ్య పాల్గొన్నారు.

## డి ఈ ను కలిసిన బీసీ సంఘం నూతన కార్యవర్గం

కొండమల్లేపల్లి, 11 నవంబర్, ప్రభాత వార్త:

ట్రాన్స్కో డి ఈ సిహెచ్ విద్యాసాగర్ ను దేవరకొండ బీసీ సంఘం నూతనంగా ఎన్నికైన డివిజన్ కార్యవర్గం తరువున మంగళవారం డివిజన్ ఆఫీస్ కార్యవర్గం మర్యాదపూర్వక గా కలిశారు. ఇందులో దేవరకొండ డివిజన్ ప్రెసిడెంట్ పెద్దశెట్టి వసంత కుమార్ , దేవరకొండ డివిజన్ సెక్రెటరీ నాతి యాదయ్య ,దేవరకొండ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కాంచనపల్లి సైదులు , దేవరకొండ డివిజన్ కోశాధికారి పాతన బోయి నరేష్ , మరియు గౌరవ అధ్యక్షులు ఎస్ యాదయ్య ,మిరియాల వెంకటపతి , కోట్ల కృష్ణయ్య , నడింపల్లి వేణు కుమార్ , తమ్ముడు బోయిన మల్లేష్ ,దేవరకొండ డివిజన్ లిజనింగ్ , ఆఫీసర్ సాయి కృష్ణ , సిహెచ్ నరేంద్ర , డివిజన్ బాడీలో ఉన్న కార్యవర్గం తోపాటు రెండు సబ్ డివిజన్లో ప్రెసిడెంట్ సెక్రటరీలు , దేవరకొండ డివిజన్లో ఆల్ సెక్షన్ లీడర్లు , బీసీ సంఘం తరవున బీసీ కార్మికులు అందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి డి. ఈ. విద్యాసాగర్ శుభాకాంక్షలు తెలిపారు.

## వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలి

హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 11, ప్రభాతవార్త :



హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో ని 15,16 వార్డుల లో నెలకొన్న పారిశుద్ధ్య అభివృద్ధి సమస్యలను వెంటనే పరిష్కరిం చాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్నం శ్రీనివాసరావు కోరారు. మంగళవారం ఆయా వార్డులకు చెందిన స్థానిక ప్రజల తో కలిసి మున్సిపల్ కమిషనర్ కే. శ్రీనివాసరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ వార్డు ల లో ముస్లిం స్మశాన వాటిక ఈద్గా, మహాప్రస్థానం లకు వెళ్లే ప్రజలు ఈ రహదారి గుండా వెళ్లే రైతు లు ఎన్నో ఇబ్బందులు పడుతు న్నారని అన్నారు. వార్డులలో అనేక వీధుల్లో డ్రైనేజీ, సిసి రోడ్ల నిర్మాణాల ను పూర్తిచేయాలని కోరారు. చిన్న వర్షం వచ్చిన వార్డుల్లో ఉన్న రైస్ మిల్లు ముందు డ్రైనేజీ పొంగి పొర్లి మురుగునీరు బజారు అంతా వ్యాపించి తీవ్రదుర్గంధం తో పాటు మురుగు నీరు స్థానికుల ఇంట్లో చేరి వ్యాధులు రోగాలు వస్తున్నాయి అన్నారు. తక్షణమే తమ సమస్య లను పరిష్కరిం చాలని కోరారు. ఈ కార్యక్రమం లో నక్క నరేష్ గౌడ్, కోలపూడి యోహాను, బత్తుల కృష్ణ, పొను గుపాటి శ్రీదేవి, వడ్లానపు శ్రీను, పొనుగు పాటి మాధవరావు, చిన్నం సురేష్, బంటు శ్రీదేవి, నక్క సుజాత, నక్క శ్రీను, నక్కా శైలజ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప నగర సంకీర్త

హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 11, ప్రభాత వార్త :

కార్తీక మాసం సందర్భంగా మంగళవారం హుజూర్ నగర్ పట్టణంలో 41 రోజు మాల ధరించి దీక్షబూనిన అయ్యప్పలు హరిహర సుతుని నగర సంకీర్తన నిర్వహిం చారు. పండ్ల హుస్సేన్ గురుస్వామి ఆధ్వర్యం లో నగర్ పురవీధుల్లో కోదాడ రోడ్ లో స్థానిక ఆంజనే య స్వామి ఆలయం నుండి పట్టణ శివాలయం వరకు నగర సంకీర్తన కనుల పండువగా జరిగింది.అయ్యప్ప స్వామి ఊరేగింపు ను భక్తులు ప్రత్యేకంగా తిలకించడం తో పాటు కొబ్బరి కాయలను కొట్టి తమ భక్తిని చాటుకున్నారు. దేవతామూర్తుల వేషధారణతో జరిగిన కార్యక్రమం ప్రజల ను ఆకట్టుకుంది.మణికంఠ స్వా ములు,అయ్యప్పలు స్వామివారి సేవలో పాల్గొని భక్తి పాటలకు నృత్యాలతో అయ్యప్ప నామ స్మరణతో మార్మోగించారు. ఈ కార్యక్రమ లోసి. ఎస్.సురేంద్ర గు రు స్వామి, వెంకటనారా యణ గురుస్వామి,గొట్టె రాము గురు స్వామి, పెండ్యాల నాగేందర్, అట్లూరి హరిబాబు స్వామి సంపంగి నర్సింహ స్వామి, పుల్ల య్య గురుస్వామి, గురులింగం స్వామి, చిట్టిప్రోలు నాగేశ్వర రా వు స్వామి, శివ స్వాములు గొట్టె కిరణ్ స్వామి, జక్కుల నరేందర్ స్వామి లు పాల్గొ ని విజయవంతం చేశారు.




## శంకర్ కుటుంబానికి కర్నాటి ఆర్థిక సాయం

గట్టుప్పల్, ప్రభాతవార్త నవంబర్ 11:



గట్టుప్పల గ్రామానికి చెందిన పగిళ్ల శంకర్ అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులకు మాజీ జడ్పిటిసి కర్నాటి వెంకటేశం గ్రాగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం అంత్యక్రియల నిమిత్తం రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంకర్ మరణం గ్రామానికి తీరని లోటు అని పేర్కొన్నారు. కష్టసమయంలో ఇలాంటి కుటుంబాలకు తోడుగా ఉండటం మనందరి బాధ్యత అని అన్నారు.

## లింగయ్యకు శ్రీశైలం గౌడ్ రూ.50 వేలు ఆర్థిక సాయం



గట్టుప్పల్ ప్రభాతవార్త

ధర్మతండాకు చెందిన కరెంటోతూ లింగయ్యకు రెండు కిడ్నీలు చెడిపోవడంతో ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. తేరటుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ శ్రీ వీరమళ్ళ శ్రీశైలం గౌడ్ మానవత్వాన్ని చాటుకున్నారు. లింగయ్య కుటుంబాన్ని పరామర్శించి, వారి ఆర్థిక ఇబ్బందులను అర్థం చేసుకుని తన వంతు సహాయంగా రూ.50,000/ నగదు అందజేశారు.ఆయన చేసిన ఈ సాయం గ్రామ ప్రజలు ప్రశంసలతో ముంచెత్తారు. "అనారోగ్యంతో బాధపడుతున్న లింగయ్య కుటుంబానికి ఇది ఎంతో తోడ్పాటు అవుతుంది" అని స్థానికులు అభినందించారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికైన గాంధీజీ విద్యార్థులు



చండూరు, 11 నవంబర్, ప్రభాతవార్త :

నల్లగొండ ఇండోర్ స్టేడియంలో ఈనెల 7న నిర్వహించిన 69వ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎస్ జి ఎఫ్ అండర్ 14, అండర్ 17 బాల బాలికల కరాటే పోటీలలో గాంధీజీ విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొని ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ కరాటే పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గాంధీజీ విద్యాసంస్థలలో మంగళవారం ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో చండూరు ఎస్సై నర్సింగ్ వెంకన్న గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులను శాలువాలు, మెమొంటోలతో సత్కరించి, అభినందించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో స్వీయ రక్షణ కోసం విద్యార్థులు ముఖ్యంగా బాలికలు కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ పొందడం చాలా అవసరం అన్నారు. రాష్ట్ర స్థాయిలోనూ విద్యార్థులు ప్రతిభ చూపి, జాతీయ స్థాయికి వెళ్లి విజయం సాధించి చదివిన పాఠశాలకు, పుట్టిన ఊరుకు, కన్న తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు. సైబర్ క్రైమ్, రోడ్డు భద్రత, మహిళల భద్రతలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికైన వారిలో ఎం. శ్రీనిధి (అండర్ 17), గోపీలత (అండర్17) ఎం చక్రధర్ (అండర్ 14)లు,అదేవిధంగా సిల్వర్ మెడల్ సాధించిన టి.అన్నవరం (అండర్17) సి.హెచ్. విష్ణు (అండర్17) పి.సహస్ర (అండర్14) లు సన్మానం పొందిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, కరాటే కోచ్ శ్రీధర్ సాగర్,ప్రిన్సిపల్స్ భార్గవ్, పులిపాటి రాధిక, పిశాటి సాయిరాం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తాటికల్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు అన్నదానం

**నకిరేకల్. ప్రభాతవార్త. నవంబర్ 11**

ఫ్రీ మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా దాత బి విజయ్ విఠల్. ప్రయోజన ఫౌండేషన్. నకిరేకల్ నవ్య క్లబ్ వారి సహకారంతో మంగళవారం నాడు .నకిరేకల్ మండలంలోని తాటికల్ పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో సుమారు 150 మంది రైతులకు హమాలీ కార్మికులకు వాహన డ్రైవర్లకు నకిరేకల్ లయన్స్ క్లబ్ నేతృత్వంలో అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు నవ్య క్లబ్ అధ్యక్షురాలు ల్లీ.ఎన్ రమాదేవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నకిరేకల్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రేపాల సతీష్ క్లబ్ వృద్ధాశ్రమం ట్రస్ట్ చైర్మన్ ల్లీ.ఎన్ రామ్మోహన్రావు డాక్టర్



అర్ వీరబ్రహ్మం డిస్టిక్ చైర్మన్లు ల్లీ.డి సూర్య కుమార్ ఎల్లపు రెడ్డి యాదగిరి రెడ్డి నవ్య క్లబ్ కార్యదర్శి ల్లీ.డి పద్మజ నకిరేకల్ లయన్స్ క్లబ్ కార్యదర్శి సూర్యచంద్రరావు గుండ్లపల్లి నారాయణ ల్లీ.బొల్లం శోభారాణి డెంటిస్ట్ కందాల వేణుగోపాల్ రెడ్డి పిఏసిఎస్ సీఈవో జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు




# నక్కలగండి ప్రాజెక్టును త్వరగతిన పూర్తి చేయాలి

**ముంపు బాధిత కుటుంబంలో 18 ఏళ్ల నిండిన వాళ్లకు నష్టపరిహారం ఇవ్వాలి**

**ప్రాజెక్టులను పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి విఫలం**

**గురుకుల పాఠశాలలోని విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**









**దేవరకొండ (పెద్ద అడిశర్లపల్లి) ॥ నవంబర్ ప్రభాతవార్త:** దేవరకొండ నియోజకవర్గంలో ఎస్ ఎల్ బి సి ప్రాజెక్ట్ పనులను పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందినదని తెలంగాణ జాగృతి అధ్యక్షు రాలు కల్వకుంట్ల కవిత అన్నారు, మంగళవారం నాడు దేవరకొండ నియోజకవర్గం లోని నక్కల గండి ప్రాజెక్టును, గురుకుల పాఠశాలను ఆమె సందర్శించి అక్కడ సమస్యలను విద్యార్థుల ద్వారా తెలుసుకోవడం జరిగింది, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేవరకొండ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అన్ని వసతులను ఏర్పాటు చేయకుండా సమస్యల వలయంలో గురుకుల పాఠశాలను వదిలేయడం చాలా బాధాకరమని ఆమె అన్నారు, ఇటీవల కురిసిన వర్షాల కారణంగా పాఠశాలలోకి మోకాళ్ళ లోతు నీళ్లు రావడం తో విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్న సంఘటన దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా అన్ని వసతులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరడంతో పాటు ఆమె డిమాండ్ చేశారు, అనంతరం నక్కల గండి ప్రాజెక్టు సందర్శించి అక్కడి రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోని నిర్వాసితులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు,ఎన్టీఆర్ హయాంలో రూపకల్పన చేసిన ఎస్ఎల్ బీసీ ఆధారంగా నక్కల గండి ప్రాజెక్ట్ కట్టాలని నిర్ణయించారు. 2009లో రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం 545 కోట్లతో ప్రాజెక్ట్ ప్రణాళిక సిద్ధం చేసింది. అప్పటికీ తెలంగాణ ఉద్యమం సాగుతుండటంతో పనులు జరగలేదు.తెలంగాణ వచ్చే వరకు కూడా ఎస్ఎల్ బీసీ ప్రాజెక్ట్ పనులు నత్తనడకన సాగాయి. తెలంగాణ వచ్చాక 8 కిలోమీటర్ల వరకు టన్నెల్ తవ్వే ప్రయత్నం జరిగింది. కానీ సాంకేతిక కారణాలతో ప్రాజెక్ట్ పనులను ఆపాల్సి వచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సాంకేతిక లోపాలను పట్టించుకోలేదు. దాంతో పెద్ద ప్రమాదం జరిగి ఎనిమిది మంది చనిపోయారు. ఇప్పటికి నక్కల గండి సహా మరో రెండు తాండాల ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారు. ఈ ప్రభుత్వం ఎస్ఎల్ బీసీని ఎప్పుడు పూర్తి చేస్తుందో చెప్పాలి ఆమె డిమాండ్ చేశారు, కాంట్రాక్ట్ కూడా మంత్రి పొంగులేటికి చెందిన సంస్థలే ఆమె అన్నారు,పనులు ఏ మాత్రం నాణ్యతతో చేయటం లేదని ప్రజలు ఆమెకు తెలియజేశారు. నాణ్యత లోపం కారణంగా చిన్న వరదకే జాలు వారుతోంది. కాంట్రాక్టర్లు అసలు సరిగా పనులు చేయటం లేదు. 2007 నాడే భూములు తీసుకున్నారు. కానీ ఇప్పటికీ చాలా మందికి బాధిత కుటుంబాలకు సరైన పరిహారం అందలేదని రైతులకు తమ గోస ను వెళ్లగొచ్చుకున్నారు,18 ఏళ్లు నిండిన వాళ్లకు కూడా ప్రభుత్వం పరిహారం ఇవ్వాలి. అప్పట్లో గజం 70 రూపాయలు అని లెక్క గట్టారు. కానీ ఇప్పుడు రేట్లు భారీగా పెరిగాయి. ఇప్పుడు రెండు లక్షలు ఇస్తామని అంటున్నారు. ఆ రేటుకే ఇళ్లను ఇవ్వాలని బెదిరిస్తున్నారు.అందుకు ఇక్కడి ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించేది లేదని చెబుతున్నారు.రైతుల విషయంలో ప్రభుత్వానికి ఎందుకు పట్టి లేదు. ఎస్ఎల్ బీసీ టన్నెల్ పూర్తి అయ్యే వరకు కూడా రైతుల పొలాలకు అన్ని ప్రయోజనాలు అందించాలి. మార్పు అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏమీ చేస్తోంది. ఇక్కడి ఎమ్మెల్యే వచ్చి ప్రజల దయనీయ పరిస్థితిని చూడాలి ఆమె అన్నారు,నక్కల గండి ప్రాజెక్ట్ కోసం 2300 ఎకరాలు భూమిని సేకరించారు. మరో 700 ఎకరాలు అటవీ భూమి సేకరించాల్సి ఉంది. ఇప్పటి వరకు అటవీ భూమిని ప్రభుత్వానికి ఇవ్వలేదు. టన్నెల్ పనులు పూర్తి కాలేదు. అటవీ భూమి ఇప్పటి వరకు ఇవ్వలేదు. టన్నెల్ పనులు ఎన్నటికీ పూర్తి చేస్తారో చెప్పాలి.ప్రాజెక్ట్ అయ్యే వరకు రైతుల భూములకు మామూలు రైతుల ఇచ్చినట్లుగానే ప్రయోజనాలు ఇవ్వాలి. ఈ ప్రాంత ప్రజల సమస్యలపై సీఎం గారిని, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారిని కలిసి సమస్యలు పరిష్కరించే దిశలో ప్రయత్నం చేస్తానని ఆమె అన్నారు, ఈ కార్యక్రమంలో లకుమారం మల్లయ్య, నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రెగ్యులర్ తహసిల్దారును నియమించాలి

**చిట్యాల, నవంబర్ 11, ప్రభాతవార్త**

తహసిల్దార్ కార్యాలయంలో రెగ్యులర్ తహసిల్దార్ ను తక్షణమే నియమించాలని భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకుడు, తెలంగాణ మలిదశ ఉద్యమ నేత చికిలం మెట్ల అశోక్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గత 45 రోజుల క్రితం తహసిల్దారు సస్పెండ్ అయిన తర్వాత ఇప్పటివరకు రెగ్యులర్ తహసిల్దారును నియమించకపోవడంతో చిట్యాల పట్టణ, మండల ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు.

## బేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమం

**చిట్యాల, నవంబర్ 11, ప్రభాతవార్త**



చిట్యాల పట్టణంలోని గ్రీన్ గ్రోవ్ స్కూల్, లిటిల్ ఫ్లవర్ స్కూల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బుధవారం బేటీ బచావో - బేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ లావణ్యకుమారీ మాట్లాడుతూ సమాజంలో ఆడపిల్లల భద్రత, విద్య, సన్మానం అందరికీ ప్రధాన బాధ్యత అని తెలిపారు. శిశు విక్రయాలు, ఆడపిల్లలపై వివక్షత, బాల్యవివాహాలు, అక్రమ దత్తత వంటి సమస్యలపై ప్రజల్లో అవగాహన అవసరమని ఆమె అన్నారు.ఆడపిల్లలకు ఎలాంటి ఆపద వచ్చినా వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ వెంకటమ్మ, లిటిల్ ఫ్లవర్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రకాష్, గ్రీన్ గ్రోవ్ స్కూల్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, అంగన్వాడీ టీచర్లు దాడి అరుణ, అపర్ణ, బుజ్జమ్మ, మమత తదితరులు పాల్గొన్నారు

## రైస్ మిల్లు ఆకస్మిక తనిఖీ.

**చిట్యాల, నవంబర్ 11, ప్రభాతవార్త**



చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర రైస్ మిల్లును మంగళవారం అడిషనల్ జిల్లా కలెక్టర్ శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు పిఎసిఎస్ సెంటర్ నుంచి కొనుగోలు చేసిన దాన్యంలో రైస్ మిల్లు వద్ద త్వరగా అన్లోడింగ్ చేయాలని ఆయన రైస్ మిల్లర్స్ కు సూచించారు. అనంతరం ఆయన పిఎసిఎస్ సెంటర్ ను తనిఖీ చేసి రైతుల ఇబ్బందులు కొనుగోళ్లలోని సమస్యలను ఆయన నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన చిట్యాల తాసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో సమావేశమయ్యారు . ఈ కార్యక్రమంలో ఆర్డిఓ అశోక్ రెడ్డి, ఇన్చార్జి తహసిల్దార్ విజయ , ఆర్ ఐ లు జానీ పాషా, అమర్నాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అధికారులకు ఆదేశాలు

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ. ప్రభాతవార్త .నవంబర్ ॥** మంగళవారం ఆమె ధాన్యం సేకరణ పై సంబంధిత శాఖల అధికారులు, తహసిల్దార్లు , మండల వ్యవసాయ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా యంత్రాంగం ధాన్యం సేకరణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, నవంబర్ తోపాటు, డిసెంబర్ మొదటి వారం వరకు జిల్లాలో కొనుగోలు కేంద్రాలకు పెద్ద ఎత్తున ధాన్యం వచ్చేందుకు అవకాశం ఉన్నందున దీనిని దృష్టిలో ఉంచుకొని ధాన్యం సేకరణ లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని అన్నారు. ధాన్యం సేకరణలో అక్రమాలకు పాల్పడిన, నిరక్ష్యం వహించిన కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ప్రత్యేకించి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలు పూర్తి అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని తక్షణమే తేమశాతాన్ని పరిశీలించి 17!! తేమ వచ్చిన వెంటనే తాలు,తరుగు వంటివి లేకుండా నాణ్యత ప్రమాణాలతో ఉంటే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలన్నారు. ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లలో ఏలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలని, ప్రత్యేకించి ధాన్యం వర్షానికి తడవకుండా టార్పాలిన్లు, తూకం వేసే యంత్రాలు అన్నింటిని సంసిద్ధం చేసుకోవాలని, లారీలు ,హమాలీల కొరత ఉంటే తక్షణమే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అంతేకాక మిల్లుల వద్ద కూడా మిల్లర్లు వచ్చిన ధాన్యాన్ని వెంటనే అన్లోడ్ చేసుకోవాలని, స్థలం ,హమాలీల సాకుతో, తాలు,తరుగు పేరుతో ఎలాంటి కోతలు విధించకూడదని, ఎవరైనా ఈ విషయంలో నిరక్ష ్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంబంధిత మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు ధాన్యం సేకరణ పట్ల పూర్తి అప్రమత్తంగా ఉండాలని, ట్రక్ సీట్ల జారీ, తూకం, నాణ్యత ప్రమాణాల ధృవపత్రాలు జారీ విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే శ్రీనివాస్ దాన్యం సేకరణకకు సంబంధించి సూచనలను జారీ చేశారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, ఆర్డీవోలు అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి, డి.ఎస్.ఓ వెంకటేష్,పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ,డిసిఓ పత్యా నాయక్ ,డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, తదితరులు మాట్లాడారు. ఈ టెలి కాన్ఫరెన్స్ కు తహసిల్దార్లు, మండల వ్యవసాయ అధికారులు హాజరయ్యారు.

# మోలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

### భారత స్వాతంత్ర సమరయోధుడు, బహుభాషా కోవిదుడు, దేశ విద్యారంగ పురోభివృద్ధికి కృషిచేసిన మోలానా అబుల్ కలాం ఆజాద్ స్ఫూర్తితో ముందుకెళ్లాలి



**నల్గొండ .ప్రభాతవార్త. నవంబర్ ॥** భారత దేశ మొదటి విద్యా శాఖ మంత్రి, మైనార్టీల అభివృద్ధికి ఎంతో కృషిచేసిన మోలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి,మరియు జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన మోలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మోలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన మోలానా అబుల్ కలాం ఆజాద్ దేశ విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని, ఆయన సమయం లోనే ఐఐటి వంటి అత్యున్నత విద్యా సంస్థలను స్థాపించడం జరిగిందని తెలిపారు. అంతేకాక ఆయన భారతరత్న గ్రహీత అని,సకల భాషా కోవిదుడని, అరబిక్, ఇంగ్లీష్ ,ఉర్దూ, హిందీ, పర్షియా,బెంగాలీ వంటి భాషలలో మంచి ప్రావీణ్యం సంపాదించారని తెలిపారు. అందరితో సౌమ్యంగా మాట్లాడుతూ మృదుస్వభావిగా పేరుపొందారని, మైనార్టీల సంక్షేమానికి ఎంతో కృషి చేశారని చెప్పారు. వారి ఆశయాల కనుగుణంగా, వారి స్ఫూర్తితో జిల్లాలో విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ఇంచార్జ్ డి ఆర్ ఓ వై. అశోక్ రెడ్డి,జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి విజయేందర్ రెడ్డి,డి ఈ ఓ భిక్షపతి,కలెక్టర్ కార్యా లయ ఏ ఓ మోతీలాల్, మైనారిటీ పెద్దలుడాక్టర్ ఎం ఏ ఖాన్,సయ్యద్ హసన్, ఎం డి సలీం,ఎం ఏ రఫీ,ఉమర్ షరీఫ్,సయ్యద్ జాఫర్, బాబాజియ ఉద్దీన్, మసిఉద్దీన్,అహ్మద్ ఖలీమ్ తదితరులు పాల్గొన్నారు.

# భేటీ బచావో బేటి పడావోపై అవగాహన

కట్టంగూర్, నవంబర్ 11, ప్రభాతవార్త,





బాల్య వివాహాలు, శిశు విక్రయాలు చేయరాదని ప్రతి ఒక్క మహిళ అలాగే బాలికలు ఈ విషయంపై అవగాహన కలిగి ఉండాలని మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ సిడిపిఓ అస్రం అంజుమ్ అన్నారు. మంగళవారం స్థానిక కేజీబీవీలో భేటీ బచావో భేటీ బడావో కార్యక్రమములో భాగంగా అంగన్వాడీ సూపర్వైజర్లు శారదారాణి, పద్మావతి, ఆశ్రిత, ఎన్జీవో ఘూన్సీలతో కలిసి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ, అశ్రిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో టీచర్స్ అవగాహన కార్య క్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయరాదని, అలాగే ఆడపిల్లలను అమ్ముకో రాదని అలా చేస్తే చట్టారీత్యా నేరమని పేర్కొన్నారు. ప్రతి ఇంటికి ఈ విషయాన్ని తెలియ పరచాలని ఆమె కోరారు. సమాజంలోని మహిళలు అందరూ అవగాహన కలిగి ఉన్నట్లయితే ఈ ఇలాంటి సంఘటనలు అరికట్టవచ్చని తెలిపారు. బాల్య వివాహాలు వలన జరిగే దుష్ఫలితాలపై వారికి అవగాహన కలిగించే ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ ఘూన్సీ,కేజీబీవీ ఈన్ చార్జి సిహెచ్ శైలజ, కె.స్వప్న, ఉపాధ్యాయులు ఎ.శైలజ, విలసిత, ఉమాశ్రీ, సంతోషి తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీ.

**చిట్యాల, నవంబర్ ॥, ప్రభాతవార్త** చిట్యాల పట్టణ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం వార్షిక తనిఖీని నల్లగొండ డీఎస్పీ కె. శివరాంరెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది విధి నిర్వహణ, కార్యనిర్వహణ పద్ధతులు, రికార్డుల సంరక్షణ, స్టేషన్ శుభ్రత వంటి అంశాలను ఆయన సమీక్షి ంచారు. పోలీసు అధికారులకు తగిన సూచనలు అందించారు.అనంతరం వార్షిక నివేదికలు, కేసుల రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీఐ కె. నాగరాజు, ఎస్ఐ ఎం. రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.






# పామా ఆయిల్ సాగు.. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు

### డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి



**తిప్పర్తి నవంబర్ ॥ ప్రభాతవార్త** తక్కువ పెడబడులతో అధిక లాభాలు అందించి ఆర్థిక ఎదుగుదలకు కారణమయ్యే ఆయిల్ పాము సాగుకు రైతులు ముందుకు రావాలని డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ అన్నారు తిప్పర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పిఏసిఎస్ ఆధ్వర్యంలో రైతులకు పామాయిల్ సాగుపై అవగాహన కల్పించారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతు తెలంగాణ ప్రభుత్వం భారతీయ ఆయిల్ ఫామ్ పరిశోధన సంస్థ వారి సాంకేతిక సహకారంతో అందిస్తున్న సాగు రాయితీ పై రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయిల్ పాము మొక్క కేవలం 20 రూపాయల చొప్పున రైతులకు అందించబడుతుందని అన్నారు. పంట సాగు మరియు ఎరువుల నిమిత్తం ఎకరానికి 4200 చొప్పున నాలుగు సంవత్సరాల పాటు మొత్తం 16,800 ప ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా రైతు ఖాతాలో జమ చేయబడు తుందని తెలిపారు. బిందు సేద్యం ద్వారా అర్హులైన రైతులకు 80 శాతం నుండి 100!! రాయితీ విలువైన బిందు సేద్యం పరికరాలు అందించ బడుతుందని అన్నారు. రైతులు ప్రభుత్వ విచ్చే రాయితీలను సద్వి నియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు. చింతకుంట్ల రవీందర్ రెడ్డి. తిప్పర్తి మండల వ్యవ సాయ అధికారి సన్నీ రాజ్ . పిఏసిఎస్ సీఈవో బిక్షమయ్య. అవినాష్ రెడ్డి .ఉద్యాన శాఖ అధికారులు. సుదర్శన్ రెడ్డి. గుండు శ్రీనివాస్. గుర్రం శ్రీనివాస్ రెడ్డి. వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా స్థాయి క్విజ్‌లో చిన్నకాపర్తి విద్యార్థినిల ప్రతిభ

### విద్యార్థినిలను సన్మానించిన ఎంఈవో సైదానాయక్



**చిట్యాల రూరల్, నవంబర్ ॥, ప్రభాతవార్త :** తెలంగాణ స్కిల్స్, అకాడమిక్ అండ్ ట్రైనింగ్ (టీసాట్), టీఎస్‌జీహెచ్ఎంఏ ఆధ్వర్యంలో వార్షిక విద్యార్థుల పోటీలు 2025లో భాగంగా మంగళవారం నిర్వహించిన జిల్లా స్థాయి ప్రశ్నోత్తర (క్విజ్) పోటీల్లో చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు ప్రతిభ కనబర్చారు. ఈ పోటీలలో హెచ్చు శ్రీవిద్య (పదో తరగతి), వలిగొండ నర్మద (తొమ్మిదో తరగతి) మొదటి స్థానాన్ని సాధించి రాష్ట్ర స్థాయి జీకే పోటీలకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు,మండల విద్యాధికారి పానుగోత్ సైదా నాయక్ విద్యార్థినిలను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర స్థాయిలోనూ విజయం సాధించి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భూపాల్ రెడ్డి, బాలకృష్ణ, నయీముద్దీన్, అశ్రఫ్ అలీ, మాధవి, రేవతి, సాయి బాబా, చంద్రశేఖర్, అబ్దుల్ గఫ్ఫార్, శ్రీలత, నవ్య, శిరీష పాల్గొన్నారు.

## జిల్లాను డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దుదాం

**అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్ రావు**

*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :*

యాదాద్రి భువనగిరి జిల్లా డ్రగ్స్, మత్తు పదార్థాల బారిన పడకుండా సమాజాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిది అని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు.మంగళవారం కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్లో జరిగిన డ్రగ్స్ నిర్మూలన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అధ్యక్షత వహించగా, అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ కృష్ణమూర్తి, వివిధ విద్యాసంస్థల ప్రిన్సిపల్స్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ఉండేందుకు ప్రతి కళాశాలలో, పాఠశాలలో అవగాహన సదస్సులు, డ్రగ్స్ రహిత సమాజం పై ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.అంగన్వాడీ కేంద్రాలు, సంక్షేమ వసతి గృహాలు, మైనారిటీ వసతి గృహాల్లో ప్రార్థనా సమయాల్లో డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ



చేయించాలన్నారు.మున్సిపల్, గ్రామపంచాయతీ పరిధుల్లో గుడుంబా తయారీ, రవాణా, వినియోగంపై ప్రత్యేక నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో గంజాయి రవాణా, సరఫరా చేసిన వారిపై ఇప్పటివరకు 7 కేసులు నమోదు చేశామని అదనపు కలెక్టర్ తెలిపారు.జిల్లా లోఅన్ని విభాగాల సమన్వయంతో నిర్మూలనడ్రగ్స్, గుడుంబా, మాదకద్రవ్యాల నిర్మూలనలో అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు ముమ్మరం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా అటవి అధికారి పద్మజ, జిల్లా విద్యా అధికారి సత్యనారాయణ, ఇంటర్మీడియట్ అధికారి రమణి, వివిధ ప్రిన్సిపల్స్, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## దేశ భవిష్యత్తు విద్యా వ్యవస్థ ద్వారానే సాధ్యం

*భువనగిరి రూరల్ నవంబర్ 11 ప్రభాతవార్త:*

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, ప్రధాన న్యాయమూర్తి ఎ జయరాజు సూచనల మేరకు భువనగిరి పట్టణ పరిధిలోని వెన్నెల ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఎడ్యుకేషన్ కళాశాలలో మంగళవారం జాతీయ విద్యాదినోత్సవం సందర్భంగా సంస్థ కార్యదర్శి వి మాధవిలత న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ముందుగా మోలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యను క్రమశిక్షణతో చదివి ప్రణాళికతో తమ ఆశయాన్ని నెరవేర్చుని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు.చదువు మానవ సమాజంలో మహోన్నత పాత్ర నిర్వహిస్తుందని,విద్యార్థులకు న్యాయ సేవ సంస్థ చట్టం,మాదక ద్రవ్య నిషేధం, రాజ్యాంగ స్పూర్తి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.




వెన్నెల విద్యా సంస్థల డైరెక్టర్ డా.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశ ప్రగతి, భవితవ్యం విద్యార్థుల విజ్ఞానంపై ఆధారపడి ఉందని,విద్యార్థులు ఆ దిశగా ఆలోచించి అడుగులు వేయాలని కోరారు.ఈ కార్యక్రమములో సంస్థ హెచ్.ఒ.డి ప్రసాద్, ప్రిన్సిపల్స్ జి. వెంకట్ రెడ్డి, జహంగీర్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ ఎస్.సాయి శ్రీనివాస్, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సభ్యులు అంజయ్య పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ పై పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం

**కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

*భువనగిరి రూరల్ నవంబర్ 11 ప్రభాతవార్త :*

జిల్లా ప్రధాన న్యాయమూర్తి జయరాజుజిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా పరిధిలోని అన్ని మండలాల పోలీసు అధికారులతో లోక్ అదాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా న్యాయ సేవ సంస్థ కార్యదర్శి వి మాధవిలత మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఈనెల 15న నిర్వహించనున్న ప్రత్యేక లోక్ అదాలత్ పై పోలీసువారికి తగిన సూచనలు చేశారు.ఈ ప్రత్యేక లోక్ అదాలత్ లో మొత్తంగా 1468 రాజీ పడదగు క్రిమినల్ కేసులను గుర్తించి కక్షిదారులకు నోటీసులు అందచేస్తున్నట్లు పోలీసుఅధికారు లు తెలిపారు. న్యాయమూర్తి మాట్లాడుతూ ఈ లోక్ అదాలత్ లో బాగంగా చెక్



బౌన్స్ కేసులు, ట్రాఫిక్ కేసులు, ఎక్సైజ్ కేసులు పరిష్కరిస్తున్నట్లు, ప్రత్యేక లోక్ అదాలత్ బెంచీలు ఏర్పాటు చేశామని, మధ్యవర్తిత్వ న్యాయవాదులు కక్షిదారులు మధ్య కౌన్సిలింగ్ నిర్వహించి కేసుల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు.ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ సమావేశములో ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి స్వాతి, ఎ పి పి ఒ లు సౌజన్య, చంద్రశేఖర్, జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల పోలీసు అధికారులు, కోర్టు కానిస్టేబుల్స్,పాల్గొన్నారు.

## గురుకులాలలో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు

**విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు**

*భువనగిరి రూరల్ నవంబర్ 11 ప్రభాతవార్త:*

జాతీయ విద్యా దినోత్సవం,మోలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం స్థానిక మైనారిటీ గురుకుల పాఠశాల, కళాశాలలో మైనారిటీ సంక్షేమ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అదనపు ( స్థానిక సంస్థల) కలెక్టర్ భాస్కరరావు హాజరై అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యా దినోత్సవం ప్రాధాన్యతను వివరించారు. మైనారిటీ సంక్షేమ అభివృద్ధికి అబ్దుల్ కలాం ఆజాద్ చేసిన




సేవలు మరువలేనివని దేశ అభివృద్ధే లక్ష్యంగా ఎంతోమంది మహానుభావులు ప్రాణ త్యాగం చేశారని, పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా మైనారిటీ సంక్షేమ గురుకులాలు ఏర్పాటు చేశారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ గురుకులాల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతుండడంతో ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి జయమ్మ, జిల్లా సంక్షేమ అధికారులు నాగిరెడ్డి, సాహితి,పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ మందారి, మైనారిటీ సంక్షేమ హాస్టల్లో ఆర్ సి ఓ శ్రీకాంత్ గంద్ర, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

*రామన్నపేట, నవంబర్ 11*

మండలంలోని మునిపంపుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి మోలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉదాధ్యాయులు మోలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసే నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దొడ్డి స్వామి మాట్లాడుతూ భారతదేశంలో తొలి విద్యాశాఖ మంత్రిగా విద్యారంగ వ్యాప్తికి విశేష కృషి చేసిన మోలానా ఆదర్శ జీవనం, జాతీయ విద్యా దినోత్సవ ఉద్దేశం, దాని ద్వారా విద్య యొక్క ప్రాముఖ్యతను, సమానావకాశాల విలువను, మానవతా దృక్పధాన్ని పెంపొందించడం తదితర అంశాలను వివరించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుమల్ రెడ్డి, వెంకటేశ్వర్లు, వసంత, మనోహర్ మంజుల, రేవతి, మంజుల, పాల్వంచ హరికిషన్, శ్రీశైలం, సునిత , గణేశ్ విద్యార్థులు, పాల్గొన్నారు.






## వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ .

*వలిగొండ నవంబర్ 11 ప్రభాత వార్త*

: మండలంలోని వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం సాయంత్రం 4.30 గంటల సమయంలో అకస్మాత్తుగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయి మంటలు చెల్లరేగాయి. సిబ్బంది ఏమిటా సంఘటనని చూసేసరికి షార్ట్ సర్క్యూట్ అయి కరెంటు వైర్లు, స్విచ్ బోర్డులు, డోర్ కర్టెన్స్, వైద్య సామాగ్రి మంటల్లో కాలి బూడిద అవుతుండగా ఎం పి హెచ్ ఓ రమేష్, సిబ్బంది స్వామి మంటలు ఆర్తుండగా స్వల్ప గాయాలు అయ్యాయి. మంగళవారం చౌటుప్పల్ డిప్యూటీ డిఎంహెచ్వో యశోద ఆసుపత్రిని పరిశీలించి మాట్లాడుతూ షార్ట్ సర్క్యూట్ వలన ఆసుపత్రి పూర్తిగా ధ్వంసం అయింది. వైద్యానికి సంబంధించిన సామాగ్రి కూడా పూర్తిగా కాలి బూడిదయింది. షార్ట్ సర్క్యూట్ వలన ఎలాంటి ప్రాణహాని జరగలేదు. నష్టాన్ని అంచనా వేసి జిల్లా వైద్యాధికారికి నివేదిక అందజేసి త్వరగా ఆసుపత్రిలో వైద్య సేవలు అందే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ విదేశీ విద్యానిధికి దరఖాస్తుల చేసుకోవాలి

*భువనగిరి రూరల్ నవంబర్ 11 ప్రభాతవార్త:*

2025 26 విద్యా సంవత్సరానికి గాను అంబేద్కర్ విదేశీ విద్యానిధి పథకము (తివీజువి) క్రింద యస్.సి కులములకు చెందిన అర్హులైన విద్యార్థినీ / విద్యార్థులు విదేశాల్లో ఉన్నత చదువులకు ఉపకార వేతనముల కొరకు ధరఖాస్తు చేసుకోదలచిన వారు ఈనెల 19 లోగా ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సాహితి ఒక ప్రకటన లో తెలిపారు. అర్హులైన విద్యార్థినీ / విద్యార్థులు దరఖాస్తు చేసుకొనుటకు ఈ పాస్ వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని అర్హులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు.**

*బీబీనగర్, నవంబర్ 11 ప్రభాతవార్త :*



ప్రభుత్వ పాఠశాలలో మోనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా స్దానిక సంస్దల అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు ప్రభుత్వ పాఠశాలల్లో మద్యాహ్న భోజనాన్ని తనిఖీ చేయాలని ఇచ్చిన ఆదేశాలలో భాగంగా మండలంలోని కొండమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మోనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. వంటశాలకు వెళ్లి భోజనాన్ని పరిశీలించారు. భోజనం ఎలా ఉందని విద్యార్థులను ఆయన ఆరా తీశారు. వంటగదిని ఎప్పటికప్పుడు శుభ్రపరిచి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న అన్ని సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అంతకుముందు క్లాస్ రూములలో విద్యార్దులతో మాట్లాడి పాఠశాల రికార్డులను పరిశీలించారు. అధేవిదంగా మండలంలోని జైనపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో డెప్యూటీ తహసీల్దార్ భగత్‌తో పాటు ఇతర అధికారులు సందర్శించి మద్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.

# అన్ని రకాల ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

ధాన్యం కొనుగోళ్ళలో రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలి.
ఆంధ్ర ధాన్యం రాకుండా ప్రత్యేక చర్యలు.
సబ్ కలెక్టర్ నారాయణన్ అమిత్.

*మిర్యాలగూడ, నవంబర్ 11. ప్రభాతవార్త:*



ప్రస్తుత వానాకాలం సీజన్ లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు పండించిన అన్ని రకాల ధాన్యాలను కొనుగోలు చేయాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాలెం పాటి అన్నారు. ధాన్యం కొనుగోళ్ల సరళిని పరిశీలించే క్రమంలో మంగళవారం మండలంలోని యాదగిరి పల్లి గ్రామంలో గల సూర్య రైస్ ఇండస్ట్రీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మిల్లు లో ధాన్యం ట్రాక్టర్ల వద్ద ధాన్యాన్ని స్వయంగా పరిశీలించిన అనంతరం రైతులకందుతున్న ధరతోపాటు ధాన్యం దిగుమతి, రైతులకు మిల్లర్లు అందిస్తున్న కనీస సౌకర్యాలు తదితర అంశంలపై రైతులతో ముచ్చటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు ప్రతిరోజు ధాన్యం కొనుగోళ్ళను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత సీజన్ లో ఇప్పటి వరకు మూడు లక్షల మెట్రిక్ ధాన్యం కొనుగోలు చేశారని, మిల్లర్లు ధాన్యం కొనుగోళ్ళను ఉదయం 6 గంటలకు ప్రారంభిస్తున్నారని అదే కొనసాగిస్తూ ధాన్యం విక్రయాలకు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యంగా కూడా వెంటనే దిగుమతులు చేసుకోవాలన్నారు. ప్రస్తుతం మద్దతు ధర కంటే అదనంగా ధర చెల్లిస్తున్నారని అదేవిధంగా ధాన్యం కొనుగోళ్ల పూర్తి అయ్యేంతవరకు ఇదే విధానం పాటించాలన్నారు. ఆంధ్ర ప్రాంతం నుండి ధాన్యం రాకుండా వాడపల్లి నాగార్జునసాగర్ వద్ద చెక్ పో స్ట్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆంధ్ర ప్రాంత ధాన్యాన్ని మిర్యాలగూడ ప్రాంతానికి రాకుండా అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఆయన వెంట మిర్యాలగూడ తహశీ ల్దార్ శ్రీరాముల సురేష్ కుమార్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, బోగవెల్లి వెంకటరమణ చౌదరి( బాబి ), ఉపాధ్యక్షులు గోళ్ళ రాం శేఖర్, మోహన్ రావు, ఆర్ ఐ కృష్ణయ్య తదితరులున్నారు.

## రైతులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తాం

అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్ వెంకటరమణ చౌదరి

*మిర్యాలగూడ, నవంబర్ 11. ప్రభాతవార్త:.*

ధాన్యం విక్రయాలకు మిల్లుల వద్దకు వచ్చి రైతులకు ఎలాంటి అవసరంధాన్యం విక్రయాలకు మిల్లుల వద్దకు వచ్చి రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిరంతరం కృషి చేస్తామని స్థానిక మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, బోగ వెల్లి వెంకటరమణ చౌదరిలు అన్నారు మంగళవారం స్థానికంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత వానాకాలం సీజన్ లో ఇప్పటివరకు మూడు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, రైతులకు మద్దతు ధర కంటే అదనంగా చెల్లిస్తున్నామన్నారు. రోజుకు 20,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్నిమెట్రిక్ టన్నుల కొనుగోలు చేస్తూ సీజన్ పూర్తయ్యేనాటికి మరో



నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తామన్నారు. ధాన్యం విక్రయాలకు వచ్చే రైతులు మిల్లర్లకు సహకరించాలని వారికి ఎలాంటి ఇబ్బందులు కలిగిన తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ధాన్యం దిగుమతులలో ఇబ్బందులు ఉంటే తెలియజేయాలని వాటిని పరిష్కరించేందుకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు.

## హమాలి కార్మికులు ఐక్యతతో సంఘం బలోపేతానికి కృషి చేయాలి

రాష్ట్ర కౌన్సిల్ డబ్బీకార్ మల్లేష్

*మిర్యాలగూడ. నవంబర్ 11 ప్రభాతవార్త*

హమాలీ వర్కర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బీకార్ మల్లేష్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో రైస్ మిల్ హమాలీ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైస్ మిల్ హమాలీలకు కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు రైస్ మిల్ కార్మికులకు అందడం లేదని వాపోయారు. నిత్యం కుటుంబ పోషణ కోసం రైస్ మిల్లులలో వెట్టి చాకిరీ చేస్తున్న హవాలీ వర్కర్లకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. రైస్ మిల్లులలో కనీస సౌకర్యాలు ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పని భద్రత కల్పించాలని, పిఎఫ్ ఈఎస్ఐ పూర్తిగా



వర్తింపచేయాలన్నారు. కనీస వేతనాలు అందే విధంగా చూడాలని కోరారు. హమాలీ కార్మికులు ఐక్యంగా ఉండి సంఘం బలోపేతం కోసం పాటుపడాలన్నారు. హమాలీ వర్కర్ల కు సిఐటియు ఎప్పుడు అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, ఆ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు లింగమయ్య, గుణగంటి రామచంద్రూ, సుబ్బారావు, గాలయ్య, వెంకటేశ్వర్లు, అంజి, వినోదమ్మ, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ట్రక్ షీట్ జారీపై విజిలెన్స్ విచారణ

*మిర్యాలగూడ నవంబర్ 11 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండలం అవంతీపురం వ్యవసాయ మా ర్కెట్లోఏర్పాటు చేసిన ఆలగడపల పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో ట్రక్ షీట్ జారీ చేయడంపైన మంగళవారం విజిలెన్స్ డీఎస్పీ యాదగిరి ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. రైతులు మిర్యాలగూడ మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన సారెడ్డి సైదిరెడ్డి, త్రిపురారం మండలం అప్పలమ్మగూడెం గ్రామానికి చెందిన ధనావత్ తులస్యానాయక్లను విచారించారు. ఎంత ధాన్యం, ఎక్కడి నుంచి తెచ్చారు. ఏ మిల్లులకు తరలించారో వివరాలు సేకరించారు. అదేవిధంగా పీఏసీఎస్ ఇన్చార్జి సీఈవో సైదులు, వ్యవసాయా విస్తరణాధికారి అఫ్రీన్లు ధాన్యం రాకుండా ట్రక్ షీట్ ఎలా మంజూరు చేశారని, ట్యాబ్లో ఎలా అప్లోడ్ చేశారని ప్రశ్నించి వివరాలు సేకరించారు. విచారణలో 741బస్తాలు(296.40 క్వింటాళ్లు) ధాన్యం మిర్యాలగూడ పట్టణ పరిధిలోని శ్రీశివసాయి రైస్ ఇండస్ట్రీస్కు తరలించినట్లు విచారణలో రైతులు పేర్కొన్నారు. కాగా పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు డీఎస్పీ యాదగిరి పేర్కొన్నారు. ఆయన వెంట వ్యవసాయాధికారులు, సివిల్ సప్లయ్ అధికారులు ఉన్నారు.

## తేమశాతం వచ్చే విధంగా రైతులు చూసుకోవాలి శ్రీనివాసరావు

నూతనకల్.. నవంబర్ 11 ప్రభాతవార్త.. కొనుగోలు కేంద్రాలలో రైతులు పోసిన ధాన్యాన్ని తేమశాతం వచ్చే విధంగా రైతులు చూడాలని ఎమ్మార్వో శ్రీనివాస్ రావు అన్నారు మంగళవారం మండల పరిధిలోని గుండ్ల సింగారం ఎండి సి ఎం ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని తూర్పారణ పట్టినట్లయితే చీమ శాతం త్వరగా వస్తుందని అన్నారు సీరియల్ ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్ర నిర్వాహకులు రైతుల ధాన్యాన్ని క్వాంటాలు వేయాలని వారికి సూచించారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు

## మెనూ తప్పనిసరిగా పాటించాలి

నూతనకల్... నవంబర్ 11 ప్రభాతవార్త... విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించే ఏజెన్సీలు తప్పనిసరిగా మేను పాటించాలని ఎంపీడీవో సునీత అన్నారు మంగళవారం మండల పరిధిలోని తలసింగారం జడ్పిహెచ్ఎస్ ఎంపిపి ఎస్ పాఠశాలలో మధ్యాహ్నం భోజన నాణ్యతను పరిశీలించారు అనంతరం మాట్లాడుతూ పోటీ పరీక్షల్లో విద్యార్థులు సత్తా చాటాలని తెలిపారు నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు వారి వెంట పంచాయతీ కార్యదర్శులు ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు

## ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

*తిరుమలగిరి నవంబర్ 11 ప్రభాతవార్త*

సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తిరుమలగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. అందులో భాగంగా కళాశాలకు నూతన భవన నిర్మాణం పూర్తయ్యే వరకు కళాశాలకు అదనపు గదుల ఏర్పాటుకి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఈ కళాశాల విద్యార్థులతో సంభాషిస్తూ ప్రతి ఒక్కరు 100!! ఉత్తీర్ణత సాధించాలని మరియు విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదగాలని, సమాజ భవితం విద్యార్థుల మీదనే ఉన్నదని తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ హరిప్రసాద్ ఎంపీడీవో లాజర్ కళాశాల ప్రిన్సిపల్ మృత్యుంజయ సీనియర్ ఆంగ్ల అధ్యాపకులు బాల్త శ్రీనివాస్ మరియు అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

*నాగారం నవంబర్ 11 ప్రభాతవార్త.*

ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్నందలాల్ పవర్ అన్నారు మంగళవారం మండల పరిధిలోని పస్తాల గ్రామంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి మాట్లాడారు రైతులు తెచ్చిన ధాన్యాన్ని జాభ్యం లేకుండా కొనుగోలు చేయాలని కొనుగోలు కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు రైతులు ధాన్యాన్ని 17!! తేమ వచ్చే విధంగా ఆరబెట్టుకొని తాలు లేకుండా మిషన్లో తూర్పార పట్టాలన్నారు రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తెచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బంది కలగకుండా మోలిక వసతులన్నీ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ హరి కిషోర్ శర్మ ఎంపీడీవో బీమ్ సింగ్ ఏవో కృష్ణ కాంత్ రైతులు బొక్క అంజయ్య వి బి కే షర్మిల తదితరులు పాల్గొన్నారు.

## మోలానా అబుల్ కలాం జీవితం నేటి యువతకు ఆదర్శనీయం

*తుంగతుర్తి. నవంబర్ 11. ప్రభాతవార్త*

విప్లవాత్మకమైన మార్పులు తెచ్చి దేశాభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు మోలానా అబుల్ కలాం ఆజాద్ అని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఉమా రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలలో భారత దేశ మొదటి విద్యా శాఖ మంత్రి మోలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడుతూ విద్య ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమని నమ్మిన మేధావి మోలానా అబుల్ కలాం ఆజాద్ అని అన్నారు. మోలానా అబుల్ కలాం ఆజాద్ కేవలం ఒక స్వాతంత్ర సమరయోధుడి కాక గొప్ప విద్యావేత్త పండితుడు మానవతావాది అని అన్నారు. ఆయన చేసిన సేవలు ఈ తరానికి స్ఫూర్తి దాయకం అని అన్నారు. ఆయన దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచాయన్నారు. దేశంలో ఉన్నత విద్యాసంస్థల ఏర్పాటు తో పాటు విద్యా వ్యవస్థ లో విప్లవాత్మకమైన మార్పులు చేపట్టాడనికి కృషి చేయడంతో పాటు విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశాడని కొనియాడారు. భారతదేశ విభజనను వ్యతిరేకించాడని అన్నారు. విద్యా వ్యవస్థలో క్రమశిక్షణతో మంచి ఆలోచనలతో సమాజ శ్రేయస్సు కోసం పాటుపడ్డారని అన్నారు. ఆయన స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు నడవాలని అన్నారు. ముస్లింల విద్య కోసం వారి అభ్యున్నతి కోసం పాటుపడిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. ముస్లింల విద్య కోసం అనేక విశ్వవిద్యాలయాలు స్థాపించాలని అన్నారు. ఎండి నజీరుద్దీన్ పాఠశాలలో పదవ తరగతి ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మోలానా ముఫ్తీ మొహమ్మద్ అహద్, కళాశాల, పాఠశాల సమన్వయకర్తలు రమేష్, ఎస్ కే హబీబ్ భాష తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా శ్రీ కోదండ రాముడి లక్ష పుష్పయాగం...

... తిరుమలలో పోలి ఉండే విధంగా పుష్ప యాగం...

.. ప్రత్యేక హోమాలు, చక్రస్నానం,

నేరేడుచర్ల నవంబర్ 11





ప్రభాతవాప్తరమశివుడికి, విష్ణువుకి ప్రీతిపాత్రమైన కార్తీక మాసం సందర్భంగా నేరేడుచర్ల ని శ్రీ కోదండ రామాలయంలో మంగళవారం తిరుమలలో పోలి ఉండే విధంగా నేత్రపర్వంగా అంగరంగ వైభవంగా లక్ష పుష్పయాగాన్ని నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు బృందావనం శ్రీరామ నరసింహ తేజ. అర్చకులు సత్యనారాయణ ఆద్వర్యంలో గోపూజ నిర్వహించి స్వామి వారిని పుష్పాలతో పల్లకి మీద కల్యాణం మండపంలోకి తీసుకవచ్చిరాముడు, సీత, లక్ష్మణ, ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాలకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. 14 రకాల పూలతో పాటు తులసి, మరమంతో వేదమంత్రాలతో సాంప్రదాయ సిద్ధంగాలక్ష పుష్ప యాగాన్ని చేయడంతో స్వామి వారి పీఠం మొత్తం పూలతో నిండిపోయింది. మొదటవిశ్వక్సే నారాధన, పుణ్యాహం, చతుర్ధ కళాశాపన, అభిషేకం, హోమంలు చేశారు హోమంలో కూర్చున్న దంపతులకు చక్రసాన్నం చేయించారు. వికాస తరంగిణి ఆధ్వర్యంలో విష్ణు సహస్ర పారాయణం చేశారు, భక్తులు అధిక సంఖ్యలో పూజా కార్యక్రమంలో పాల్గొని జై శ్రీరాం.... జై శ్రీరాం అంటూ నినాదాలు చేయడంతో ఆలయ ప్రాంగణం మొత్తం మారుమ్రోగింది. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు హుజూర్ నగర్ సీఐ చరమందరాజు, ఎస్ఐ రవిందర్ స్వామి వారిని దర్శించుకోగా వారిని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, ఆలయ ధర్మకర్తలు రాచకొండ రామచంద్రరావు రాచకొండ నాగ మాధవరావు ప్రముఖ వ్యాపారవేత్త రావులపల్లి ప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్నవెంకటరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీదర్, చింతకుంట్ల పూర్ణచంద్రా రెడ్డి, యడవల్లి వెంకటరెడ్డి, తాటికొండ వెంకటరెడ్డి, ఎంబీఏ సీతారాంరెడ్డి, పొనుగోటి జంగయ్య, ఉప్పల కృపాకర్, రాగిరెడ్డి గోపాల్ రెడ్డి, నిమ్మగడ్డ సుబ్బారావు, గొల్ల సుధాకర్, పెరబోయినవీరయ్య, శివ, కుంకుశ్రీను, లచ్చిరెడ్డి, కుంకుచిన్నయ్య. భువనగిరి అంజయ్య, కందిబండ హరి, కిషోర్, అరి బండి కిరణ్, కుంకు మోహన్, తాటికొండసత్యనారాయణ రెడ్డి, రాచకొండ విజయ్ తదితరులు పాల్గొన్నారు




# బీసీల హామీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉండాలి

హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 11, ప్రభాత వార్త :



బీసీల సామాజిక,ఆర్థిక, రాజకీయ భద్రత దామాషా ప్రకారం రిజర్వేషన్ల అమలు వంటి బీసీలకు ఇచ్చిన హామీల అమలుకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉండాలని బీసీ హక్కు ల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వాన్ని డిమాం డ్ చేశారు. బీసీ డిక్లరేషన్ కు రెండేళ్లు నిండిన సందర్భంగా హుజూర్ నగర్ లో బీసీ హక్కుల సాధన సమితి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ల సంయుక్త ఆధ్వర్యం లో జ్యోతిరావు పూలే విగ్రహం ముందు నల్ల కండువా లు ధరించి నిరసన తెలిపిన అనంతరం ఆయన మాట్లాడు తూ గత శాస నసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కామా రెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకటించి నేటికి రెండేళ్లు పూర్తయిందని ఇచ్చిన హామీల అమలు చేసేందుకు అఖిలపక్ష బీసీ సంఘాలతో తెలంగాణ సీఎం సమావేశం ఏర్పాటు చేసి బీసీ నేతల సూచనలు సలహాల తో అభివృద్ధి కి చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. పాలకులు ప్రభుత్వాలు ఎన్ని మారిన జెండాలు మారిన బీసీల కు ఒరిగింది ఏమీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షు డు ధూళిపాళ శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీలను కేవలం ఓట్లు వేసే యంత్రాలుగానే పార్టీలు పాలకులు చూస్తున్నారే తప్ప వారి సంక్షేమం అభివృద్ధి పట్టడం లేదన్నారు. దేశంలో శక్తివంతమై న బీసీ యువతకు ఉపాధి ఉద్యో గ అవకాశాలు పెంచాలని డి మాండ్ చేశారు. పట్టభద్రులైన ప్రతి బిసి యువతీ యువకులకు 10 లక్షల రూపాయల వడ్డీ లేని బ్యాంకుతో సంబంధం లేకుండా ప్రభుత్వం నేరుగా రుణాలు అందించి అభివృద్ధికి బాటలు వేయాలన్నారు. ప్రతి మండల కేంద్రంలో రైతు బజార్ మాదిరి బీసీ బజార్ లను ఏర్పాటు చేసి బీసీ వర్గాలలోని చేతివృత్తుల వారికి ఉచితంగా దుకాణాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల బీసీ నాయకులు ఎల్లా వుల రాములు,కంబాల శ్రీనివాస్, జడ శ్రీను, ఛీకూరి అశోక్ మేకల సైదయ్య అమరారపు పున్నయ్య బత్తిని శ్రీనివాస్ గౌడ్ కొత్తూరి బ్రహ్మాచారి, కర్నే కృష్ణ, శెట్టి శ్రీని వాస్ జక్కుల.రమణ వేముల అఖిల్, రావి నూతల ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు

# జాతీయ విద్యా విధానం రూపకర్త మోలానా అబుల్ కలాం ఆజాద్

హుజూర్‌నగర్ టౌన్, నవంబర్ 11, ప్రభాతవార్త :



స్వతంత్ర దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా భారతదేశంలో విద్యారంగ అభివృద్ధికి కృషి చేసిన గొప్ప వ్యక్తి భారతరత్న అబుల్ కలాం అజాద్ అని ప్రిన్సి పాల్ ఎస్.కె రెహనా అన్నారు. మంగళవారం మోలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి వేడు కలను హుజూర్ నగర్ పట్టణం లోని మైనారిటీ బాలికల గురు కుల పాఠశాలలో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రెహనా మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటం లో భాగం గా సహాయ నిరాకరణ, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని 10 సంవ త్సరాలు జైలు జీవితం గడిపా రని అన్నారు. నాటి దేశ విద్యా శాఖా మంత్రిగా శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధి కి ఆయన చేసి న కృషి, అభివృద్ధి భవిష్యత్ తరాలకు మార్గదర్శకమని అన్నారు. మోలానా అబుల్ కలాం అజాద్ బోధించిన సమాన త్వం, సహనం, జ్ఞానం జాతీయ ఐక్యతల ను ప్రతి ఒక్కరూ అను సరించాలని కోరారు. మన ప్రభు త్వం ఆయన మరణాంతరం 1992లో భారతరత్న బిరుదు ఇవ్వడం జరిగిందన్నారు ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వ హించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దేవిరెడ్డి సుమంత్ రెడ్డి, ఎస్.ఐ బండి మో హన్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్, ఉపాధ్యా యులు సునీత శైలజ పావని రత్నకుమారి ఉషా లక్ష్మి ్మ, వసంత షబాన ఉమా, జకియ పుష్ప రాణి, జయ, నస్రీన్, విద్యార్థిని లు పాల్గొన్నారు.

# చదువులతోపాటు క్రీడల పట్ల శ్రద్ధ చూపాలి




మేళ్లచెరువు నవంబర్ 11 ప్రభాతవా

జిల్లాస్థాయి బాలికల వాలీబాల్ పోటీలలో రామాపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజయం పొంది ద్వితీయ స్థానం దక్కించుకున్నారు.ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో జరిగిన సన్మాన సభలో ప్రధానోపాధ్యాయులు భూక్యా రాములు నాయక్ మాట్లాడుతూ విద్యార్థులంతా చదువులతో పాటు క్రీడల్లో శ్రద్ధ చూపాలని, మేళ్లచెరువు మండల విద్యార్థులు క్రీడారంగంలో అగ్రస్థానంలో ఉండాలని అన్నారు. అండర్ 14 బాలికల వాలీబాల్ పోటీలలో గెలుపొందిన బాలికలను సన్మానించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గంధం రంగారావు, కొట్టే రవీందర్రావు, రెహానా , పిన్ని మధు, హనుమంతరావు,నాగేశ్వరరావు, భాస్కర రావు, మదన్మోహన్ గుప్తా , శ్రీనివాసరావు,చంద్రశేఖర రావు ,ఉపేందర్ రావు తోపాటు స్కూల్ కమిటీ సభ్యులు, విద్యార్థులు ,తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# కార్మికుల హక్కుల కోసం ఐక్య ఉద్యమాలు చేయాలి

నేరేడుచర్ల నవంబర్ 11 ప్రభాతవార్త




స ం ఘ ట ి త , అసంఘటిత రంగాలలో పని చేసే కార్మికుల హక్కుల కోసం దేశ వ్యాప్తంగా సీఐటీయు ఆధ్వర్యంలో ఐక్య పోరాటాలు చేస్తామని మండల సీఐటీయు సంఘం గౌరవ అధ్యక్షులు పారేపల్లి శేఖర్రావు అన్నారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో నిర్వహించిన సీఐటీయు మండల మహాసభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకరావాలని ప్రయత్నిస్తే దేశ వ్యాప్తంగా సమ్మెలు, ఉద్యమాలు చేసి వాటిన ఆపగలిగామని అన్నారు. కార్మికుల హక్కుల కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేసేది ఒక్క సీఐటీయు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీఐటీయు మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి, కొండ పల్లి వరలక్ష్మి ్మ, వెంకన్న, శ్రీఉ, జానీ, రవీందర్, ఆటో, భవన నిర్మాణ కార్మికులు, మిల్లు డ్రైవర్లు పాల్గొన్నారు.

# అందెశ్రీ మరణం తీరని లోటు

హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 11, ప్రభాతవార్త :



ప్రజా కవి, ప్రజా గాయకుడు అందెశ్రీ మరణం తెలంగాణ సాహి త్యానికి, కళ రంగానికి తీరని లోటు అని యువ భారతి సాహిత్య సాంస్కృతిక కళా సమితి అధ్యక్షులు గుంటి పిచ్చయ్య అన్నారు. మంగళవారం దివంగ త గాయకుడు తెలంగాణ సాహి త్య ప్రముఖుడు అందెశ్రీ సంతా ప సభ పట్టణంలోని టౌన్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగా ణ ఉద్యమ సాహిత్య పోరు బాట లో అందెశ్రీ పాత్ర ఎంతో ఎనలే నిది అన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలు పునిచ్చారు. ఈ కార్యక్ర మంలో స్పందన నాట్యకళా మండలి అధ్యక్షులు కొట్టు బాబు ప్రధాన కార్యదర్శి ధూళిపాళ రామకృష్ణ ప్రసాద్,గోపనబోయిన వెంకటేశ్వర్లు, ఆకుల రాము, సాహిత్య అభిమానులు, కళాకారులు పాల్గొన్నారు

# వాసవి క్లబ్ సరస్వతి పథకం చెక్కు పంపిణి

నేరేడుచర్ల నవంబర్ 10 ప్రభాతవార్త

వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సరస్వతీ పథకం కింద మంజూరైన 5 వేల రూపాయల చెక్కును నేరేడుచర్లకు చెందిన ఉప్పల వాసవి కూతురు జయశ్రీ కి మంగళవారం వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు గరిణె జ్యోతి జిల్లా హెల్త్ ఇన్చార్జి రాచకొండ శ్రీనివాసరావు జిల్లా చైర్మన్ కొత్తా లక్ష్మణ్ జిల్లా ఇన్చార్జి వీరవెల్లి శ్రీలత లుపంపిణీ చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్య వైశ్యులలో నిరుపేద విద్యార్థిని విద్యార్థుల విద్యాభివృద్ధికి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సరస్వతీ పథకం పేరుతో ఆర్థిక సహకారం అందజేస్తుందని ఈ అవకాశాన్ని సభ్యులను చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సెక్రటరి గరిణె వాసు, పారేపల్లి నాగమణి, కందిబండ సైదయ్య, సైదులు, నాగయ్య పాల్గొన్నారు.

# క్షేత్రపాలకునికి పంచామృత అభిషేకము..

హుజూర్ నగర్ రూరల్, నవంబర్11,ప్రభాతవా

మ్తండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆది వరాహ లక్ష్మి ్మ నరసిం హ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రములో క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకము మంగళవారం ఘనంగా నిర్వహిం చారు. ఉదయం అర్చకులు స్వామి వారికి 108 తమల పాకులచే ఆకుపూజ, గంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమం జరిపించారు .ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణ రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, శ్రీనివాసచార్యులు, ఒరుగంటి గణేష్, అనురాధ ,ములుగు లింగం బాబు ,సత్యవతి ,ప్రభాకర్, సావిత్రి ,సాయి చరణ్ రమాదేవి ,గూడెపు శ్రీనివాస్, సైదులు, బ్రహ్మం, సత్యనారాయణ, అవినాష్,ఆలయ సిబ్బంది యరగాని కిరణ్ గౌడ్, రమేష్,ఉపేందర్, అయ్యప్ప మాలదారణ స్వాములు ,భక్తులు పాల్గొన్నారు.

## ఆలేరు రైల్వే అండర్‌పాస్ రోడ్డుకు సీసీ రోడ్ పనులు ప్రారంభం

*ఆలేరు, నవంబర్ 11, ప్రభాతవార్త,*



ఆలేరు రైల్వే అండర్‌పాస్ వద్ద బీటీ రోడ్డుకు బదులుగా సీసీ రోడ్ పనులు ప్రారంభమయ్యాయి. సీసీ రోడ్ శాశ్వత పరిష్కారంగా నిలుస్తుందని, ఈ పనులకు అదనంగా రూ.30 లక్షలు మంజూరు చేయించేందుకు ప్రభుత్వ పెద్దలతో చర్చలు జరిపి నిధులను ఆమోదించుకున్నట్లు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం.ఏ. ఏజాజ్ తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న పనులను ఆయనే స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. బీటీ రోడ్ స్థానంలో సీసీ రోడ్ వేయబడుతుండటంపై స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తూ తెలంగాణ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారికి కృతజ్ఞతలు తెలిపారు.

## నాణ్యమైన భోజనం పెట్టాలి..





*రాజాపేట, నవంబర్ 11, ప్రభాతవార్త*

రాజపేట మండలంలో పలుచోట్ల జిల్లా వ్యవసాయ అధికారి వెంకటరమణారెడ్డి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. మొదటగా బంధువులలోని నేస్తం టెలికాన్ఫెరెన్స్ కార్యక్రమంలో పాల్గొని, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఆకస్మిక పరిశీలన, మధ్యాహ్న భోజన తనిఖీ, ఎరువుల దుకాణాల ఆకస్మిక సందర్శన కార్యక్రమాలు బృందం చేపట్టింది. విద్యార్థులకు నాణ్యమైన భోజనం వండి పెట్టాలని జిల్లా వ్యవసాయ అధికారి వెంకటరమణారెడ్డి సూచించారు. మంగళవారం పాముకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నాణ్యమైన భోజనం అందించాలన్నారు. బొందుగుల రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొని రైతులకు సలహాలు సూచనలు ఎప్పటికప్పుడు చేరవేసేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. దాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. రాజపేటలోని ఫర్టిలైజర్ షాప్ లలో తనిఖీలు నిర్వహించి రిజిస్టర్లు, స్టాక్ వివరాలు అడిగి తెలుసుకున్నారు రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలను సరఫరా చేయాలన్నారు. ఆయన వెంట ఏవో పద్మజ, ఏ ఈ ఓ లు భబిత, వినిత, ప్రణీత, ఆంజనేయులు ప్రిణీత ఉన్నారు.

## రాజాపేట లో జైశ్రీరామ్ ఫౌండేషన్ సాయం

*రాజాపేట, నవంబర్ 11, ప్రభాతవార్త :*



రాజాపేట గ్రామం లో గొళ్ళెన వెంకటయ్య మృతి చెందగా ఆ కుటుంబనికి జై శ్రీరాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం 5000 ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమం లో ఊట్కూరి అశోక్, చెలమపల్లి లక్ష్మన్, దాచపల్లి శ్రీనివాస్, సంగం వేణు, సాధనబోయిన శంకర్, కాకళ్ల సిద్ధులు, గోళ్లేన శేఖర్, గోళ్లేన సురేష్, గోళ్లేన నరేష్, కిష్టయ్య ముని, కుటుంబ సభ్యులు ,ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు

## జిల్లా అధ్యక్షులు అంజయ్య స్వామికి ఆహ్వాన పత్రం



*యాదగిరిగుట్ట, నవంబర్ 11, ప్రభాతవార్త :*

యాదగిరిగుట్టలోని మహిమగల లోటస్ టెంపుల్ 12వ వార్షికోత్సవ వేడుకలకు హాజరుకావాలని కోరుతూ రేణుక ఎల్లమ్మ ఉపాసకులు, కైలాసపురం ఆలయ వ్యవస్థాపక అర్చక స్వాములు, ఐవిఎఫ్ రాష్ట్ర ఆధ్యాత్మిక కమిటీ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామికి ఆహ్వాన పత్రికను అందజేశారు. మంగళవారం లోటస్ టెంపుల్ ప్రధాన అర్చకులు గౌరీభట్ల శంకర శర్మ, అధ్యక్షులు బెజ్జగం వెంకట నరసయ్య, కోశాధికారి బచ్చు చండీశ్వర్, కార్యదర్శి ఇమ్మడి శ్రీనివాసులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈనెల 12, 13,14 తేదీలలో జరిగే పుష్కర ఉత్సవాలకు రావాలని ఈ సందర్భంగా అంజయ్య స్వామిని కోరారు.

## ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు

*.యాదగిరిగుట్ట, నవంబర్ 11,ప్రభాతవార్త:*



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో మంగళవారం క్షేత్ర పాలకుడైన ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విష్ణు పుష్కరిణి ఆవరణలో గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం వారు మన్య సూక్త పారాయణముతో అభిషేకం నిర్వహించారు. సింధూరంతో అలంకరించిన స్వామివారికి వివిధ రకాల సుగంధం వెదజల్లే ద్రవ్యాల పూలమాలలతో అలంకరించినాగవల్లి దలార్చన నిర్వహించారు. ఇట్టి ఆకు పూజలో భక్తులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొనారు.



## ప్రభుత్వరంగ బ్యాంకుల్లో సత్వర సేవలు.

*ఆలేరు,నవంబర్ 11,ప్రభాతవా*

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 107వ వ్యవస్థాపక దినోత్సవ వేడుక మంగళవారం ఆలేరులో ఘనంగా జరిగింది. ఈసందర్భంగా బ్యాంకు అధికారులు కేకును కోశారు. మిఠాయిలు పంపిణీ చేశారు. ప్రభుత్వరంగ బ్యాంకుల్లో ఖాతాదారులకు సత్వర, నమ్మకమైన సేవలు అందుతాయని, వ్యవసాయ, విద్య, వాణిజ్య సంబంధిత రుణాలు సులువైన పద్ధతిలో మంజూరు చేయడం జరుగుతుందని బ్రాంచి మేనేజర్ సంతోష్ అన్నారు. ఈ కార్యక్రమం లో బ్రాంచి డిప్యూటీ మేనేజర్ శ్రీకాంత్, సిబ్బంది వికాస్, మోహన్, శ్రీనివాస్, అంకిరెడ్డి కృష్ణ, రైతులు, ఖాతాదారులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## గొర్రెలు,మేకలకు ఉచితంగా నట్టల మందులు పంపిణి చేయాలి.

*.యాదగిరిగుట్ట , నవంబర్ 11,ప్రభాతవార్త:*



మల్లాపురం గ్రామానికి కి చెందిన జి ఎం పి ఎస్ సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం యాదగిరిగుట్ట మండల తహసీల్దార్ కార్యాలయం ముందు గొర్రెల కాపరులు ధర్నా చేసి తహసీల్దార్ కి వినతి పత్రాన్ని అందజేశారు. జిల్లా కమిటీ సభ్యులు కర్రె మల్లేష్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి గొర్రెలు మేకలకు నట్టల నివారణ మందులు తాపడంలేదని విమర్శించారు. జీవాలకు మందల వద్ద ఉచితంగా వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. గొర్రెల పెంపకందారులు వేలాది రూపాయలు సొంత డబ్బులు వెచ్చించి, ప్రైవేట్ మెడికల్ షాపుల్లో కొనుగోలు చేస్తున్నారు. నేటికీ నిరక్షరాస్యులైన వారి అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని కొన్ని మెడికల్ షాపుల యజమానులు నాసిరకం మందులు కట్టపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితంగా నట్టల నివారణ జరగక జీవాల్లో ఉత్పత్తి సామర్థం తగ్గి గొర్లకాపరులు ఆర్థికంగా నష్టపోయి అప్పుల పాలవుతున్నారు. మందుల కొనుగోలు కోసం ప్రభుత్వం టెండర్లు వేసినప్పటికి వాటిలో నట్టల మందులు లేకపోవటం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. ఇటీవల కేవలం 30శాతం గొర్రెలకు బ్లూటంగ్ వాక్సిన్ చేశారు. నట్టల నివారణ మందులు ఇవ్వకుండా వ్యాక్సినేషన్ చేయటం వల్ల మందులు సరిగ్గా పని చేయక జీవాలు బలహీనపడి చనిపోయావని తెలిపారు. నట్టల నివారణ మందులు త్రాగించిన వారం రోజుల తర్వాత వ్యాక్సినేషన్ చేస్తే ఉపయోగముంటుందని పశువైద్య నిపుణులు సూచిస్తున్నారు. కానీ ప్రభుత్వం మాత్రం వారి సూచనలు పెడచెవిన పెడుతుంది. అన్ని రకాల మందులకు సరిపడా బడ్జెట్‌ను పెంచాలని, నాణ్యమైన మందులను కొనుగోలు చేసి రాష్ట్ర వ్యాప్తంగా గొర్రెలు మేకలకు ఉచితంగా ఏడాదికి 4 సార్లు డ్రగ్స్ మార్చి నట్టల మందులను త్రాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ గొర్రెల మేకల పెంపకదారుల సభ్యులు కర్రె మల్లేష్ , కర్రె చంద్రశేఖర్, మల్లాపురం గొర్రెలు మేకలపెంపకదారుల సభ్యులు మోటే అంజయ్య, కర్రె రాములు, మోటే శ్రీశైలం, కర్రె బిక్షపతి, జెట్ట వెంకటయ్య, కర్రె రాజశేఖర్, కర్రెపుల్లోల సిద్ధులు, కర్రె బీరప్ప, మోటె వెంకటయ్య, మోటే శేఖర్, తదితరులుపాల్గొన్నారు.




## రేబిస్ వ్యాధి అవగాహన కార్యక్రమం

*రాజాపేట, నవంబర్ 11 ప్రభాతవార్త :*



రాజపేట మండలం నేమిల గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో రేబిస్ వ్యాధి పై అవగాహన కార్య క్రమం మంగళవారం జరిగింది. మండల పశు వైద్యాధికారి డాక్టర్ యం. చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం 37. 70 లక్షల మంది ప్రజలు కుక్క కాటుకు గురివుతున్నారని, ,ప్రతి నిమిషానికి 7 మంది ప్రజలు కుక్కకాటుకి భాద పడుచున్నారన్నారు. రేబిస్ వ్యాధితో 15 సంవత్సరం వయసు గల పిల్లలుఎక్కువగా 3060!! మంది కుక్క కాటుకు గురివుతున్నడగా, ఈ వ్యాధి రాకుండా పెంపుడు జంతువులకు రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు ప్రతి సంవత్సరం తప్పకుండ ఇప్పించాలని చించారు. కుక్క కరిచినపుడు గాయాన్ని నల్ల నీటి తో 20 నిమషాలు డెటాలు ద్రావణం తో శుభ్రంగా కడిగి, దగ్గరలో వున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదించి డాక్టర్ సలహా మేరకు టీకాలు వేయంచుకోవాలన్నారు, ఈ కార్యక్రమం లో 55 మంది విద్యార్థులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మన్నెం శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు పశువైద్య సిబ్బంది , టీ. శ్రీకాంత్ పాల్గన్నారు. కుక్క కరిచినపుడు గాయాన్ని నల్ల నీటి తో 20 నిమషాలు డెటాలు ద్రావణం తో శుభ్రంగా కడిగి, దగ్గరలో వున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదించి డాక్టర్ సలహా మేరకు టీకాలు వేయంచుకోవాలన్నారు. , ఈ కార్యక్రమం లో 55 మంది విద్యార్థులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మన్నెం శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయలు పశువైద్య సిబ్బంది , టీ. శ్రీకాంత్ పాల్గన్నారు.

## దేవాలయ చైర్మన్ గా చంద్రశేఖర్ నియామకం

*రాజాపేట, నవంబర్ 11, ప్రభాతవార్త :*



శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ శాశ్వత అధ్యక్షులు, టిఎంసి అధినేత నంగునూరు చంద్రశేఖర్ గుప్త సంతోష్ నగర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి చైర్మన్ గా నియమితులయ్యారు. 40 సంవత్సరాల క్రితం స్థాపించబడిన ఈ ఆలయం లో అప్పటినుండి వ్యవస్థాపక ట్రస్టీగా చంద్రశేఖర్ సేవలందిస్తుండగా అరుదైన గౌరవం దక్కింది. ఆలయంలో జరిగే విశేష పూజా కార్యక్రమాలకు నిత్య పూజలకు కుటుంబ సభ్యులతో వచ్చి ఆశీర్వాదాలు పొందాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. నంగునూరు చంద్రశేఖర్ నియామకం పట్ల రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు.

## తెలంగాణ సాహితి పురస్కారాన్ని అందుకున్న అన్నమ్మ

*ఆలేరు, నవంబర్ 11, ప్రభాతవార్త,*



వట్టి కోట ఆళ్వారు స్వామి జయంతిని పురస్కరించుకొని ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయిలో నిర్వహించిన కవితా పోటీలలో ఆలేరు పట్టణానికి చెందిన కవయిత్రి తూర్పాటి అన్నమ్మ తెలంగాణ సాహితి పురస్కారాన్ని అందుకున్నారు. నల్లగొండ లో తెలంగాణ సాహితి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్తల చేతులమీదుగా అన్నమ్మ ఈ పురస్కారాన్ని స్వీకరించారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో ఎంఏ తెలుగు చదువుతున్న అన్నమ్మ ప్రతిభను సాహిత్య వర్గాలు ప్రశంసించాయి. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం.ఏ. ఏజాజ్ అన్నమ్మను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయులు, జుకంటి సంపత్, కలకుంట్ల లోకేష్, మోతె తిరుపతి, వానరసి మార్క్, గడ్డమిది సాయినాథ్, పాము శివ పాల్గొన్నారు.

# బాధితులకు మొబైల్ ఫోన్లు అందజేత

**102 మొబైల్ ఫోన్లు రికవరీ**

**సైబర్ మోసగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలి**



ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

జిల్లా పోలీస్ కార్యాలయంలో సెల్ ఫోన్ రికవరీ మేళా మంగళవారం ఏర్పాటు చేసి జిల్లాలో ప్రజలు వివిధ రూపాల్లో పోగొట్టుకున్న 102 ఫోన్ల ను గుర్తించి రికవరీ చేసి జిల్లా ఎస్పీ నరసింహా చేతుల మీదుగా సంబంధిత మొబైల్ ఫోన్ల యజమానులకు (బాధితులకు) అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ సంవత్సరం 7వ దఫా మొబైల్ మేళా నిర్వహించి రికవరీ చేసిన మొబైల్స్ ను బాధితులకు అందజేసినట్లు తెలిపారు. ఈ పోర్టల్ ద్వారా ఇప్పటివరకు 2340 మొబైల్ లను రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందని అన్నారు. రూ.20 లక్షల విలువైన 102 మొబైల్స్ బాధితులకు అందించారు. ఇందుకుగాను జిల్లా పోలీసు చాలా కృషి చేసిందని, పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న సైబర్ వారియర్స్ నిరంతర శ్రమ ఫలితంగానే ఈ 102 మొబైల్ ఫోన్లోబాధితులకు అందించామని అన్నారు. వీటిని వివిధ రాష్ట్రాల నుంచి తెప్పించాము అని తెలిపారు. విలువైన సమాచారం బ్యాంక్ అకౌంట్స్, పాస్ వర్డ్స్, సోషల్ మీడియా అకౌంట్స్, వ్యక్తిగత ఫోటోలు మొదలైన వంటివి ఫోన్ లో నిక్షి ప్తం చేసుకుంటున్నాము అన్నారు. మొబైల్ చోరికి గురైనా, పోగొట్టుకున్నా అందులో ఉన్న సమాచారం పోతుంది. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులు కేవలం మొబైల్ ఫోన్ మాత్రమే కాకుండా తమ వ్యక్తిగత సమాచారంతో సహ డబ్బులను కూడా కోల్పోవడం జరుగుతుందన్నారు. సైబర్ మోసానికి గురై ఆర్థికంగా నష్టపోతున్నార ని అన్నారు. ప్రయాణ సమయంలో ప్రతిఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని, హెల్మెట్ తప్పక ధరించాలని, సీట్ బెల్ట్ పెట్టుకోవాలని నిబంధనలు పాటించాలని సూచించారు. పోయిన మొబైల్ ఫోన్లు మళ్లీ దొరకదనుకున్న బాధితులు జిల్లా పోలీసులు టెక్నాలజీ ఉపయోగించి ఫోన్ రికవరీ చేసి అందించినందుకు సంభందిత బాధితులు జిల్లా ఎస్పీ పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో వివిధ రూపాల్లో వినియోగదారులు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్ ను సీఈఐ ఆర్ అప్లికేషన్ ద్వారా రికవరీ చేసి బాధితులకు అప్పగించడంలో కృషి చేస్తున్న ఐ.టి కోర్ సిబ్బందిని, పోలీస్ స్టేషన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమం లో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డి సి ఆర్ బి డిఎస్పీ రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ఐటీ కోర్ ఆర్ఎస్ఐ రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త



## సూర్యాపేటలో విస్తృత తనిఖీలు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



డిల్లీలో జరిగిన బాంబు పేలుళ్ల సంఘటన సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహా ఆదేశాల మేరకు జిల్లాలో పోలీసు శాఖ భద్రత చర్యల్లో భాగంగా జిల్లా కేంద్రంలో మంగళవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా పౌరుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఈతనిఖీలు చేశారు. తనిఖీల్లో పాల్గొన్న డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసు కొత్త బస్టాండ్, హైటెక్ బస్టాండ్ ప్రాంగణాలలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. బస్సులు నిలుపు ప్రాంగణాలను, దుకాణాలు బస్సులు, ప్రయాణికుల లగేజ్ అనుమానిత వ్యక్తులను తనిఖీ చేశారు. పట్టణంలో మెరుగైన భద్రత కల్పించడం, డ్రగ్స్, గంజాయి లాంటి మాదకద్రవ్యాలు, నిషేధిత పదార్థాల అక్రమ రవాణా నిరోధించడం, కొత్త వ్యక్తుల కదలికలు నివారణ కోసం విస్తృతంగా ఈ తనిఖీలు నిర్వహించారు. గుర్తింపు నిర్ధారణ లేని వ్యక్తులకు, అనుమానితులు లాడ్జ్ ల నందు వసతి ఇవ్వవద్దు అని కోరారు. మాదకద్రవ్యాలు గుర్తించే డాగ్, పేలుడు పదర్థాలు గుర్తించే డాగ్, బాంబ్ స్క్వాడ్ సిబ్బంది తనిఖీలు చేశారు.

# విద్యతోనే ప్రజల్లో చైతన్యం

**కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

విద్యతో ప్రజలలో చైతన్యం తెచ్చేందుకు మౌలానా అబుల్ కలాం ఆజాద్ కృషి చేశారని జిల్లా కలెక్టర్ తేజేస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాల కనుగుణంగా ఉన్నత విద్య ను అభ్యసించే వారి సంఖ్య పెరగాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆయన137 వ జయంతి సందర్భంగా మంగళవారం సూర్యాపేట సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన దేశానికి మొట్టమొదటి విద్యాశాఖ మంత్రిగా, స్వతంత్ర సమరయోధుడుగా సేవలందించారని కలెక్టర్ అన్నారు. ఆనాటి పరిస్థితుల దృష్ట్యా బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేయడమే కాకుండా, బెంగాల్ కరువును దృష్టిలో ఉంచుకొని దేశానికి స్వాతంత్రం వస్తే తప్ప దేశ ప్రజలకు స్వేచ్ఛదక్కదని స్వతంత్రం కోసం పోరాటం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. బెంగాలీ, అరబ్బీ పర్షియా, ఉర్దూ, ఇంగ్లీష్ వంటి ఎన్నో భాషలలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ ప్రావీణ్యుడని, మైనార్టీ వర్గాల వారి సంక్షేమం కోసం ప్రత్యేకించి ఉర్దూ వార్తాపత్రికలను సైతం తెప్పించారని అన్నారు. ముస్లిం కమ్యూనిటీలో సాంఘిక సంస్కరణల కోసం కృషి చేశారని, అన్ని రంగాలలో ముస్లింలకు ప్రాతినిధ్యం ఉండాలని కోరుకున్నారని, ఐఐటీలు , ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, జామియా ఇస్లామీయ యూనివర్సిటీ తో పాటు, ఉన్నత విద్యా సంస్థల ఏర్పాటుకు కృషి చేశారని, ప్రజల్లో విద్య ద్వారా చైతన్యం తీసుకువచ్చేందుకు కృషి



చేశారని, అభివృద్ధికి విద్య ఒక్కటే మార్గమని ఆయన ప్రగాఢంగా విశ్వసించారని తెలిపారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ చరిత్రను పాఠశాల విద్యార్థులకు పాఠశాల విద్యలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.. విద్యార్థులను ప్రోత్సహించి ముందుకు తీసుకు వెళ్లడం ద్వారా అభివృద్ధి సాధ్యమవుతుందని, సూర్యాపేట జిల్లాను అంతర్జాతీయ స్థాయిలో నిలిపేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు .జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి శ్రీనివాస్ ,పలువురు మైనార్టీ పెద్దలు కలీం అహ్మద్,అబూబాకర్ సిద్దికి, అంజద్ అలీ, టిఎన్జీవో సెక్రటరీ శ్యామ్ తదితరులు మాట్లాడారు.మత పెద్ద అక్తర్ మౌలానా, ముస్లిం మైనారిటీ లీడర్ , అంజద్ అలీ, తెలంగాణ మైనారిటీస్ ఎంప్లాయిస్ ప్రెసిడెంట్ షేక్ బడే సాబ్, స్కూల్ అసిస్టెంట్ జాఫర్ షేక్,అడ్వకేట్,ఉర్దూ జర్నలిస్ట్ ఖలీల్ అహ్మద్, వక్ఫ్ బోర్డు మాజీ వైస్ చైర్మన్ అబూబాకర్ సిద్ధిఖీ, ,మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ షేక్ గౌస్,ఉర్దూ జర్నలిస్ట్ ఖలీల్ అహ్మద్ అఫిజ్,ట్రైబల్ వెల్ఫేర్ అధికారి శంకర్, డి టి ఓ రవి కుమార్,డి డబ్ల్యు ఓ నరసింహ రావు, డి సి హెచ్ ఎస్ వెంకటేశ్వర్లు, ఏ డి ఎస్ ఎల్ ఆర్ శ్రీనివాసరెడ్డి,డి వై ఎస్ ఓ వెంకటరెడ్డి,అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ పేరున నకిలీ ఫేస్బుక్ ప్రొఫైల్

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

జిల్లా ఎస్పీ కె. నరసింహ పేరున సైబర్ మోసగాళ్లు ఒక నకిలీ ఫేస్బుక్ ప్రొఫైల్ క్రియేట్ చేశారు. సదరు ఫేస్బుక్ ప్రొఫైల్ నుండి వచ్చే మెసేజ్ లకు , సమాచారానికి ఎవరు స్పందించవద్దని ఎస్పీ నరసింహ తెలిపారు. నకిలీ ప్రొఫైల్ నుండి డబ్బులు అడిగినా, వ్యాపారం బాగుంది పెట్టుబడి పెట్టండి అని అడిగిన ఎవరు స్పందించవద్దన్నారు. నకిలీ ఫేస్బుక్ అకౌంట్ కు ఎవరు స్పందించవద్దని జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. బ్లాక్ చేసేందుకు ఎఫ్ బి ప్రొఫైల్స్ నుండి ఫేక్ అని రిపోర్టు చేయాలని అన్నారు.

## రామన్నగూడెంలో కొత్త కరెంటు స్తంభాల ఏర్పాటు

జాజిరెడ్డిగూడెం నవంబర్ 11 (ప్రభాతవార్త)

తుంగతుర్తి నియోజకవర్గం జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామంలో ప్రమాదకరంగా ఉన్న పాత కరెంటు స్తంభాలను తొలగించి, కొత్త స్తంభాలను ఏర్పాటు చేశారు. ఈ పనులు సూర్యాపేట జిల్లా డీసీసీ ఉపాధ్యక్షుడు దారూరి యోగానంద చార్యుల సహకారంతో చేపట్టడం జరిగింది.ఇటీవలి కాలంలో గ్రామంలోని పలు ప్రాంతాల్లో కరెంటు స్తంభాలు దెబ్బతిని ప్రమాదకరంగా మారడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు గ్రామ యువత ముందడుగు వేసి, ప్రజా అవసరాన్ని గుర్తించిన యోగానంద చార్యులు తక్షణమే స్పందించి కొత్త స్తంభాల ఏర్పాటు జరిగేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో రామన్నగూడెం సోషల్ మీడియా కోఆర్డినేటర్ దొరపల్లి సాయి కుమార్, వంగూరి నరేష్, మంద కిషన్, తాటిపాముల కిరణ్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు విద్యుత్ సదుపాయాల అభివృద్ధిపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, ఈ చర్యతో గ్రామంలో విద్యుత్ సరఫరా మరింత సురక్షి తంగా మారిందని పేర్కొన్నారు.

## ఆయిల్ పామ్ తోటలను సాగు చేయాలి

నాగారం నవంబర్ 11(ప్రభాత వార్త)

వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ తోటలను సాగు చేసి రైతులు అధిక ఆదాయం పొందాలని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి తీగల నాగయ్య కోరారు. మంగళవారం మండల పరిధిలోని పణిగిరి,ఈటూర్ గ్రామాల్లో ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని రైతులను కలిసి ఆయిల్ పామ్ సాగు పైన రైతు అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్ తోటలను సాగు చేసినట్లు అయితే రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని అన్నారు.ఆయిల్ పామ్ తోటనాటిన నాలుగవ సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభమవుతుంది అని తెలిపారు.ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం బిందు సేద్యం, ఎరువులకి, అంతర పంటలకు రాయితీలు ఇస్తుందన్నారు. ఎరువులు మరియు అంతర పంటల యాజమాన్యానికి ఒక ఎకరానికి రూపాయలు 4200/ చొప్పున మొదటి



నాలుగు సంవత్సరాలు ప్రోత్సాహకం గా డబ్బులు ఇవ్వబడుతుందని చెప్పారు. నమ్మకమైన నీటి వసతి గల రైతులు లాభదాయకమైన ఆయిల్ పామ్ పంటను సాగు చేసి, అధిక ఆదాయం పొందవచ్చునని తెలిపారు. ఒక ఎకరానికి దిగుబడి పది టన్నుల వరకు వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి డివిజన్ ఉద్యాన అధికారిని ప్రమిత పతంజలి ఆయిల్ పామ్ మేనేజర్ వి శశి కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ పి అశోక్,క్షేత్ర సహాయకులు భద్రాచలం, నాగరాజు, రమేష్, సందీప్ అశోక్, శివశంకర్, కరుణాకర్,లింగయ్య, పలువురు రైతులు పాల్గొన్నారు.

## వరి కల్లాల పరిశీలన, మిడ్ డే మీల్స్‌పై అధికారుల సంయుక్త పర్యవేక్షణ

జాజిరెడ్డిగూడెం నవంబర్ 11 (ప్రభాత వార్త)

జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని పలు గ్రామాల్లో అధికారులు పర్యటన నిర్వహించారు. ముందుగా తహసీల్దార్ శ్రీకాంత్ కుంచమర్తి గ్రామంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి వరి కల్లాలను పరిశీలించారు. ఇప్పటివరకు 2007.69 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు జరిగినట్లు తెలిపారు.తదుపరి తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో పి.యూస్సీ తో కలిసి అడివేముల గ్రామంలోని ఎన్‌డీసీఎంఎస్ పిపిసీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు తడిదాన్యం ఆరబెట్టాలని, ధాన్యంలో తేమ తగ్గించాక మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. రైతుల సమస్యలను తెలుసుకుని తగిన సూచనలు అందించారు.తరువాత తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో పి.యూస్సీ తో కలిసి జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించి మిడ్ డే మీల్స్ నాణ్యతను పరిశీలించారు. విద్యార్థుల హాజరు, భోజన పంపిణీ, పరిశుభ్రత తదితర అంశాలను సమీక్షి ంచారు.తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో పి.యూస్సీ సంయుక్త పర్యవేక్షణలో మండల పరిధిలో ధాన్యం కొనుగోలు, విద్యాసంస్థల కార్యక్రమాలు సజావుగా కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించాలి

బూరుగు కృష్ణారెడ్డి

చౌటుప్పల్, నవంబర్ 11 (ప్రభాతవార్త):

మండలం, మున్సిపాలిటీలోని ప్రధాన సమస్యలను పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సిపిఎం పార్టీ కార్యక్రమంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలని త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. చౌటుప్పల్ మండలంలో ని గ్రామాలలో వర్షాలకు లింకు రోడ్లు, డ్రైనేజీలు అస్తవ్యస్తంగా తయారయ్యాని, వాటిని త్వరగా పున నిర్మాణాలు చేపట్టాలన్నారు. కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల మార్కెట్లో ఉన్నటువంటి ధాన్యం తడవడం వల్ల ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ప్రభుత్వం రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ఉందని అన్నారు. త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితుల నోటీసుల పేరుమీద ప్రభుత్వ అధికారులు బెదిరిస్తున్నారని భూ నిర్వాసితులకు మార్కెట్ ధరలు ఇచ్చి రైతులను కాపాడాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, నాయకులు రాగిరి కిష్టయ్య, గోశిక కరుణాకర్, చీక సంజీవరెడ్డి, తడక మోహన్, బోయ యాదయ్య, చింతల సుదర్శన్, పల్లె మధు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదానం

చౌటుప్పల్, నవంబర్ 11 (ప్రభాతవార్త):

మలాదరులకు నిత్య అన్నదాన కార్యక్రమములో భాగంగా మంగళవారం స్థానిక శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో రెండవ రోజు అన్నదానం కార్యక్రమము నిర్వహించారు. కొయ్యడ నర్సింహా గౌడ్ లక్ష్మమ్మ కుమారులు కొయ్యడ వెంకన్న పారిజాత, గాలయ్య అనిత, శేఖర్ ప్రవళిక లు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నదానం నిర్వాహకులు తోర్పునూరి నర్సింహ గౌడ్ సన్నిధానం గురుస్వామి చెరుకు అశోక్ గౌడ్, కళ్ళెం నాగరాజు గౌడ్, చెవగొని మహేష్ గౌడ్, స్వాములు మార్గం శేఖర్ యాదవ్, అందోజు సన్నిధ్ చారి, పోల్దాస్ రాజు, దాసరి మురళిస్వామి, బందరవు శివగౌడ్, చెరుకు చైతన్య , తోర్పునూరి సాయి, సాయిలుగౌడ్ , ఆలయ ప్రధాన అర్చకులు పగిదోజు సంతోష్ కుమార్ శాస్త్రి, ఆలయం కమిటీ సభ్యులు, చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిసర రాజకీయ నాయకులు, పారిశ్రామిక వేత్తలు తదితరులు పాల్గొన్నారు.





# ధాన్యం దోపిడి

## ట్రక్ షీట్లల్లో ఒకలాగా, దిగుమతిలో మరోలా దాన్యం బస్తాలనే దాచేస్తున్న కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు మిల్లర్ల లెక్కింపుతో వెలుగులోకి నిర్వాకం

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:

ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల తీరు దొరికితే దొంగ అన్న చందనంగా మారింది .రైతులు ఆరుగాలం చెమటోడ్చి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి ధాన్యం బస్తాలను తూకాల అనంతరం దాచేస్తూ దగాకు పాల్పడుతున్నారు .దాన్యంలోడుతో వెళ్లిన లారీ లేదా ఇతర వాహనాలను తూకం వేయగా అసలు నిర్వాకం వెలుగులోకి వచ్చింది .వాహనంలో లోడిచేసిన బస్తాలకు అనుగుణంగా రావాల్సిన తూకం రాకపోవడంతో అనుమానించిన ఓ మిల్లు యజమాని బస్తాలను ఒక్కొక్కటిగా లెక్కించగా ఈ మోసం బయటపడింది. దాచేస్తే తాగని సత్యం లాగా నిర్వాహకుల బండారం బయటపడింది. దీంతో మొత్తంగా రైతులను ,మిల్లర్ల ను మోసం చేసే విధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల వ్యవహారంపై అధికారులు సీరియస్ అయినట్లు సమాచారం. యాదాద్రి భువనగిరి జిల్లాలోకొన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో బహిర్గతం అయింది.ఇటీవల యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సంగ్నే గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో ధాన్యం బస్తాల లెక్కల్లో మోసం మరోసారిబహిర్గతమైంది. ట్రక్‌లో లోడ్ చేసిన బస్తాల సంఖ్య షీట్లలో ఒకలా, లెక్కింపులో మరోలా తేలింది. వాహన తూకం గణాంకాలు సరిపోలకపోవడంతో అనుమానం వచ్చిన పోచంపల్లి మండలంలోని ఎస్ ఎల్ వి బార్ బాయిల్డ్ మిల్లు యజమాని ఒక్కో బస్తాను స్వయంగా లెక్కించగా ట్రక్ షీట్లో చూపించినదానికంటే దాదాపు 5 బస్తాలు తక్కువగా ఉన్నట్లు తేలింది. వాస్తవంగా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ట్రక్ షీట్లో 870 బస్తాలను నమోదు చేస్తే వాస్తవంగా లారీలో మాత్రం 865 ఉండడంతో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు చేసిన తప్పులు మరోసారి బయటపడినట్లు అయింది .సదర్ ట్రక్ షీట్లో నమోదు చేసిన తప్పుడు వివరాలను మార్చి సరి చేసినట్లు సమాచారం.

### మిల్లర్ల సాక్ష్యాలతో ముందుకు..

..ఈ మోసం గురించి మొదట మిల్లర్ సాక్ష్యాలను సేకరించారు.. ట్రక్ తూకం, బస్తాల లెక్కల మధ్య తేడాలను చూపించడంతో అనుమానం వచ్చిన మిల్లర్ లారీలో ఉన్న ధాన్యాన్ని బస్తాల వారిగా కొనుగోలు కేంద్రాల నిర్వాకుల ముందే లెక్కించడంతో అసలు సమస్య వెలుగులోకి వచ్చింది.

### దిద్దుబాటు చర్యల్లో అధికారులు...

మిల్లులకు ధాన్యాన్ని పంపే సందర్భంలో కొనుగోలు కేంద్రాల నిర్వహకులు అవకతవకలకు పాల్పడుతున్నారన్న ఆరోపణల విషయంపై జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి టి. నాగిరెడ్డి స్పందిస్తూ ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రైతు పండించిన ప్రతి చివరి గింజ కొనే వరకు అన్ని శాఖల అధికారులతో సమన్వయంతో ముందుకు పోతున్నామని, ఎక్కడ ఎటువంటి అక్రమాలు చోటు చేసుకున్న బాధ్యులపై క్రిమినల్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు . ధాన్యం తూకాలతో పాటు తూకం వేసిన బస్తాలను కేంద్రాల నుంచి మిల్లులకు పంపే సందర్భంలో ఎటువంటి అవకతవకలకు పాల్పడ్డ బాధ్యులపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు. రైతు ధాన్యంపై ఎవరికీ దోపిడి హక్కు లేదు. ఎక్కడైనా అక్రమ తూకం, బస్తాల దాచివేత, తప్పుడు లెక్కలు ఉంటే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న బస్తాల లెక్కల మోసం , ఒక చిన్న తప్పిదం కాదు, అది రైతుల విశ్వాసానికి దెబ్బ.

# ప్రైవేట్ ఉపాధ్యాయులను ప్రభుత్వం ఆదుకోవాలి

మోతె, నవంబర్ 11 (ప్రభాత వార్త).

.మండలంలోని మామిళ్ళగూడెం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర విద్యాలయం ఉపాధ్యాయుడు గా పనిచేస్తున్న షేక్ సైదులు గుండెపోటుతో మృతిచెందిన విషాద ఘటనపై తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ సంతాపం తెలిపింది.ఈ సందర్భంగా టి.పీ.టి.ఎల్.ఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు జే. నరసింహారావు మాట్లాడుతూ,"ప్రైవేట్ ఉపాధ్యాయులు విద్యారంగానికి వెన్నెముకలుగా ఉన్నారు. వారి సేవలకు తగిన గౌరవం ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత. మరణించిన ప్రతి ప్రైవేట్ ఉపాధ్యాయుని కుటుంబానికి ప్రభుత్వం కనీసం రూ.25 లక్షల పరిహారం ప్రకటించి ఆదుకోవాలి" అని డిమాండ్ చేశారు.మృతుడు సైదులు కుటుంబానికి టి.పీ.టి.ఎల్.ఎఫ్ తరఫున దాన సంస్కారాల నిర్వహణకు ఆర్థిక సహాయం అందజేసినట్లు ఆయన తెలిపారు. కుటుంబానికి ఫెడరేషన్ పూర్తి మద్దతుగా ఉంటుందని నరసింహారావు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు జానీ మియా, జిల్లా కార్యదర్శి ఎం. వీరయ్య, సపియ, జానీ పాషా, అజారుద్దీన్, అబ్దుల్ ఆజాద్, సైదులు,రాములు, నరసయ్య,మల్లేష్ , రమేష్, పుల్లయ్య, సునీల్ తదితరులు పాల్గొన్నారు.



# ఢిల్లీ పేలుడు ఘటన పర్యవసానంగా హనుమకొండలో భారీ తనిఖీలు

నవంబర్ 11, (ప్రభాతవార్త,

హన్మకొండ టౌన్ :సోమవారం సాయంత్రం ఢిల్లీలో ఎర్రకోట వద్ద భారీ పేలుళ్ల సందర్భంగా కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా హై అలర్ట్ ప్రకటించింది. పర్యవసానంగా హనుమకొండ సిఐ మచ్చ శివకుమార్ ఆధ్వర్యంలో నగరంలోని అనేక ప్రాంతాల్లో భారీ తనిఖీలు జరిగాయి. దానిలో భాగంగా హనుమకొండ బస్టాండ్ లో ప్రయాణికుల బ్యాగులు చెక్ చేసి పేలుడు పదార్థాలు ఏమైనా ఉన్నాయా అని తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై కిషోర్, ఎ.ఎస్.ఐ సర్వేశం లతోపాటు ఆర్టీసీ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్.ఎస్.ఐ సతీష్, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్స్ బాసాని రవి, డి. ఎల్. రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# దివిస్ ఉచిత వైద్య శిబిరం

చౌటుప్పల్, నవంబర్ 11(ప్రభాతవార్త):




మండల వ్యాప్తంగా డివిస్ ల్యాబొరేటరీస్ ఆధ్వర్యంలో యాజమాన్యం చేపడుతున్న వివిధ సంక్షేమ పథకాలను, వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్ సిహెచ్.విజయలక్ష్మి మ్మ కోరారు. మంగళవారం మండలంలోని ఎస్.లింగోటం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న సుమారు 278 మంది విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు వైద్యులు డా.జయంత్ కుమార్, డా.శివలు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఉచితంగా సమకూర్చిన మందులు నోట్ బుక్స్ బ్యాగు లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం రెడ్డి, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది దివిస్ ప్రతినిధులు ఎస్ సాయి కృష్ణ , జి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటాలి

మిర్యాలగూడ, నవంబర్ 11: (ప్రభాతవార్త:

విద్యార్థుల్లో క్రీడల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు దోహదపడే క్రీడాంశాలలో క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాలెపాటి అన్నారు. మిర్యాలగూడ మండలంలోని శ్రీనివాస్ నగర్ లో గల దామరచర్ల బీసీ గురుకుల పాఠశాలలో మంగళవారం నిర్వహించిన బాలికల జిల్లా స్థాయి క్రీడలను ఆయన క్రీడాజ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ గురుకులాల ఆధ్వర్యంలో అండర్ 14 !!19 విభాగాలలో బాలికలకు వివిధ క్రీడాంశాల్లో నిర్వహిస్తున్న వలు క్రీడలలో తమ సత్తా చాటాలన్నారు. విద్యార్థినిలు విద్యతోపాటు క్రీడలలో చక్కగా రాణించి దేహదారు ఢ్యం, స్నేహ సంబంధాలను పెంపొందించుకోవాలన్నారు. ఆటల ప్రారంభ రోజున డిస్క్ త్రో విగ విభాగంలో దామర చర్ల పాఠశాలకు చెందిన ఇంటర్ సెకండియర్ ( ఎంపీసీ )విద్యార్థిని మొదటి స్థానంలో నిలిచారన్నారు. అదేవిధంగా హై జంపులో అదే పాఠశాలకు చెందిన ఇంటర్ మొదటి సంవత్సరం( ఎంపీసీ)విద్యార్థిని సిహెచ్ గాయత్రి ప్రథమ స్థానంలో, ఇంటర్ సెకండియర్ (ఎంపీసీ) బీ.స్పందన ద్వితీయ బహుమతి సాధించినట్లు తెలిపారు. లాంగ్ జంప్ లో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థిని( ఎంపీసీ ) సిహెచ్ గాయత్రి ద్వితీయ బహుమతి, వాలీబాల్, ఖోఖో క్రీడల్లో లీగ్ మ్యాచ్లు కొనసాగుతున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ కే. ఉమాదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు శ్రీరాముల సురేష్ కుమార్, ఎంఈఓ బాలు నాయక్, వైస్ ప్రిన్సిపాల్ నాగలక్ష్మి మ్మ, ఉపాధ్యాయులు రజిత, సునీత, పీడీలు శ్రీనివాసరావు, భాస్కర్ పిఈటిలు తదితరులున్నారు.

# 13న జరిగే బీసీల ధర్మ పోరాట దీక్ష ను విజయవంతం చెయ్యండి

.(ప్రభాతవార్తసుబేదారి:



బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థ ఎన్నికల్లో 42!! రిజర్వేషన్ల సాధనకై బీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నేల 13న, హన్మకొండ ఏకశిలా పార్క్ ముందు ఒక్క రోజు బీసీల ధర్మ పోరాట దీక్ష వరంగల్ ఉమ్మడి జిల్లా బీసీ జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టనున్నట్లు బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. 13న జరిగే బీసీల ధర్మ పోరాట దీక్ష కు బీసీ సంఘాల నాయకులు, బీసీ కుల సంఘాల నాయకులు, బీసీ మేధావులు, బీసీ ఉద్యోగస్తులు, ప్రజా సంఘాల నాయకులు, బీసీ మహిళలు, బీసీ యువత, బీసీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని బీసీ ధర్మ పోరాట దీక్ష ను విజయవంతం చెయ్యాలని పిలుపు నిచ్చారు.

## రైతులు తెచ్చిన ధాన్యాన్ని జాప్యం లేకుండా కొనుగోలు చేయాలి

**తిరుమలగిరి నవంబర్ 11ప్రభాతవార్త**

సరైన తేమశాతం తో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని జాప్యం చేయకుండా వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. మంగళవారం ఆయన సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి మండలం తొండ, కోక్యా నాయక్ తండా,ఫణిగిరి లలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు ముందుగా తొండ లో ఎఫ్ పి వో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ఆ కొనుగోలు కేంద్రానికి ట్యాగింగ్ చేసిన మిల్లు వివరాలు ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టిన తర్వాత ముందు పంపించాలని ఇదివరకే చెప్పడం జరిగిందని, ధాన్యం తడిచినప్పటికి ఇబ్బంది లేకుంటే మిల్లులకు పంపించాలని , పౌరసరఫరాల అధికారులు మిల్లర్లతో మాట్లాడి ధాన్యం తీసుకునే విధంగా చర్చించాలన్నారు. అనంతరం ఇదే మండలం కోక్యానాయక్ తాండ లో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని



సందర్శించి ధాన్యం డ్రైయర్ ను పరిశీలించారు. టాబ్ ఎంట్రీ ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ,తూకం సరైన విధంగా ఉండేలా చూసుకోవాలని చెప్పారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రానికి సరైన తేమ శాతం తో ధాన్యం వచ్చినట్లయితే జాప్యం చేయకుండా వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని ఆదేశించారు . ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి మోహన్ బాబు ,పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాము,తిరుమలగిరి తహసిల్దార్ హరిప్రసాద్, ఏపిఎం సుజాత మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు ఏఈఓ వెంకటరెడ్డి ఐకెపి నిర్వాహకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ కవి తెలంగాణ రాష్ట్ర గీత రచయిత అందెశ్రీకి నివాళులు

అందెశ్రీకి నివాళులు అర్పించిన తెలంగాణ సాంస్కృతిక సారధి సూర్యాపేట నల్లగొండ జిల్లాల అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్. వేముల పుష్పలత



**తిరుమలగిరి నవంబర్ 11 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర గేయ రచయిత.కవి. ఉద్యమ యోధుడు అందెశ్రీ మృతితో రాష్ట్ర ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయన ఆకస్మిక మరణం తెలంగాణ సాంస్కృతిక. సాహిత్య రంగానికి తీరని లోటు అని తెలంగాణ సాంస్కృతిక సారథి సూర్యాపేట నల్లగొండ జిల్లాల అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్. వేముల పుష్పలత అన్నారు. మంగళవారం నాడు వారు మాట్లాడినారు. జిల్లాలోని సాంస్కృతిక సారధి కళాకారులు అంతిమయాత్రలో పాల్గొని కడసారి కన్నీటి వీడ్కోలు పలికి పాటలతో నివాళులు అర్పించినారు ఈ అంతిమయాత్రలో సారధి కళాకారులు ఉద్యమకారులు. తెలంగాణ సాంస్కృతిక సారధి ఉమ్మడి నల్లగొండ జిల్లా కళాకారులు. గడ్డం ఉదయ్. పాక ఉపేందర్. దాన శేఖర్. ఈర్ల సైదులు. వేముల శ్రావణ్. వేణు.రాయి వసంత. కరుణ. సంధ్యారాణి. జానకి. సైదమ్మ. మంజుల. నాగలక్ష్మి ృ. శిరీష.మల్లమ్మ. ప్రియదర్శిని. ఉద్యమ కవులు కళాకారులు ఉద్యమకారులు పాల్గొని నివాళులు అర్పించారు.

## ఎస్సారెస్పీ కాలువకు దామోదర్ రెడ్డి పేరు పెట్టడము పై హర్షం

**.తిరుమలగిరి నవంబర్ 11 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ఎస్సారెస్పీ కాలువ (స్టేజ్ 2) కు మాజీ మంత్రి స్వర్గీయ రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పేరు పెట్టడం ఎంతో మంచి నిర్ణయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సంకెపల్లి కొండల్ రెడ్డీ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గం తో పాటు జిల్లాలో లో చాలా ప్రాంతాలు కరువు కాటాకాలతో ప్రజలు ఇబ్బందులు పడేవారాని, వర్షాలు వస్తేనే త్రాగు నీరు, సాగు నీరు అందెదని, రైతులు మొత్తం వర్షదారం మీదనే ఆధారపడి పంటలు వేసుకునే వారాని తెలిపారు. ఈ ప్రాంతాము మొత్తం కరువు, కాటకాలతో అల్లాడుతుంటే ఈ ప్రాంత ప్రజల పక్షాన గోదావరి జలాల కోసం అప్పటి ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చాడాన్నారు. అప్పటి ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో శిలాఫలకం



వేసి నిధులు మంజూరు చేయకుంటే శిలాఫలకం వద్ద రక్త తర్పణం చేయడం తో పాటు, శిలాఫలకం వద్ద మొక్కలు నాటి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చిన ఘనత దామోదర్ రెడ్డి దే అన్నారు.2004 కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన జలయజ్ఞంలో భాగంగా నిధులు కేటాయింపజేసి ఎస్సారెస్పీ కాలవలను తవ్వించిన ఘనత దామన్నదే అని కొనియాడారు.కాలువలు తవ్వించడమే కాక కాలువల ద్వారా గోదావరికాలువల ద్వారా గోదావరి జలాలు తీసుకొచ్చిన ఘనత దామోదర్ రెడ్డికి దక్కిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కాలువకు దామోదర్ రెడ్డి పేరు పెట్టడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని అన్నారు.

## గ్రూప్ 2 ఉద్యోగం సాధించిన మేస్త్రి కొడుకు

**తిరుమలగిరి నవంబర్ 11 ప్రభాతవార్త**



తిరుమలగిరి పట్టణంలో ప్రముఖ ఇంటి నిర్మాణ మేస్త్రి షేక్ రహీం యాకుబ్బీ కుమారుడు యాకుబ్ పాష గ్రూప్ 2లో ఉద్యోగం పొంది జనగామ జిల్లా కలెక్టరేట్ లో సహకార శాఖలో అసిస్టెంట్ రిజిస్టార్ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తల్లిదండ్రులకు, యాకూబ్ పాష కు సన్మానం చేశారు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రామ్ ప్రభు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువును ఇష్టపడి కష్టపడి చదివితే గొప్ప గొప్ప విజయాలతో పాటు, మంచి, ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవోచ్చని, ఉద్యోగాలు, రావడం వల్ల తల్లిదండ్రులకు, గురువులకు, ప్రాంతానికి, మంచి పేరు తేవడం సంతోషకరమని, ఇంకా మన యొక్క తెలివితేటలను, జ్ఞానాన్ని ఉపయోగించి ఉన్నతమైన అవకాశాలు అందిపుచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘ నాయకులు వంగరి బ్రహ్మం, ముద్దంగుల యాదగిరి, దుస్స రామ్మూర్తి, దేవులపల్లి గణేష్, గూడూరు వెంకన్న, వంగరి సోమకృష్ణ, పాల్గొన్నారు.

## జాజిరెడ్డిగూడెం షైనీకి రాష్ట్ర స్థాయి అవకాశం

**జాజిరెడ్డిగూడెం నవంబర్ 11 (ప్రభాత వార్త)**



ఎస్‌జిఎఫ్ క్రీడల్లో భాగంగా నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో హైజంప్ విభాగంలో జెడ్పీహెచ్ఎస్ జాజిరెడ్డిగూడెం విద్యార్థిని నోముల షైనీ (8వ తరగతి) అద్భుత ప్రదర్శన కనబరచి మొదటి స్థానంలో నిలిచింది.దీంతో షైనీ రాబోయే నవంబర్ 14, 15, 16 తేదీలలో సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్స్ లో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ మీట్‌కు ఎంపికైంది.ఈ సందర్భంగా మండల విద్యాధికారి బాలు నాయక్, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు ఆర్. సైదులు, ఉపాధ్యాయులు జె. పురుషోత్తం, కె. సంపత్, డి. రమేష్, జి. జ్ఞానేశ్వరి, ఫిజికల్ డైరెక్టర్ ఎల్. సైదులు, సిబ్బంది జి. శంకర్, డి. కిషోర్ తదితరులు షైనీని అభినందించారు.

## అందెశ్రీ కి నివాళులు

**తిరుమలగిరి నవంబర్ 11 ప్రభాతవార్త**

తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని పూలే చౌరస్తా వద్ద దళిత బహుజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గేయ రచయిత,మట్టి మనుషుల యెతలను పాటలుగా మలచి జనాన్ని జాగృతం చైతన్యం చేసిన మహాకవి అందెశ్రీ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. అందెశ్రీ మట్టి పొరల్లోంచి పుట్టుకొచ్చిన సహజ కవి అని, ఆయన తెలంగాణ ఉద్యమానికి కాకుండా మానవ సమాజంలో చైతన్యాన్ని రగిలించే కవిత్వాన్ని సాహిత్యాన్ని పాటల పద్యాల కతాంశాల రూపంలో అందించి జాగృతం చేసిన మహాకవి అని కొనియాడారు. తెలంగాణ సాహిత్య రంగంలో తరగని గని అందెశ్రీ. నేటి సమాజంలో అందెశ్రీ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లన్న, ఎంఎస్పి ఉమ్మడి జిల్లా ఇన్చార్జి కందుకూరి సోమన్న మాదిగ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంబాబు జిల్లా నాయకులు వంగరి బ్రహ్మం, ప్రజానాట్యమండలి కళాకారులు బూర్గుల ప్రభాకర్, కడెం లింగయ్య, పులిమామిడి సోమన్న,బిక్షం,రమేష్,చేను శ్రీను, బిజెపి జిల్లా నాయకులు వై. ధీనదయాల్,పత్తెపురం యా దగిరి,సో మనారాయణ,యాదగిరి,సోమయ్య,ననుబాల మల్లయ్య,జేరిపోతుల యాదగిరి,రూపని వెంకన్న దళిత బహుజన ప్రజా సంఘాల నాయకులు యువత భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేయాలి

**సూర్యాపేట టౌన్, నవంబర్ 11, ప్రభాతవార్త:**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కనీస సౌకర్యాలు లేవని, పేదల వైద్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో స్పష్టం అవుతుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ములకలపల్లి రాములు, మట్టి పెల్లి సైదులు లు ఆరోపించారు. మంగళవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా జిల్లా వ్యాప్తంగా ఉన్న 26 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, నాలుగు ఏరియా ఆసుపత్రుల లో నెలకొన్న సమస్యలపై సర్వే నిర్వహించి సర్వేలో వచ్చిన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ముందు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి వారు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కనీస మౌలిక సమస్యలు పరిష్కారం కావడం లేదు అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చిన రోగులకు త్రాగునీరు, కూర్చోవటానికి కుర్చీలు లేవన్నారు. ఏ ఒక్క ఆసుపత్రిలో జనరేటర్ సౌకర్యం లేదన్నారు. ఆసుపత్రికి వచ్చిన రోగులకు ఎక్స్ రే లేకపోవడంతో ప్రైవేటు ఎక్స్ రే సెంటర్లకు వెళ్లి పరీక్షలు నిర్వహించుకోవలసిన పరిస్థితి వస్తుందన్నారు. అనేక ఆసుపత్రులలో డాక్టర్, స్టాఫ్ నర్స్, ఫస్ట్ ఏఎన్ఎం, సెకండ్ ఏఎన్ఎం, అటెండర్, డేటా ఎంట్రీ ఆఫీసర్, ల్యాబ్, టెస్టులు వంటి సౌకర్యాలు లేవన్నారు. ప్రస్తుత పరిస్థితులలో అనేకమంది కిడ్నీ సమస్యతో డయాలసిస్ చేసుకోవడానికి ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తే డయాలసిస్ సెంటర్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కనీసం అన్ని రకాల మందులు దొరకటం లేదన్నారు. అనేక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది కలిసి సమావేశాలు చేసుకోవడానికి కనీసం మీటింగ్ హాల్ లేకపోవడంతో చెట్ల కింద సమావేశాలు చేసుకుంటున్నారని ప్రభుత్వం తక్షణమే అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మీటింగ్ హాల్ నిర్మాణానికై నిధులు మంజూరు చేయాలన్నారు. మునగాల మండల కేంద్రంలో గతంలో పోస్టుమార్టం కేంద్రం ఉండేదని ప్రస్తుతం మునగాలలో పోస్టుమార్టం కేంద్రం లేకపోవడంతో జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగి మృతి చెందినప్పుడు పోస్టుమార్టంకు కోదాడకు వెళ్ళవలసి వస్తుందన్నారు. ప్రభుత్వం తక్షణమే మునగాల మండల కేంద్రంలో పోస్టుమార్టం కేంద్రాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్వి నందాలాల్ పవర్ కు, డిఎంహెచ్ ఓ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పులుసు సత్యం, సోమపంగు జానయ్య, పోసనబోయిన హుస్సేన్, మిట్టపల్లి లక్షి ృ, గుంజ వెంకటేశ్వర్లు, కడెం కుమార్, పేరుమాండ్ల రాజారావు, అంజపల్లి లక్ష ృయ్య, కొండమీది రాములు, ఆరే రామకృష్ణారెడ్డి, బచ్చల కూర రాందాస్, దేవరకొండ యాదగిరి, బొప్పాని సులేమాన్, షేక్ జహంగీర్, ఇట్ట మల్ల స్టాలిన్, గుర్రం గోపాల్ రెడ్డి, కంచు గట్ల శ్రీనివాస్, షేక్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వీధి వ్యాపారులకు అవగాహన సమావేశం

**తిరుమలగిరి నవంబర్ 11 ప్రభాతవార్త**



తిరుమలగిరి పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ అధికారులు మరియు పోలీస్ అధికారుల సమక్షంలో వీధి వ్యాపారులతో సమావేశం నిర్వహించబడింది.సమావేశంలో ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తిరుమలగిరి చౌరస్తా నుండి 100 మీటర్ల పరిధిలో ఎట్టి పరిస్థితుల్లోనూ చిరు వ్యాపారాలు నిర్వహించరాదని తెలియజేశారు. మున్సిపల్ అధికారులు నిర్ణయించిన సెట్‌బాక్స్ ప్రాంతాలలోనే వ్యాపారం జరపవలసినదిగా సూచించారు.పైన పేర్కొన్న సూచనలను పాటించని వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. పైన తెలిపిన ప్రకారము వ్యాపారం నిర్వహించినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని వారు చెప్పారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ , పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు మరియు స్థానిక చిరు వ్యాపారులు పాల్గొన్నారు.

# దారులు దారుణం..

పట్టించుకోని అధికారగణం
కంకర తేలి గుంతలమయంగా పల్లె రోడ్లు
రాకపోకలకు ప్రయాణికుల ఇబ్బందులు
మరమ్మతులు చేయించాలని వేడుకోలు








మోతె నవంబర్ 11(ప్రభాత వార్త)..

.కొన్ని ఏళ్ల క్రితం నిర్మించిన రోడ్లు మరమ్మతులకు నోచుకోక ఇటీవల వచ్చిన వర్షాలకు ఛిద్రమయ్యాయి. మోకాలి లోతు గుంతలు పడి వీటిపై ప్రయాణం ప్రజల పాలిట శాపంగా మారిందని మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మండలంలోని కొత్తగూడెం మామిళ్లగూడెంవిభళా పురంఉర్లుగొండకూడలి వరకు సుమారు 18 కిలోమీటర్ల తారు రోడ్డు భారీ వర్షాలకు ధ్వంసమై గజానికో గుంత ఏర్పడి చూడడానికే ఒళ్లు గగుర్పొడిచేలా తయారయ్యాయి. ఈ రోడ్డుకు ఎంఆర్ ఆర్ గ్రాంటు కింద నిధులు మంజూరై ఏడాదిన్నర కావస్తున్నా పనుల ప్రస్తావన లేదు.ఖమ్మం జిల్లా నాయకన్ గూడెం నుంచి అన్నారిగూడెం మీదుగా ఉర్లుగొండ, సర్వారం వరకు సుమారు 12 కిలోమీటర్ల తారు రోడ్డుది ఇదే దుస్థితి. ఈ రహదారికి నిధులు మంజూరై కాలం గడుస్తున్నా పనులు ప్రారంభం జాడే లేదు. మండల కేంద్రం నుండి కేశవపురం గ్రామానికి వెళ్లే దారిలో లోతైన గుంతలు ఏర్పడడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కరక్కాయగూడెం నుంచి అన్నారిగూడెం వరకున్న సుమారు కిలో మీటరున్నర దూరం రోడ్డు వాహనాల రాకపోకలకు పనికి రాకుండా మారింది. ఈ రహదారిని తారురోడ్డుగా తీర్చిది ద్దేందుకు ప్రభుత్వం గతేడాదే సుమారు రూ.2కోట్లు వరకు మంజూరు చేసింది. పని దక్కించుకున్న గుత్తేదారు పనులు మొదలెట్టి కల్వర్టులు నిర్మించి వదిలేశారు. దీంతో భారీ వర్షాలకు రోడ్డు బుడగెత్తి వాహనాలు దిగబడుతున్నాయి. రెండు రోజుల క్రితం కరక్కాయలగూడెం నుంచి అన్నారి గూడెం కు రేషన్ బియ్యం బస్తాలతో వెలుతున్న డీసీఎం వాహనం నడిరోడ్డుపై దిగబడింది. దీంతో ఇతర వాహన రాకపోకలు నిలిచిపోయాయి. ఈ రహదారి నిర్మాణ పను యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి రవాణా మార్గం సుగమం చేయాలని ఆయా గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మండల వ్యాప్తంగా ధ్వసంమైన రోడ్లకు మరమ్మతులు చేయాలని మండల ప్రజలు వేడుకుంటున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



తుంగతుర్తి. నవంబర్ 11.(ప్రభాత వార్త)..

రైతులు తెచ్చిన ధాన్యాన్ని జాప్యం లేకుండా కొనుగోలు చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పీఏసీఎస్, ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. రైతులు ధాన్యాన్ని 17 శాతం తేమ వచ్చే విధంగా ఆరబెట్టుకొని తాలు లేకుండా మిషన్‌లో తూర్పార పట్టాలన్నారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చి క్వింటాకు ఏగ్రేడ్ రూ.2389లు, బిగ్రేడ్ రూ.2369 మద్దతు ధర పొందాలన్నారు. రైతులు తెచ్చిన ధాన్యాన్ని 24 గంటల్లోపు వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేయాలన్నారు. ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు తెచ్చిన ధాన్యం 17 శాతం తేమ ఉన్న మిల్లర్లు తరుగు పేరుతో ఇబ్బందులు పెడుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే కలెక్టర్ స్పందించి ఎలాంటి సమస్య లేకుండా మిల్లర్లతో మాట్లాడి పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తహశీల్దార్ దయానందం, ఎంపీడీవో శేషు కుమార్, సొసైటీ సీఈఓ శేర్ల యాదగిరి, ఆర్ఐ శ్రీనివాస్, ఐకేపీ నిర్వాహకురాలు లక్ష్మీ, రైతులు పాల్గొన్నారు.

# నేడు జిల్లా పర్యటనలో సమాచార హక్కు కమిషనర్లు సమీక్ష

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త

: సమాచార హక్కు చట్టం అమలు స్థితి, ప్రజలకు సమాచార అందజేతలో పారదర్శకత, కార్యాలయ స్థాయి చర్యలపై సమీక్ష కోసం రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్లు పి.వి శ్రీనివాసరావు, ఎం. పర్వీన్ ,డి భూపాల్, భూరెడ్డి అయోధ్య రెడ్డిలు నేడు యాదాద్రి భువనగిరి జిల్లాలో పర్యటించనున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ప్రతి విభాగం అధికారులు తమ కార్యాలయాల్లో ఆర్.టి.ఐ దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతంగా చేపట్టాలని, కమిషనర్ల సమీక్ష సమావేశానికి సంబంధిత శాఖల అధికారులు, పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్లు తప్పనిసరిగా హాజరై పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.జిల్లా పర్యటనలో కమిషనర్లు మొదట యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ పుణ్యక్షేత్రాన్ని దర్శించుకొనున్నారు. అనంతరం భువనగిరి కలెక్టరేట్‌ను సందర్శించి సమాచార హక్కు చట్టం దరఖాస్తుల రికార్డులను పరిశీలిస్తారు. తరువాత కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో వారు చర్చిస్తారు.సమాచార హక్కు చట్టం ప్రజలకు పారదర్శక పాలన అందించే పునాదిగా ఉంది. సాధారణ ప్రజల దరఖాస్తులకు సమయపూర్వకంగా సమాధానాలు ఇవ్వకపోవడం చట్ట ఉల్లంఘన. అధికారులు ఈ విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని సంబంధిత శాఖల అధికారులకు సమాచార హక్కు చట్టం కమిషనర్లు ఈ సందర్భంగా హెచ్చరించే అవకాశాలు లేకపోలేదు.ఈ సమీక్ష సమావేశంలోజిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా విద్యాధికారి, పోలీసు అధికారి, పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్లు, వివిధ మండల తహసీల్దార్లు, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొననున్నారు.

# ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేయాలి

కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నూతనకల్.. నవంబర్ 11 ప్రభాతవార్త

... ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని మినీ స్టేడియంలో ఐకెపి సెంటర్ కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి అనంతరం మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని గత కొద్ది రోజుల క్రితం కురిసిన వర్షాలకు తడిసిన ధాన్యాన్ని రైతులు వేరు చేసి ఆరబెట్టినట్లయితే ఆ ధాన్యాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు తేమశాతం వచ్చే విధంగా వరి ధాన్యాన్ని ఆరబెట్టి రాష్ట్ర ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలని రైతులకు సూచించారు కాంటాలు అయినా వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేసినట్లయితే రైతుల ఖాతాలో త్వరగా డబ్బులు జమ అవుతాయని తెలిపారు కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నిర్వాహకులు చూసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాసరావు ఎంపీడీవో సునీత ఆయా శాఖ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారుగత రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి (మొంథా తుఫాన్) కి మండలంలో దెబ్బతిన్న పత్తి చేళ్లను,వరి పొలాలను గురువారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో పత్తి పంట,వరి పొలాలను పరిశీలించడంతోపాటు మండల కేంద్రంలోని తుమ్మలచెరువు, చౌటచెరువు పరివాహక ప్రాంతంలో దెబ్బతిన్న వరి పంట పొలాలను పరిశీలించి అక్కడి పంట నష్టపోయిన రైతులతో మాట్లాడారు.. అక్కడికి వచ్చిన రైతులు మా భూములకు పట్టాలు ఇవ్వాలని కలెక్టర్ ని కోరగా మీ సమస్య త్వరలో పరిష్కారం అవుతుందని, ఇప్పటికే క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి నోటీసులు ఇచ్చి సర్వే చేశామని త్వరలో మీకు పట్టాలు ఇచ్చి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.అనంతరం సూర్యాపేట దంతాలపల్లి రోడ్డులో గల గుండ్ల సింగారం వద్ద పాలేరు వాగుపై ఉన్న బ్రిడ్జిని పరిశీలించారు. అంతకుముందు మండల కేంద్రంలో ఉన్న మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోదామును ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. గోదాంలో ఎన్ని గన్ని సంచులు ఉన్నాయి అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. గన్ని సంచులు కొనుగోలు కేంద్రాలకు త్వర త్వరగా సరఫరా చేయాలని ఆదేశించడంతోపాటు అక్కడ ఉన్న అమాలీలతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ శ్రీనివాసరావు,ఎంపీడీవో సునీత, ఎం పి ఓ శశికళ, వ్యవసాయాధికారి మల్లారెడ్డి, వ్యవసాయ విస్తరణాధికారులు జానయ్య, సాయి ప్రసాద్, భవ్య, పంచాయతీ కార్యదర్శులు శర్మ, సందీప్,వినయ్,పంట నష్టపోయిన రైతులు రామలింగయ్య,మహేందర్ రెడ్డి, లింగయ్య తదితరులు ఉన్నారు.




# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించాలి

గణిత ఉపాధ్యాయుడు గా మారిన కలెక్టర్

విద్యార్థులతో కలిసి భోజనం చేసి కలెక్టర్ హనుమంతరావు

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త:

మంగళవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా పోచంపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో మధ్యాన్న భోజనం అమలు లో భాగంగా ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంత రావు. జిల్లా కలెక్టర్ అనే భావన లేకుండా విద్యార్థులతో కలిసి తాను విద్యార్థి గా వారి తో కలిసి క్యూ లైన్ లో నిల్చొని విద్యార్థితతో కలిసి కలెక్టర్ భోజనం చేయడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా నేడు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన బడిబాట కార్యక్రమం చేపట్టడం జరిగిందని అందులో భాగంగా పోచంపల్లి లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో మధ్యాన్న భోజనం లో



విద్యార్థుల కోసం వండిన ఆహార పదార్థాలను పరిశీలించారు. మెనూ ప్రకారం నాణ్యమైన ఆహం పెడుతున్నారు లేదా అనిపరి శీలించారు.విద్యార్థులతో కలిసి లైన్ లో భోజనం చేస్తూ విద్యార్థులను స్కూల్ లో ఉన్న సమస్యలపై ఆరా తీశారు. విద్యార్థులు కోరిన విధంగా స్కూల్ లో సరిపోను టాయిలెట్ సరిగా లేవని కలెక్టర్ కు చెప్పడం జరిగింది.అలాగే నీటి సౌకర్యం సరిగా లేక ఇబ్బందులు పడుతున్నామని తెలపడం తో కొత్త టాయిలెట్ లు నిర్మించడంతో పాటు, పాఠశాలలో అన్నింటికి నీటి సరఫరా కు ఏర్పాటు చేస్తా అని హామీ ఇవ్వడం జరిగింది.పదవ తరగతి విద్యార్థులకు గణిత సబ్జెక్టును బోధించారు..స్కూల్ లో వాచ్ మెన్ లేక ఇటీవల అపరిచిత వ్యక్తులు పాఠశాలకి వచ్చి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఉపాధ్యాయులు చెప్పడం జరిగింది. వెంటనే సంబంధిత చౌటుప్పల్ ఏసిపి కి ఫోన్ చేసి రోజు స్కూల్ కి పెట్రోలింగ్ కోసం పోలీసు ను పంపించాలి అని ఆదేశించారు, ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి,ఎంపీడీవో భాస్కర్, మున్సిపల్ కమిషనర్ అంజన్ కుమార్ రెడ్డి, ఎంఈఓ ప్రభాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.